అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శనివారం 14-12-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 345 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

అలహాబాద్ హైకోర్టు జడ్జిపై అభిశంసనకు నోటీసు



రాజ్యసభ సెక్రెటరీ జనరల్‌కు ప్రతిపక్ష ఎంపీల అందజేత

వీహెచ్‌పీ కార్యక్రమంలో విద్వేష ప్రసంగం చేసినందుకు..

7లో..

రాజ్యాంగమే రక్షణ కవచం





ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా

పార్లమెంట్‌లో 75 ఏండ్ల రాజ్యాంగదినోత్సవంపై చర్చతో లోక్‌సభ వేడెక్కింది.ప్రతిపక్షాల తరపున సీపీఐ(ఎం) ఎంపీ ఆర్. సచ్చితానందం, వాయనాడ్ నుంచి తొలిసారి అడుగుపెట్టిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహ పలువురు ఎంపీలు తమదైన శైలిలో రాజ్యాంగ హక్కులను కేంద్రప్రభుత్వం కాలరాస్తున్న తీరును ఎండగట్టారు.

- పౌరులకు రక్షణగా ఉంటుంది
- అందరినీ ఐక్యంగా ఉంచుతుంది
- దీన్ని బద్దలు కొట్టేందుకు కేంద్రం యత్నం
- రిజర్వేషన్లను బలహీనపరిచే కుట్ర
- ఇది సంవిధాన్...సంఘ్ బుక్ కాదు : కేంద్ర ప్రభుత్వంపై ప్రియాంక ధ్వజం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశానికి రాజ్యాంగం ఒక రక్షణ కవచమని, దాన్ని బద్దలు కొట్టేందుకు గత పదేండ్లుగా కేంద్రం చేయని ప్రయత్నమంటూ లేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్ర వారం లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆమె మాట్లాడారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ప్రియాంకా గాంధీ కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. 'రాజ్యాంగం దేశానికి ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. న్యాయం చేస్తుంది. హక్కులను కాపాడుతుంది. పౌరుల ఐక్యమత్యం, భావ ప్రకటనా స్వేచ్ఛకు కవచం. ఇలాంటి రక్షా కవచాన్ని బద్దలు కొట్టేందుకు బీజేపీ గత పదేండ్లుగా అన్ని రకాల ప్రయత్నాలూ చేయడం బాధాకరం' అని అన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న వాళ్ళ ...7లో

మోడీ తీరే వేరు..!



పార్లమెంట్‌లో చర్చ

ప్రయాగ్‌రాజ్‌లో ప్రధాని

న్యూఢిల్లీ : ప్రధాని మోడీ కీలకమైన ఘటనలు..సమావేశాలను దాటవేయటం కామన్ అయిపో యింది. అటు రైతు ...15లో

- రాజ్యాంగసూత్రాలకు విరుద్ధంగా బీజేపీ
- ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో మార్చేకుట్ర
- లౌకిక స్ఫూర్తిని, శాస్త్రీయ భావనలను తొలగించే యత్నం
- ప్రమాదంలో ప్రజల హక్కులు : సీపీఐ(ఎం) ఎంపీ ఆర్. సచ్చితానందం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం రాజ్యాంగంపై దాడి జరుగుతోందని సీపీఐ(ఎం) ఎంపీ ఆర్.సచ్చితానందం విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతంలో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం లోక్‌సభలో జరిగిన 75 ఏండ్ల రాజ్యాంగంపై చర్చలో సీపీఐ(ఎం) తరపున ఎంపీ సచ్చితానందం మాట్లాడారు. 75 ఏండ్ల రాజ్యాంగం వేడుకను పురస్కరించుకుని సీపీఐ(ఎం) దేశ ప్రజలకు అభినందనలు తెలుపుతోందని అన్నారు. రాజ్యాంగం దాడిని ఎదుర్కొంటోందని తెలిపారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి ప్రధాన కారణమైన లౌకికవాదం, దేశ ప్రజల సమానత్వానికి దిక్సూచి అని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ రెండింటిపై తీవ్ర దాడికి అధికార పార్టీ పూనుకుంటుందని విమర్శించారు. దేశంలో కుల, ...7లో

అల్లు అర్జున్ అరెస్ట్



14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

హైకోర్టు మధ్యంతర బెయిల్

విడుదల ప్రక్రియ ఆలస్యం

రాత్రికి చంచల్‌గూడ జైల్లోనే..!

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో..

నవతెలంగాణ-సిటీబ్యూరో/ముషీరాబాద్/దిల్‌సుఖ్‌నగర్

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ నెల 4న హైదరాబాద్ ముషీరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప-2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం విదితమే. ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలో మృతురాలి భర్త భాస్కర్ ఫిర్యాదు మేరకు నటుడు అల్లు అర్జున్, సినిమా యూనిట్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో థియేటర్ యాజమాన్యంతోపాటు ఇద్దరు మేనేజర్లను ఇప్పటికే అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. తాజాగా ఏ11 నిందితుడిగా ఉన్న అల్లు అర్జున్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు, సినీప్రముఖులు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అల్లు అర్జున్ నివాసంతోపాటు చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్, నాంపల్లి, హైకోర్టు పరిసరాలల్లో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

ఉదయం జూబ్లీహిల్స్‌లోని హీరో అల్లు అర్జున్ నివాసానికి వెళ్లిన చిక్కడపల్లి పోలీసులు 11:45గంటలకు అరెస్టు చేశారు. అక్కడి నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అభిమానులు, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి, తండ్రి అల్లు అరవింద్, పలువురు దర్శకులు స్టేషన్‌కు వచ్చారు. అల్లు అర్జున్‌పై 105, 118(1) రెడ్ విత్ 3/5 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి, గాంధీ ఆస్పత్రిలో వైద్యపరీక్షల అనంతరం నాంపల్లి కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చారు. తొక్కిసలాటకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయనకు ఎలాంటి సంబంధమూ లేదని, కేసును కొట్టివేయాలంటూ అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. దీనిపై పోలీసులు సైతం బలంగా వాదనలు వినిపించారు. ప్రీమియర్ షోకు మాత్రమే అనుమతులు ఇచ్చామని, హీరో, హీరోయిన్‌ను రావద్దని థియేటర్ యజమానులకు లేఖ రాశామని, అయినా పోలీసుల అనుమతి లేకుండా దాదాపు రెండున్నర కిలోమీటర్ల మేర ర్యాలీతో థియేటర్ దగ్గరకు వచ్చారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగిందని పోలీసులు కోర్టుకు ...15లో

చట్టం ముందు అందరూ సమానులే

అల్లు అర్జున్ అరెస్ట్‌లో నా ప్రమేయం లేదు

ప్రస్తుతం క్యాబినెట్ విస్తరణపై చర్చేమీ లేదు :

పార్లమెంట్‌లో మీడియా ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

6లో..

వైఫల్యం ఎవరిది?

అల్లు అర్జున్ అరెస్టు తీరుపై కేటీఆర్ ఖండన

6లో..

2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

ఇంధన పొదుపు క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి భట్టి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో 2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదన విద్యుత్ అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) రూపొందించిన 2025 సంవత్సర విద్యుత్ పొదుపు క్యాలెండర్‌ను శుక్రవారం నాడాయన ప్రగతిభవన్‌లో ఆవిష్కరించారు. 2030 నాటికి 20 గిగావాట్లు, 2035 నాటికి 40 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ స్థాపనే తమ లక్ష్యమని వివరించారు. విద్యుత్ పొదుపు కోసం అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా టీజీరెడ్కో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆ సంస్థ వైస్‌చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వావిల్ల అనీల డిప్యూటీ సీఎంకు వివరించారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎనర్జీ కన్సర్వేషన్ ...15లో

అడవుల్లో రక్తచరిత్ర

బీజాపూర్ జిల్లాలో ఎదురు కాల్పులు..మరో ఇద్దరు మావోయిస్టుల మృతి

వరుస కాల్పులతో దద్దరిల్లుతున్న దండకారణ్యం 15లో..

గాజాలో కాల్పులు విరమించాలి

ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్

193 సభ్యులకు గాను 158 మంది మద్దతు 15లో..

జోక్యం చేసుకోండి

వెనుకబడిన జిల్లాలకు రూ.1,800 కోట్ల పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించాలి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.1,800 కోట్ల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ...3లో

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి 3లో..

చన్నీళ్ల స్నానంతో గజగజ

అరకొర సోలార్ హీటర్లు..అవీ పని చేయట్లే



నీళ్లు వేడి చేసేందుకు గ్యాస్..కట్టెలూ కరువు

80 శాతం హాస్టళ్లల్లో ఇదే పరిస్థితి

చాలా భవనాల్లో తలుపుల్లేని కిటికీలే

రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత

మొఖం పగిలిపోతుందని విద్యార్థుల ఆవేదన

చేతికందని కాస్మోటిక్ చార్జీలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి


"చలి పంజా విసురుతున్న వేళ చన్నీళ్ల స్నానంతో హాస్టల్ విద్యార్థులు గజగజ వణికిపో తున్నారు. అరకొరగా ఉన్న సోలార్ హీటర్లు కొన్ని చోట్లే పని చేస్తున్నా అవి విద్యార్థుల సంఖ్యకు సరిపోవడం లేదు. ఎక్కువ హీటర్లు రిపేర్లు వచ్చి పని చేయట్లేదు. 80 శాతం హాస్టళ్లలో హీటర్లు, కనీసం నీళ్లు వేడి చేసేందుకు గ్యాస్, కట్టెలు లేని పరిస్థితి నెలకొంది. చాలా భవనాల్లో కిటికీలకు తలుపుల్లేక టవల్స్, దుప్పట్లు కప్పుకుని చలిగాలి రాకుండా జాగ్రతలు పడాల్సి వస్తుంది. చలికి చర్మం పగిలి ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు కొబ్బరి నూనె, వాస్‌లెన్ సైతం ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. కాస్మోటిక్ చార్జీలు పెరిగినా అవి నెల నెలా చేతికందట్లేదు. దీన్ని బట్టి సంక్షేమ హాస్టళ్ల, గురుకులాలు, కేజీబీవీ, మహాత్మాజ్యోతిరావు పూలే వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల పట్ల పాలకుల చిన్నచూపు ఏ విధంగా ఉందో అర్థమవుతోంది.

సంక్షేమ హాస్టల్స్‌లో వేడి నీళ్లకు దిక్కులేదు. జిల్లా కేంద్రం, డివిజన్ కేంద్రాల్లోని హాస్టల్స్‌లో మాత్రమే సోలార్ వాటర్ హీటర్లున్నాయి. మండల కేంద్రాలు, గ్రామాల్లో ఉన్న హాస్టళ్లలో ఎలాంటి సౌకర్యం లేదు. సోలార్ హీటర్లు ఉన్న చాలా చోట్ల రిపేర్లు వచ్చి వాడకంలో లేవు. సంగారెడ్డి జిల్లాలో 17 కస్తుర్బా గాంధీ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం సోలార్ వాటర్ హీటర్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి పని చేయడంతో చలి కాలంలో విద్యార్థులు వేడి నీళ్లతో స్నానాలు చేసేందుకు ఎంతో ఉపయోగపడ్డాయి. తర్వాత వాటి నిర్వహణ సరిగ్గా లేక పనిచేయకుండా పోయాయి. నవంబర్ చివరి వారం నుంచి చలి పెరగడం, సోలార్ హీటర్లు పని చేయకపోవడంతో విద్యార్థులు చన్నీళ్లతోనే స్నానాలు చేయాల్సి వస్తోంది. అదే విధంగా 48 ఎస్సీ సాంఘీక సంక్షేమ హాస్టల్స్ ఉండగా 35 చోట్ల సోలార్ హీటర్లు ఏర్పాటు చేశారు. వాటిల్లో సగం వరకు నిరుపయోగంగా ఉన్నాయి. 13 ఎస్సీ హాస్టళ్లుండగా సోలార్ హీటర్లు ...6లో


లాభాలు ఫుల్.. జీతాల పెంపు నిల్

సంపద పోగేసుకుంటున్న కార్పొరేట్లు

ప్రభుత్వ ప్రోత్సాహకాలు అదనం



- ఆర్థిక వ్యవస్థకు దెబ్బ
- జీవన ప్రమాణాలపై ప్రభావం



న్యూఢిల్లీ : దేశంలో కార్పొరేట్ల ఆదాయాలు అమాంతం పెరుగుతుండగా... ఆయా కంపెనీల్లో పని చేసే ఉద్యోగుల బతుకులు, జీవన ప్రమాణాల్లో పెద్ద మెరుగుదల ఉండటం లేదు. గడిచిన నాలుగేండ్లలో భారత కార్పొరేట్ కంపెనీల నికర లాభాలు నాలుగు రెట్లు పెరిగాయి. మరోవైపు 2019 నుంచి 2023 కాలంలో దేశంలోని ఆరు ప్రధాన రంగాల్లోని కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లో మాత్రం ప్రతీ ఏడాది 0.8 శాతం నుంచి 5.4 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. పరిశ్రమల సమాఖ్య ఫిక్కీ, టెక్ ఎనేబల్డ్ సంస్థ క్వ్యాస్ కార్ప్ లిమిటెడ్‌లు ప్రభుత్వం కోసం తయారు చేసిన రిపోర్ట్ ప్రకారం.. ముఖ్యంగా తయారీ, ఇంజనీరింగ్, మౌలిక సదుపాయాల రంగాల్లో 0.8 శాతం పెరుగుదల ఉండగా.. ఫాస్ట్ మూవింగ్ కన్సూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసీజీ) సంస్థల్లో 5.4 శాతం పెరుగుదల చోటు చేసుకుంది.

సంఘటిత రంగంలోనూ కార్మికుల నిజ వేతనాల్లో గొప్ప పెరుగుదల లేదు. గడిచిన ఐదేళ్లలో 2019-20 నుంచి 2023-24 మధ్య వరుసగా 4.8 శాతం, 6.2 శాతం, 5.5 శాతం, 6.7 శాతం, 5.4 శాతం చొప్పున ద్రవ్యోల్బణం పెరిగింది. సాధారంగా ద్రవ్యోల్బణం కంటే వేతనాల్లో ఎక్కువ పెరుగుదల ఉన్నప్పుడే ప్రజల జీవన ప్రమాణాలకు మద్దతు లభిస్తుంది. లేకపోతే వ్యయాలు పెరిగి.. ఆదాయాలు తగ్గినట్లవుతుంది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగం (బీఎఫ్ఎస్ఐ) సగటు వేతన పెరుగుదల 2.8 శాతం పెరుగుదల ఉంది. తక్కువ వేతనాలపై ప్రభుత్వంలోని అనేక అంతర్గత చర్చల్లో ఆందోళన వచ్చినట్టు తెలిసింది.

"బలహీనమైన ఆదాయాలు వినిమయం తగ్గడానికి ప్రధాన కారణమని ప్రభుత్వ వర్గాలకు స్పష్టంగా తెలుసు. ముఖ్యంగా కరోనా తర్వాత పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగింది. కానీ.. క్రమంగా వేతన వృద్ధి పడిపోయింది. దీంతో ఆర్థిక పునర్జీవంపై ఆందోళనలు పెరిగాయి." అంటూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో పేర్కొంది. 2023లో ఎఫ్ఎంసీజీ రంగంలో సగటు వేతనం రూ.19,023గా ఉండగా.. ఐటి రంగంలో అత్యధికంగా సగటున రూ.49,076గా నమోదయ్యింది.

2019-20 నుండి 2023-24 వరకు ఐదు సంవత్సరాలలో, రిటైల్ ద్రవ్యోల్బణం ...15లో

ఇందిరమ్మ ఇండ్లు @ 80 లక్షల దరఖాస్తులు

సంక్రాంతి నాటికి 580 మోడల్ హౌస్‌లు



నిర్మాణ పురోగతి వివరాలు యాప్‌లో నమోదు

డిసెంబర్ నాటికి దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి

నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించడమే లక్ష్యం : గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

15లో..

వీసీలతో త్రిసభ్య కమిటీ నియామకం

వర్సిటీ అధ్యాపకుల భర్తీ విధివిధానాలపై ఘంటా చక్రపాణి నేతృత్వంలో ఏర్పాటు



రెండు వారాల్లో నివేదిక సమర్పించాలి : వీసీల సమావేశంలో ఉన్నత విద్యామండలి నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల (అసిస్టెంట్ ప్రొఫెసర్) భర్తీకి సంబంధించి విధివిధానాల రూపకల్పన కోసం ఉపకులపతుల (వీసీ)తో త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ) వీసీ ఘంటా చక్రపాణి చైర్మెన్‌గా, ఉస్మానియా ...15లో

విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల

● అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా గణపతిరెడ్డి



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా టి గణపతిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జీవో నెంబరు 811ను జారీ చేసింది. గణపతిరెడ్డి గతంలో రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. దాదాపు ఐదుసార్లు ఈఎన్సీగా వ్యవహరించారు. నిర్మాణ రంగంలో విస్తృత అనుభవం ఉంది. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించి కలెక్టరేట్లు, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, సచివాలయం, జాతీయ రహదారులు, ఆసుపత్రుల భవనాలు నిర్మించారు. సచివాలయాన్ని రికార్డు సమయంలో నిర్మించడానికి కృషిచేశారనే పేరుంది. ఆయన వచ్చే సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. విద్యాశాఖ పరిధిలో సంక్షేమ, మౌళిక సదుపాయాల సంస్థ పనిచేయనుంది. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మెన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఇప్పటికే ఛార్జీ తీసుకున్న విషయం విదితమే. మురళి ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పథకాన్ని అమలుచేశారు. ఆ తరహాలోనే తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే ఆలోచనతో సీఎం రేవంత్ సర్కారు విద్యా, సంక్షేమ, మౌళిక సదుపాయాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా గణపతిరెడ్డిని నియమించిందనే ప్రచారం ప్రభుత్వ వర్గాల్లో జరుగుతున్నది. ఈ మేరకు గణపతిరెడ్డి పాత్ర కీలకం కానుంది. ఎస్సీఈఆర్‌టీ భవనంలోని నాలుగో అంతస్థులోని కార్యాలయంల నుంచి గణపతిరెడ్డి విధులు నిర్వర్తించనున్నారు.

లిక్కర్ కేసును మరిపించేందుకే బతుకమ్మ జపం

● కల్వకుంట్ల కవితపై బంద్రు శోభారాణి ఆగ్రహం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లిక్కర్ దందాతో తెలంగాణా మహిళాల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన కల్వకుంట్ల కవిత బతుకమ్మ జపం చేస్తున్నారని రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ బంద్రు శోభారాణి ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆమె విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ తల్లి రూపంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కోసం ఎంతో మంది ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతే...వచ్చిన తెలంగాణలో రాజా బోగాలు అనుభవించారని విమర్శించారు. జాగృతి పేరుతో మీటింగ్ పెట్టి ప్రభుత్వంపై కవిత మాటలు చూస్తే గురువింద సామెత గుర్తొస్తుందని విమర్శించారు. కవితలాగా బతుకమ్మను రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకోవటం లేదన్నారు.లిక్కర్ దందా చేసి జైలు పాలైన కవితను ప్రజలు పట్టించుకొనే పరిస్థితి లేదని చెప్పారు. తెలంగాణ గడీల ముందు బహుజనులను బతుకమ్మను ఆడించిన చరిత్ర మీదేనని గుర్తు చేశారు. లిక్కర్ కేసును మరిపించేందుకు బతుకమ్మను, తెలంగాణ తల్లిని వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల

హాజరు శాతం పెంచాలి

● టీజీజేఎల్ఏ ప్రతినిధులతో

ఇంటర్ విద్యా డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య కోరారు. ఈ మేరకు తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్ఏ-475) ప్రతినిధులతో ఆయన శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టీజీజేఎల్ఏ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కెపి శోభన్‌బాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శులు సంగీత, విశాలాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థుల డ్రాపౌట్ శాతాన్ని తగ్గించాలని కోరారు. సరైన కారణాలు లేకుండా హాజరు కాని విద్యార్థుల పట్ల గట్టిగా వ్యవహరించాలని ఆదేశించారు. వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని వివరించారు. ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ తీసుకునే చర్యలకు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. 27 జిల్లాల్లో ఇంటర్ విద్య పర్యవేక్షణకు డీఐఈవో పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రతినెలా స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బుడబుక్కలను ఆరె క్షత్రియ జోషిగా మార్చాలి

● బీసీ కమిషన్‌కు విన్నపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'బుడబుక్కల'గా పిలవబడుతున్న తమ కులం పేరును ఆరె క్షత్రియజోషి,శివక్షత్రియ జోషిగా మార్చాలని ఆ కులానికి చెందిన ప్రతినిధులు రాష్ట్ర బీసీ కమిషన్‌ను కోరాఉ. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని మేర, కుమ్మరి, రజకకుల సంఘాల ప్రతినిధులతో కలిసి వారు కమిషన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. మేర కులాన్ని (చిప్పోలు) గా మార్చాలనీ, కుమ్మరి కులానికి ప్రజాపతి పదాన్ని పర్యాయ పదంగా చేర్చాలనీ, రజక కులానికి దోబి పదాన్ని పర్యాయ పదంగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. బుడబుక్కల కుల ప్రతినిధులు ఆవుల మహేష్, లక్ష్మణ్ రావు, మేర కులానికి ప్రతినిధులు సంగ వెంకట రాజం, రాయబారపు సంతోష్, కుమ్మరి కుల ప్రతినిధులు బాలకిషన్ ప్రజాపతి, పావని రవీందర్ ప్రజాపతి, రజక కుల ప్రతినిధులు కె. శ్రీలక్ష్మి, కె. మల్లేష్ కుమార్, చల్ల వీరేశం తదితరులు ప్రతినిధి బృందంలో ఉన్నారు. కార్యక్రమంలో కమిషన్ చైర్మెన్ జి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పండి

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, సురేశ్ షెట్కార్, కావ్య, ఎం.అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. కాజీపేటలో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే శాఖ ప్రకటించిందని సీఎం తెలిపారు. ఆ తర్వాత సైతం కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోరుతూ తాను లేఖ రాశానని సీఎం వివరించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అనేది కాజీపేట వాసుల కల మాత్రమే కాదని.. యావత్ తెలంగాణ స్వప్నమని చెప్పారు. అలాగే వికారాబాద్-కృష్ణా స్టేషన్ మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలు మార్గం నిర్మించాలని రైల్వే మంత్రిని కోరారు. ఈ మార్గం నిర్మిస్తే దక్షిణ తెలంగాణలో మారుమూలన వెనుకబడి ఉన్న పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్ కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట్, మక్తల్ అభివృద్ధి చెందడంతో పాటు తాండూర్ సమీపంలోని సిమెంట్ క్లస్టర్, ఇతర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఈ మార్గంతో వికారాబాద్ జంక్షన్ నుంచి కృష్ణా స్టేషన్ల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-మాచర్ల మధ్య నూతన రైలు మార్గం మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రిని సీఎం కోరారు. కల్వకుర్తి నుంచి వంగూరు-కందుకూరు-దేవరకొండ-చలకుర్తి-తిరుమ లగిరి మీదుగా మాచర్ల వరకు తాము ప్రతిపాదించే నూతన మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్, ఇప్పటికే ఉన్న మాచర్ల లైన్లను అనుసంధానిస్తుందని సీఎం వివరించారు. ఈ లైన్ నిర్మిస్తే సిమెంట్ పరిశ్రమలతో పాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. ఈ లైన్‌తో సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానత కలిగి శ్రీశైలం వెళ్లే భక్తుల సుల భతర ప్రయాణానికి అవకాశం కల్పిస్తుందని వివరించారు. డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్ పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పున్ణపరిశీలించాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు.

ఈ రెండు రైలు మార్గాలు పరిశీలించండి

ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చెరకు పరిశ్రమలు, గ్రానైట్ పరిశ్రమలు, సైబిరియన్ వలస పక్షుల కేంద్రం, దేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా ఉన్నాయని సీఎం తెలిపారు. పాలేరు శాసనసభ నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా ఉన్నాయని, అత్యధికులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన రైతులేనని సీఎం వివరించారు. ఇక్కడ విలువైన భూముల సేకరణ రైల్వే శాఖకు భారంగా మారుతుందని.. ఆ ప్రతిపాదిత రైల్వే లైన్ల మార్గాలను డోర్నకల్ నుంచి వెన్నారం-మన్నెగూడెం-అబ్బాయిపాలెం-మరిపెడ మీదుగా మోతె వరకు మార్చాలని సీఎం కోరారు. ఈ ప్రాంతాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని.. రైలు మార్గాలు కూడా లేవని తెలిపారు. పైగా గతంలోని మార్గాలతో పోలిస్తే 19 కి.మీ. దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. ఈ రెండు మార్గాల అలైన్‌మెంట్‌ను పున:పరిశీలించాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర



నవతెలంగాణ-మోతె

ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే.. పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎస్ఎమ్‌కే ఇథనాల్ కంపెనీ వద్దని, దానికి ఇచ్చిన అన్ని అనుమతులనూ రద్దు చేయాలని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోతె మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న కంపెనీని రద్దు చేయాలని, నిర్మాణానికి ఇచ్చిన అన్ని అనుమతులను వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో రావిపహాడ్ పాదయాత్ర చేపట్టారు. శెట్టిగూడెం కూడలి, సర్వారం గ్రామాలలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను నాగార్జున రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రావిపహాడ్ గ్రామంలో ఇథనాల్ కంపెనీ పనులు పూర్తయితే శెట్టిగూడెం, సర్వారం, కోటపాడు, అప్పన్నగూడెం గ్రామాలతోపాటు అనేక గిరిజన తండాలు, పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాలు కలుషితమై ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. రైతుల పంటపొలాలు నాశనమవుతా యన్నారు. బంగారం లాంటి పంటలు పండే భూములు బీళ్లుగా మారే ప్రమాదం ఉందని చెప్పారు. పరిశ్రమ ద్వారా విడుదలయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్‌కి వదిలితే భూగర్భ జలాలు పూర్తిగా కలుషిత మవు తాయని, పశువులు మృత్యువాతపడే అవకాశం ఉందని అన్నారు. కంపెనీ రద్దు కోసం చేసే పోరాటంలో రాజకీయా లకతీతంగా ప్రజలు తమతో కలిసి రావాలని కోరారు.

డీవైఎఫ్ఐ, మాజీ ప్రజాప్రతినిధుల మద్దతు

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) చేపట్టిన పాదయాత్రకు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్ కుమార్, బోయిల నవీన్, కూడలి మాజీ సర్పంచి గోపి, సర్వారం ఎంపీటీసీ మేకల ఉమా శ్రీను మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, నాయకులు కె.సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీనివాస్, గుగులోతు కృష్ణ, కొండ భాస్కర్, సోమగాని మల్లయ్య, వెలుగు మధు, కోడి లింగయ్య, బానోతు రమేష్, ముల్కూరు మనమ్మ, పొడ పంగు ఈదయ్య, కొప్పు వెంకన్న పాల్గొన్నారు.

జోక్యం చేసుకోండి



(మొదటిపేజీ తరువాయి)

ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను పార్లమెంట్‌లోని ఆమె ఛాంబర్‌లో పార్టీ ఎంపీలతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంటుపై చర్చించారు. తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు విడుదల చేయాలని విభజన చట్టంలో పొందుపరిచిన అంశాన్ని గుర్తు చేశారు. ఇందులో భాగంగా 2019-20, 2021-22, 2022-23, 2023-24 ఫైనాన్షియల్ ఇయర్‌లకు సంబంధించిన గ్రాంటు ఇప్పటి వరకు విడుదల కాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నాలుగేండ్లకు కలిపి పెండింగ్‌లో ఉన్న మొత్తం రూ.1,800 కోట్ల గ్రాంటును తక్షణమే విడుదల చేయాలని కోరారు.

అలాగే రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్ భవన్, లోకాయుక్త, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జ్యుడీషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల నిర్వహణను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రికి తెలిపారు. ఆయా సంస్థల విభజన పూర్తయ్యే వరకు నిర్వహణకైన రూ.703.43 కోట్లను తెలంగాణ ప్రభుత్వమే భరించిందని, అందులో ఏపీ వాటా రూ.408.49 కోట్లను తెలంగాణకు చెల్లించాల్సి ఉందని అన్నారు. ఆ మొత్తం చెల్లింపునకు ఏపీ సమ్మతించిందని, కేంద్ర హెూం శాఖ సైతం ఆ మొత్తం తెలంగాణకు చెల్లించాలని ఏపీకి లేఖలు రాసిందని సీఎం వివరించారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏపీ ఆ మొత్తాన్ని తెలంగాణకు చెల్లించ లేదని, రూ.408.49 కోట్లను వడ్డీతో సహా తెలంగాణకు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఏపీ, తెలంగాణ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుంచి ఏకపక్షంగా రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపినా పట్టించుకోలేదని, ఈ విషయంపై మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటినీ 2014-15లో కేవలం ఏపీకే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని నిర్మలా సీతారామన్‌కు సీఎం గుర్తు చేశారు. విభజన చట్టంలోని జనాభా ప్రాతిపదికన ఆ మొత్తంలో ఏపీ నుంచి తెలంగాణకు రూ.495.20 కోట్లు సర్దుబాటు చేయాల్సి ఉందన్నారు. అకౌంటెంట్ జనరల్, ఏపీ ప్రభుత్వానికి తాము పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆ మొత్తాన్ని తెలంగాణకు సర్దుబాటు చేయడం లేదని కేంద్ర మంత్రి నోటీసుకు తెచ్చారు. ఈ విషయంలో జోక్యం చేసుకొని తెలంగాణకు రావాల్సిన నిధులు ఇప్పించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు.

15 నుంచి ఆశావర్కర్ల బస్సుజాతా

సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో పోస్టరావిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలి. పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. సెలవులు ప్రకటించి పనిభారం తగ్గించాలి. ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్ తదితర సమస్యలను పరిష్కరించాలి' అని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుజాతా నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి ప్రకటించారు. బస్సుజాతాను ఆశా వర్కర్లు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో బస్సుజాతా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఈశ్వర్‌రావు, వీఎస్.రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.సునీత, జి.భారతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎంలో భాగంగా 19 ఏండ్ల నుంచి పేదలకు ఆశావర్కర్లు వైద్య సేవలు అందిస్తున్నారని గుర్తుచేశారు. ఇన్నేండ్ల నుంచి పనిచేస్తున్నా వారికి నేటికీ ఫిక్స్‌డ్ వేతనం, కనీస సౌకర్యాలు లేవని వాపోయారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామనీ, వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి ఇప్పుడు విస్మరిస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వ పట్టించుకోకపోవడం సరిగాదన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలం

- గత ప్రభుత్వం రద్దు చేసిన పాసు పుస్తకాల చట్టాన్ని పునరుద్ధరించాలి : తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్
- సంఘం జిల్లా కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ అన్నారు. వనపర్తి జిల్లా మర్రికుంట కలెక్టరేట్ వద్ద నిర్మించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యాలయాన్ని శుక్ర వారం సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత మొండిగా రైతు వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం చేసేందుకు పూనుకోవడం లేదన్నారు. అదే విధంగా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులకు అనేక వాగ్దానాలు ప్రకటించిందని తెలిపారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరుతో భూమి ఉన్న రైతులతో పాటు, కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు, భూమిలేని రైతుకూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అలాగే, అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, మూతబడిన చక్కెర కర్మాగారాలు తెరిపిస్తామని, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలిచ్చిందని తెలిపారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను ప్రభుత్వ అంచనా ప్రకారం 41లక్షల మందికి రూ.31వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉన్నా కుంటి సాకులతో పూర్తిగా మాఫీ చేయలేదని తెలిపారు. ధరణి చట్టంలో అనేక లోపాలున్నాయని, దాన్ని రద్దు చేసి భూమాతను తీసుకొస్తామని ప్రభుత్వం చెప్పిందని, కానీ ఇప్పటికీ అమల్లోకి రాలేదని అన్నారు. గత ప్రభుత్వం ధరణిలో రద్దు చేసిన పాసు పుస్తకాల చట్టం 1971 సెక్షన్ 26ని తిరిగి పునరుద్ధరించాలన్నారు.

రైతు ఆత్మహత్యల నివారణకు, కౌలుదారులకు చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాల్లో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అమరచింత పట్టణంలోని దుంపాయికుంటలో కొన్నేండ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారిని సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల్ రెడ్డి, పరమేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు జీఎస్ గోపి, దేవేందర్, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల, లక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు, ఆవాజ్ జిల్లా కన్వీనర్ పెద్దకాజా, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, ఎస్సీ, ఎస్టీ విజిలెస్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కవి జనజ్వాల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, డీవైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ మహేష్, పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపూర్ పెద్ద చెరువులో యుద్ధ ట్యాంకర్ల ట్రయల్ రన్



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ పెద్ద చెరువులో ఓడీఎఫ్ నుంచి తయారు చేసిన రెండు యుద్ధ ట్యాంకర్లకు శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్ జనరల్ మేనేజర్ శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. కంది మండలం ఎద్దుమైలారంలోని ఆయుధ కర్మాగారంలో తయారు చేసిన యుద్ధ ట్యాంకర్లను ట్రయల్ రన్ చేశామన్నారు. నాణ్యతతో కూడిన యుద్ధ ట్యాంకర్లను తయారు చేసి, ఇండియన్ ఆర్మీకి అందజేయనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగానే రెండు యుద్ధ ట్యాంకర్ల నాణ్యతను పరిశీలించేందుకు ట్రయల్ రన్ నిర్వహించామని అన్నారు. ఒక ట్యాంకర్‌లో పదిమంది సైనికులు ప్రయాణించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుధ కర్మాగార సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక సంఘాలన్నింటికీ ప్రాతినిధ్యం కల్పించాలి

కనీస వేతనాల సలహామండలిలో కొందరికే ప్రాతినిధ్యం సరికాదు : కార్మిక శాఖకు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలిలో సీఐటీయూతో పాటు అనేక కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం.21ని విడుదల చేయడాన్ని ఖండిస్తున్నామనీ, అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్, వీఎస్.రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖలో కనీస వేతనాల సలహా మండలిని జీఓ నెం.21 ద్వారా ప్రకటించిందనీ, అందులో ఎంప్లాయీస్ ప్రతినిధుల ఎంపికలో కార్మిక సంఘాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా నామినేట్ చేయడం సరిగాదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కనీస వేతనాల చట్టం - 1948లోని సెక్షన్ 7 ప్రకారం నామినేషన్స్ కోసం వివరాలు తీసుకొని నామినేట్ చేయడాన్ని విస్మరించారన్నారు. సీఐటీయూ కేంద్ర కార్మిక సంఘమనీ, మండలిలో ఎందుకు ప్రాతినిధ్యం కల్పించలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత నియమించిన గత మూడు కమిటీల్లోనూ సీఐటీయూతో పాటు అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసారి ఐఎన్‌టీయూసీకి మాత్రమే ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడమేంటని అడిగారు. చట్టబద్ధ కమిటీల్లో కేంద్ర కార్మిక సంఘమైన సీఐటీయూని విస్మరించడం సబబు కాదని భావిస్తున్నామన్నారు. కావున వెంటనే కనీస వేతనాల సలహా మండలిని పునర్నిర్మాణం చేయాలనీ, కార్మిక సంఘాలన్నింటికీ ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఎస్, యూపీఎస్‌ను రద్దు చేయండి

317 జీవో బాధితుల ఫిర్యాదులను పరిష్కరించాలి : మంత్రి పొన్నంకు ఉద్యోగ జేఏసీ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్), ఏకీకృత పెన్షన్ స్కీం (యూపీఎస్)ను రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కార మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కలిసి వినతిపత్రం సమర్పించారు.

పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఫిర్యాదులను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. వారి సొంత జిల్లా, జోన్‌కు కేటాయించాలని సూచించారు. సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు నిబంధనలను అమలు చేయాలని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో అధికారులు, గుర్తింపు పొందిన సంఘాలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను చేపట్టాలని వివరించారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని 51 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)ను అమలు చేయాలని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్ల, నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎ సత్యనారాయణ, ముజీబ్ హుస్సేనీ, బి శ్యామ్, కస్తూరి వెంకటేశ్వర్లు, శ్రీరాంరెడ్డి, రామారావు, రవీందర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ కార్యాలయాల్లో ఫర్నీచర్ జప్తు

- కోర్టు ఆదేశాల మేరకు తరలించిన అధికారులు
- ఉద్యోగిని విధుల్లోకి తీసుకోవాలన్న ఉత్తర్వులను పట్టించుకోనందుకే..



నవతెలంగాణ-జన్నారం

గోదావరిఖని లేబర్ కోర్టు ఆదేశాల మేరకు లక్సెట్టిపేట కోర్టు అధికారులు ఎండీ యూసుఫ్, (బెలీఫ్) ప్రాసెస్ సర్వెయర్లు సాయికుమార్, సంధ్యారాణి శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అటవీ డివిజన్ కార్యాలయంలో ఫర్నీచర్‌ను సీజ్ చేశారు. డివిజన్ కార్యాలయంలో అనిమల్ ట్రాకర్‌గా విధులు నిర్వహిస్తున్న బియ్యాల లింగయ్యను అటవీ డివిజన్ అధికారులు తొలగించడంతో తాను నష్టపోయానని గోదావరిఖని లేబర్ కోర్టును ఆశ్రయించారు. 18 జూన్ 2024న మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని లేబర్ కోర్టు డివిజన్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో మళ్లీ బియ్యాల లింగయ్య కోర్టును ఆశ్రయించారు. డివిజన్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో అటవీ డివిజన్ కార్యాలయంలోని ఫర్నీచర్‌ను సీజ్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు, జన్నారంలోని ఎఫ్‌డీఓ కార్యాలయం, తాళ్లపేట ఎఫ్ఆర్ఓ కార్యాలయంలో ఉన్న టేబుల్లు, కుర్చీలు, కంప్యూటర్లు, బీరువాలు, మహీంద్రా జీప్ ఇతర సామాగ్రిని సీజ్ చేసి కోర్టుకు తరలించారు. దీనిపై మంచిరాల డీఎఫ్ఓ శివ్ ఆసీస్ సింగ్‌ను వివరణ కోరగా.. జన్నారం డివిజన్ కార్యాలయం, తల్లాపేట రేంజ్ కార్యాలయంలోని ఫర్నీచర్‌ను కోర్టు అధికారులు తీసుకెళ్లింది వాస్తవమేనన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో దీనిపై హైకోర్టులో పిటిషన్ వేసినట్టు తెలిపారు.

ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు ఊరట


- ఆయన రచనలపై క్రిమినల్ కేసులను కొట్టేసిన హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రొఫెసర్ కంచ ఐలయ్య రచనలపై వేసిన క్రిమినల్ కేసులను కొట్టేస్తూ తెలంగాణ హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. దీంతో ఆయనకు ఊరట లభించినట్టు అయింది. ప్రొఫెసర్ కంచ ఐలయ్య ప్రామాణిక రచనల్లో ఒకటైన హిందూ మతానంతర భారతదేశం పుస్తకంలో భాగమైన సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు అనే చాప్టర్‌ను వివాదం చేస్తూ కొంతమంది 2017 కోరుట్ల కోర్టులో, కరీంనగర్ పీఎస్‌లో, మల్కాజిగిరి కోర్టులో, మల్కాజిగిరి పీఎస్‌లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. ఆ కేసులన్నిటినీ సవాల్ చేస్తూ కంచ ఐలయ్య 2017 సంవత్సరంలో హైకోర్టులో ఐదు పిటిషన్లు దాఖలు చేశారు. ఆ రిట్ పిటిషన్లలో ఏడేండ్ల పాటు ఇరువైపులా వాదనలువిని, విచారణ చేసిన హైకోర్టు ఈరోజు కొట్టి వేస్తూ తీర్పునిచ్చింది. దీనికి ముందే 2017లో సుప్రీంకోర్టులో సామాజిక స్మగ్లర్లు కోమటోళ్లు పుస్తకాన్ని బ్యాన్ చేయాలని కొంతమంది వేసిన కేసును సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం తిరస్కరిస్తూ జడ్జిమెంట్ ఇచ్చింది. మళ్లీ ఇప్పుడు ఈ తీర్పుల్లోనూ పుస్తకాన్ని వివాదం చేసి, కేసులు వేసిన వారికీ ఇవాళ్టి హైకోర్టు తీర్పులో చుక్కెదురైంది. భారతదేశంలో వాక్ స్వాతంత్రానికి, పరిశోధన స్వేచ్ఛనూ, రాజ్యాంగంలో ఉన్న హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను, రచయిత హక్కులను రెండు కోర్టులు కాపాడాయని కంచ ఐలయ్య షెఫర్డ్ ఒక ప్రకటనలో తెలిపారు. తన కేసును వాదించిన సీనియర్ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్, శ్రీకాంత్ చింతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తీర్పుపై ప్రజాస్వామిక, అభ్యుదయవాదులు, రచయితలు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి తీర్పులు భారతదేశ న్యాయ వ్యవస్థ పై మరింత నమ్మకం పెంచుతున్నాయన్నారు.

సంపాదకీయం

ప్రశ్నకు రక్షణేది?



పార్లమెంటు కేవలం రాజకీయ వైషమ్యాలకు వేదికగా మారుతోందా? అధికార పక్షమే అందుకు పూనుకుంటోందా? నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన సభాపతులు అందుకు వంతపాడుతున్నారా? ప్రస్తుత శీతకాల సమావేశాలు దీనికి అవుననే సమాధానమిస్తున్నాయా? ఇదే గనుక నిజమైతే అది ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడం మాట అటుంచి క్షీణింపజేస్తుంది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రభుత్వ విధా నాలను ప్రశ్నించడం, సమస్యలపై చర్చకు పట్టుబట్టడం ప్రతిపక్షాల విధి. అందుకోసం అవసరమైతే సభను స్తంభింపచేయడం వారి హక్కు. దాన్ని గౌరవించి ప్రశ్నకు సమాధానం చెప్పడం, చర్చకు అవకాశమివ్వడం ప్రభుత్వ బాధ్యత. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా సభను నిర్వహించడం సభాపతుల కర్తవ్యం. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇందుకు భిన్నం. సభలో సవాళ్లు ఎదురైన ప్రతీ సందర్భంలో దాటవేత ధోరణే అవలంబిస్తోంది. ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. ఇందుకు వంతపాడుతున్నారా అన్నట్టుగా సభాధ్యక్షులు సైతం నిత్యం సభను వాయిదాల పర్వం తొక్కించడం పార్లమెంటులో పరిపాటిగా మారింది. ఫలితంగా అదానీ అవినీతి, సంభాల్ హింస, మణిపూర్ అల్లర్లతో పాటు ప్రజలెదుర్కొంటున్న సమస్యలనేకం చర్చకు రాకుండా పోతున్నాయి.

> "ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి రక్షణ దుర్గం" అన్న భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు రాజకీయ పక్షాలకే కాదు, దేశ ఉపాధ్యక్షుల వారికీ గమనంలో ఉండాలి. స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని చెప్పేందుకు ప్రతిపక్షానికి అవకాశమివ్వాలి. సభలో ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య చర్చలు వైషమ్యాలకూ శత్రుత్వానికీ దారితీసినప్పుడు.. చైర్మెన్ మధ్యవర్తిత్వం వహించి సభను సజావుగా ముందుకు నడిపించాలి. ఇది ఆయన తటస్థంగా, నిష్పక్షపాతంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

ఈ నేపథ్యంలో భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలోనే తొలిసారిగా రాజ్యసభ అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం నమోదుకావడం ఈసమస్య తీవ్రతను ఎత్తిచూపుతోంది. దేశ ఉపాధ్యక్షుడు కూడా అయిన రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్‌ను పదవి నుండి తొలగించాలని కోరుతూ ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు తీర్మానం కోసం నోటీసు ఇవ్వడం అత్యంత చర్చనీయాంశంగా మారింది. సభా నియమాలకు సంబంధించిన పలు సాంకేతిక కారణాల రిత్యా ఈ తీర్మానం ఓటింగ్‌ను ఎదుర్కొనే అవకాశం లేదు. ఒక వేళ ఉన్నా అది ఓడిపోవచ్చు. కానీ భారత పార్లమెంటులో ఒక అత్యున్నత స్థానంలో ఉన్న రాజ్యసభ చైర్మెన్ సభ్యుల విశ్వాసం కోల్పోవడం, అవిశ్వాసానికి గురికావడం దేనికి సూచిక? చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ వైఖరి, పాలకపక్షానికి అనుకూలమైన బహిరంగ ప్రవర్తన అతని పక్షపాతానికి నిదర్శనంగా ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలకు అధికారపక్షం వారు అడ్డుపడుతుంటారు. కానీ రాజ్యసభలో ఆ పని సభాధ్యక్ష స్థానం నుండి దన్‌ఖరే చేయడం, తన హుందాతనాన్ని విస్మరించి సభ్యులపై వ్యక్తిగతమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు దిగుతూ కించపరచడం పార్లమెంట్ ప్రత్యక్ష ప్రసారాలు చూసే వీక్షకులందరికీ తెలిసిన సంగతే. ఇది పదేపదే పునరావృతమవుతూ చివరికి సభకు అధ్యక్షస్థానమే ఆటంకంగా మారడం ప్రతిపక్షాల ఈ తీవ్రచర్యకు దారితీసింది.

పార్లమెంటుకు సభానాయకుడు, ప్రతిపక్షనేత ఇద్దరూ రెండు కళ్లలాంటి వారు. అది విస్మరించి..సభలో ప్రతిపక్షనాయకునికి మాట్లాడే అవకాశం కాదుకదా, కనీస ప్రాధాన్యతనివ్వకపోవడం, సభలో ప్రభుత్వ అభిప్రాయాలను బహిరంగంగా సమర్థించడం, ప్రభుత్వ చర్యలనూ విధానాలను నేరుగా పొగుడుతూ ప్రతిపక్షాలపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడటం వంటివి కూడా వారు అవిశ్వాసానికి కారణాలుగా చూపుతున్నారు. తామకు తరచూ సభనుండి వాకౌట్ చేయక తప్పని పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శిస్తున్నారు. అధికార బీజేపీ సైతం నిత్యం ప్రతిపక్షాల గొంతునొక్కేందుకు, ప్రభుత్వంపై విమర్శలను దేశ వ్యతిరేక చర్యలుగా చిత్రీకరించేందుకు, పార్లమెంటులో వారి అవకాశాలను, హక్కులను పూర్తిగా కుదించేందుకు బాహటంగానే ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. ఇదంతా యాదృచ్ఛికమని అనుకోలేం. కారణాలేమైనప్పటికీ రాజకీయ రహితమైన ఉన్నత స్థానాలకు ఎన్నుకోబడినవారు అందుకు భిన్నంగా వ్యవహరించి అవిశ్వాసానికి గురికావడం ప్రజాస్వామ్యానికి క్షేమం కాదు. సభా సంప్రదాయాలకు సంరక్షకునిగా, సభ్యుల హక్కులకు రక్షకునిగా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన చైర్మన్...ఇలా "పాలకపక్షానికి అధికార ప్రతినిధి"గా విమర్శలకు గురికావడం సరికాదు.

"ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి రక్షణ దుర్గం" అన్న భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు రాజకీయ పక్షాలకే కాదు, దేశ ఉపాధ్యక్షుల వారికీ గమనంలో ఉండాలి. స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని చెప్పేందుకు ప్రతిపక్షానికి అవకాశమివ్వాలి. సభలో ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య చర్చలు వైషమ్యాలకూ శత్రుత్వానికీ దారితీసినప్పుడు.. చైర్మెన్ మధ్యవర్తిత్వం వహించి సభను సజావుగా ముందుకు నడిపించాలి. ఇది ఆయన తటస్థంగా, నిష్పక్షపాతంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. కానీ ఇందుకు భిన్నంగా రాజ్యసభ సజావుగా సాగడానికి చైర్మెనే అతిపెద్ద అంతరాయంగా విమర్శలపాలు కాకూడదు. కనుక ఇప్పటికైనా ఫిర్యాదుల యోగ్యతతో సంబంధం లేకుండా, సంస్థాగత సమగ్రత కోసం తాను రాజకీయ పోరాటానికి అతీతంగా ఉన్నానని తన విమర్శకులకు చైర్మెన్ భరోసానివ్వాలి.

నేటి అవసరం ఏమిటి?



రామ్ పునియానీ

> సమాజంలో మత విభజనలు తీవ్రమయ్యే విధంగా భారత రాజకీయ,న్యాయ వ్యవస్థలు ద్వారాలను తెరిచాయి.నేటి అవసరం ఏమిటి?మసీదుల కింద దేవాలయాలను వెతకడం, లేక భాక్రానంగల్ డ్యాం నిర్మాణాన్ని ప్రారంభిస్తూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్వహించినట్లు,"భారతదేశంలో స్వాతంత్ర్యం తరువాత శాస్త్ర,పారిశ్రామిక ప్రగతిని బలోపేతం చేయడానికి ప్రారంభించ బడుతున్న శాస్త్ర పరిశోధనా సంస్థలు,స్టీల్ ప్లాంట్లు,పవర్ ప్రాజెక్ట్ లను వివరించడానికి" 'ఆధునిక భారతదేశ దేవాలయాలను' నిర్మించడం.భారతదేశం ఎంపిక చేసుకునే మార్గమే దాని భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

1980 దశకం శాంతి, ప్రగతి దిశలో ఒక గణనీయమైన తిరోగమనాన్ని చూసింది.మతోన్మాద శక్తులు,మన ప్రాచీన పవిత్ర స్థలాలకు సంబంధించిన చరిత్రను దుర్వినియోగం చేయడం ద్వారా క్రమక్రమంగా ద్వేషభావాన్ని పెంచేందుకు ఓ కొత్త సాధనాన్ని కనిపెట్టాయి. ఐదు దశాబ్దాలకు పైగా బాబ్రీ మసీదు ఉన్న స్థలంలో రాముని కోసం ఒక ఆలయాన్ని నిర్మించాలని లాల్ కృష్ణ అద్వానీ నాయకత్వంలో ఒక రథయాత్ర జరిగింది.ఈ విభజన సమస్యను పెంచిన నేపథ్యంలో ఆగస్ట్ 15,1947 నాటికి ఉనికిలో ఉన్న ప్రార్థనా స్థలాల స్వభావాన్ని మార్చలేనటువంటి ఒక చట్టాన్ని పార్లమెంట్ చేసింది.

2019లో బాబ్రీ మసీదు వివాదం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఈ చట్టాన్ని, భారత రాజ్యాంగంలో ఒక ప్రధానమైన భాగంగా, శాంతిని నెలకొల్పడంలో ఒక ముఖ్యమైన చర్యగా ప్రశంసించింది.బాబ్రీ మసీదు కూల్చివేత చర్యను నేరంగా ప్రకటించారు.మసీదు అడుగున ఒక దేవాలయం ఉన్న రుజువులు కూడా ఏమీలేవని తీర్పులో అభిప్రాయపడ్డారు.2000 సంవత్సరం తొలినాళ్ళలో బాబ్రీ మసీదు తవ్వకాల సమయంలో మరొక పురావస్తు శాస్త్రవేత్త అయిన జయా మీనన్ తో కలిసి పరిశీలకురాలిగా వ్యవహరించిన ఉన్నతశ్రేణి పురావస్తు శాస్త్రవేత్త ప్రొ.సుప్రియా వర్మ "బాబ్రీ మసీదు అడుగున ఎలాంటి దేవాలయం లేకుండా ఉండటమే కాదు," 12వ శతాబ్దం నుండి 4-6వ శతాబ్దాలకు అంటే గుప్తుల కాలానికి "వెనక్కి" వెళితే "అక్కడ బౌద్ధ స్తూపం ఉన్నట్టు కనిపిస్తుంది" అని వివాదాస్పదంగా ప్రకటించిందని సబ్ రంగ్‌లో ప్రచురితమైన ఒక వ్యాసం తెలుపుతుంది.



హిందూ మితవాదుల నేతృత్వంలో మసీదును కూల్చివేసిన సమయంలో "ఇది కేవలం ఆరంభం మాత్రమే, తరువాత కాశీ, మధురల వంతని" వారు అరిచారు. రెండు సంవత్సరాల క్రితం కాశీ, మధురల సమస్యను ముందుకు తెచ్చి, మతపరమైన ఆరాధనా స్థలాల చట్టం,1991 అమలులో ఉన్నప్పటికీ వాటిని సర్వే చేయించారు.ఆ సర్వే ఈ చట్ట పరిధిలోకి రాదనీ, హిందువులకు ఆ స్థలం పూర్వాపరాలు తెలుసుకునే హక్కు ఉందని అభిప్రాయపడుతూ జస్టిస్ చంద్రచూడ్ గేట్లు తెరిపించాడు. ఈ చర్య, వక్రీకరించబడిన చరిత్రను ఉపయోగించుకునేందుకు, నమ్మించే చరిత్రను ఉపయోగించుకునేందుకు,వారి ఎజెండాను ముందుకు తీసుకొనిపోయేందుకు ప్రోత్సాహన్నిచ్చింది. తమకు అయోధ్య, కాశీ, మధురలు ఇచ్చినట్లయితే మసీదుల కింద ఉన్న ఇతర హిందూ ఆరాధనా ప్రదేశాలు కావాలన్న డిమాండ్ మేం చేయము అని ప్రకటించిన శక్తులు అంతటితో ఆగడం లేదు. ప్రస్తుతానికి 12కు పైగా సర్వే కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి.

హిందువుల వాదనల కోసం కమాల్ మౌలా మసీదు, బాబా బుడాన్ గిరి దర్గా, హాజీ మాలంగ్ దర్గా లాంటి ఇంకా ఇతర అనేక మసీదుల సమస్యల వెంటపడుతున్నారు.చాలా పెద్ద జాబితానే ఉంది. సంభాల్ జమా మసీదు వేలం పరిధిలోకి వచ్చింది కాబట్టి హిందువులకు మరిన్ని స్థలాల్ని ఇవ్వాలని వాదించడానికి బయల్దేరిన హిందూసేన శతాబ్దాల నాటి అజ్మర్ దర్గాను ఇవ్వాలని పట్టుబడుతుంది.

ఈ కేసుల్లో కొన్ని సందేహాస్పద డాక్యుమెంట్లు ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో ప్రాచుర్యంలోకి వచ్చాయి.వీటిలో చాలా వాటిలో బ్రిటీష్ అధికారుల పాత్ర దారుణంగా ఉంది. ఉదా:- బాబర్ నామా అనే తన అనువాద పత్రంలో, బెవరిడ్జ్, ఎలాంటి రుజువు లేకుండా మసీదు కింద ఒక గుడి ఉండి ఉండవచ్చు అని ఫుట్ నోట్‌లో (పుట కింద వివరణ) పేర్కొంది.చరిత్రను వక్రీకరించడం, దేవాలయాలను ధ్వంసం చేయడం,సంపదను దోచుకోవడం, ప్రత్యర్థిగా ఉన్న రాజును అవమానించడం లాంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. మనం చరిత్రలో కొంచెం వెనక్కి వెళితే, బౌద్ధ విహార్లను ధ్వంసం చేయడానికి ప్రధానమైన కారణం మతం. "జగన్నాథ దేవాలయం ఒక ప్రాచీన బౌద్ధ దేవాలయం. దీనిని, ఇతర దేవాలయాలను మనం స్వాధీనం చేసుకొని వాటిని తిరిగి హైందవీకరించామన్న"వాస్తవాన్ని స్వామీ వివేకానంద తెలియజేశాడు. దయానంద సరస్వతి, శంకరాచార్యుని తోడ్పాటు గురించి,"సత్యార్థ ప్రకాష్" అనే తన గ్రంథంలో వివరిస్తూ ఇలా పేర్కొన్నాడు. "ఆయన దేశ వ్యాప్తంగా పదేండ్లపాటు పర్యటించి, జైన మతాన్ని తిరస్కరించి, వైదిక మతాన్ని సమర్థించాడు. నేడు భూమి నుండి తవ్వగా బయటపడిన విరిగిపోయిన విగ్రహాలన్నీ శంకరుని కాలంలోనే విరిగి పోయాయి.అయితే అదే సమయంలో భూమిలో అక్కడక్కడ దొరికిన వాటిని విరిగిపోతాయనే భయంతో జైనులే పూడ్చిపెట్టారు."

పురాతన భారతీయ చరిత్రలోని బౌద్ధ కథనం ప్రకారం, మౌర్య రాజవంశంలో చివరి బౌద్ధ రాజుల్లో (అశోకుడు కూడా ఒకడు) చివరివాడైన బృహద్రథను 184 బిసిఇలో పుశ్యామిత్ర శుంగ అనే బ్రాహ్మణుడు హత్య చేసి,ప్రఖ్యాత బౌద్ధ రాజ్యవంశ పాలనను అంతం చేసి, శుంగ రాజవంశ పాలనను స్థాపించాడు. బౌద్ధులను దారుణంగా హింసించిన పుశ్యామిత్రుడు,బౌద్ధ, జైన మతాలను ఏ విధంగా ధ్వంసం చేశాడో వివరించే ఒక బౌద్ధ సంస్కృత రచన "దివ్యవదన"ను అత్యుత్తమ ప్రాచీన భారతీయ చరిత్రకారుడైన డి.ఎస్.ఝా ప్రస్తావించాడు. "అతడు పెద్ద సంఖ్యలో సైన్యంతో కవాతు చేస్తూ,బౌద్ధ స్తూపాల్ని ధ్వంసం చేస్తూ, మఠాలను తగులబెట్టి, బౌద్ధ సన్యాసులను చంపి, ఇప్పుడు సియాల్ కోట్‌గా పిలువబడే సకలలో ఒక్కొక్క శ్రమణ(వేదాలను వ్యతిరేకించే)కు వంద దినార్ల బాహుమతిని ప్రకటించాడు." కుషానుల కాలంలో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న పట్టణమైన మధురలో భూటేశ్వర్,గోకర్ణేశ్వర్ లాంటి నేడున్న కొన్ని బ్రాహ్మణ దేవాలయాలు ప్రాచీన కాలంలో బౌద్ధ ప్రదేశాలుగా ఉన్నాయి.

ప్రసిద్ధి చెందిన జానపద కథలలో భాగంగా ఉన్న చరిత్రను హిందూ జాతీయవాద శక్తులు ప్రచారం చేస్తున్నాయి.దీని మూలాలు,మతోన్మాద చరిత్ర రచనా శాస్త్రాన్ని ప్రోత్సాహించిన "విభజించు-పాలించు" అనే బ్రిటీష్ విధానంలో ఉన్నాయి.దీనిలో రాజులను వారి మతాలకు ప్రతినిధులుగా చూపించారు.అనేక మంది ముస్లిం రాజులు పాలించిన మధ్యయుగ కాలంపైనే ప్రధానం గా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.ఈ కాలంలో సంపద కోసం అనేక దేవాలయాలను కొల్లగొట్టారు, ఓడిపోయిన రాజులను అవమానం పాల్జేసేందుకు అనేక ఇతర దేవాలయాలను ధ్వంసం చేశారు. అసలు మరిచిపోయిన,మన జ్ఞాపకాల్లో నుంచి తుడిచివేసిన విషయమేమంటే,ఔరంగజేబు హిందూ దేవాలయాల (కామఖాయ దేవీ దేవాలయం, ఉజ్జయినిలోని మహాకాళి దేవాలయం)కు విరాళాలి చ్చాడు. రాజాహర్షదేవ్ లాంటి హిందూ రాజులు కల్హాన్, రాజతరంగిణి దేవాలయాల సంపదను కొల్లగొట్టేందుకు దేవోట్టపటాన్ నాయక్ అనే ఒక ప్రత్యేక అధికారిని నియమించాడు. మరాఠా రాజులు శ్రీరంగ పట్టణంలో ఒక దేవాలయాన్ని ధ్వంసం చేసిన విషయం మరుగున పడిపోయింది. బౌద్ధ మతాన్ని తుడిచిపెట్టే మౌర్యుల తదనంతర కాలం వలె కాకుండా మతం ఈ కాలంలో అత్యంత తక్కువ పాత్రను పోషించింది. సమాజంలో మత విభజనలు తీవ్రమయ్యే విధంగా భారత రాజకీయ, న్యాయ వ్యవస్థలు ద్వారాలను తెరిచాయి. నేటి అవసరం ఏమిటి? మసీదుల కింద దేవాలయాలను వెతకడం, లేక భాక్రానంగల్ డ్యాం నిర్మాణాన్ని ప్రారంభిస్తూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్వహించినట్లు, "భారత దేశంలో స్వాతంత్ర్యం తరువాత శాస్త్ర, పారిశ్రామిక ప్రగతిని బలోపేతం చేయడానికి ప్రారంభించబడుతున్న శాస్త్ర పరిశోధనా సంస్థలు, స్టీల్ ప్లాంట్లు, పవర్ ప్రాజెక్ట్‌లను వివరించడానికి" 'ఆధునిక భారతదేశ దేవాలయాలను' నిర్మించడం. భారతదేశం ఎంపిక చేసుకునే మార్గమే దాని భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

("న్యూస్ క్లిక్ " సౌజన్యంతో)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

'జమిలి' ఎన్నికలు...సమాఖ్య స్ఫూర్తికి ప్రమాదం!



నాదెండ్ల శ్రీనివాస్
9676407140

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్రవేసింది. ఎన్నికల్లో సంస్కరణలు తీసుకొచ్చే ఉద్దేశంతో పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ బిల్లు తీసుకొచ్చింది. ఈ బిల్లుకు 2024,డిసెంబర్ 12న కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.ఈ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోని సభలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. అక్కడ ఆమోదం పొందితే తర్వాత రాష్ట్రపతి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంటుంది. బిల్లు అమల్లోకి వస్తే మాత్రం దేశంలో లోక్‌సభ,రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ తర్వాత వందరోజుల్లో అంటే మూడు నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.ఈ దిశగానూ కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది. కానీ జమిలీ ఎన్నికలు అనేవి పాలన యొక్క సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తాయి. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని అణగదొక్కుతోంది. ప్రయోజనాలకంటే చాలా ఎక్కువగా ఉండే పరిపాలనా సంక్లిష్టతలను ప్రవేశపెడుతున్నది. ఈ చర్య పార్లమెంటరీ వ్యవస్థ నుండి అధ్యక్ష వ్యవస్థగా మారడానికి నాంది కాబోతుంది. అంతేగాకుండా జాతీయ పార్టీల ఆధిపత్యానికి దారితీస్తూ ప్రాంతీయ పార్టీలకు ముగింపు ఘంటికలు కూడా మోగుతున్నాయి. ఒక దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల రాష్ట్ర నిర్దిష్ట సమస్య లపై దృష్టి తగ్గుతుంది, ఎందుకంటే ప్రాంతీయ ప్రయోజ నాలను పక్కనపెట్టి జాతీయ ప్రయోజనాలు ఆధిపత్యం చెలాయిస్తాయి. జమిలీ ఎన్నికల వలన సమాఖ్య స్ఫూర్తి నిర్వీర్యమవుతుంది.ఇంత విశాలమైన, వైవిధ్యమైన దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎదురయ్యే సవాళ్లు చాలా ఎక్కువగానే ఉంటాయి. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడమనేది చట్టపరమైన, రాజ్యాంగ సవాళ్లను లేవనెత్తుతుంది.అవి ఎలాగంటే ఒక రాష్ట్ర ప్రభుత్వం మధ్యంతర కాలంలో కూలిపోతే ఏమవుతుంది? జాతీయ చక్రానికి అనుగుణంగా తాజా ఎన్నికలు ఆలస్యమవుతాయా,తద్వారా అప్రజాస్వామికంగా నిబంధనలను పొడిగించడం లేదా తగ్గించడం జరుగుతుందా?

లోక్‌సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలను కలిపి నిర్వహించడం వలన ప్రస్తుతం ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయవలసి ఉంటుంది. వీటిలో ప్రతిఒక్కటి వేర్వేరు పదవీకాలాలను కలిగి ఉంటాయి. రాష్ట్రంలోని పాలక ప్రభుత్వం స్వచ్ఛందంగా సిఫారసు చేసి, గవర్నర్ ఆమోదం తెలిపినా లేదా రాజ్యాంగ యంత్రాంగానికి విఘాతం కలిగినా, కేంద్ర ప్రభుత్వ సిఫార్సు ద్వారా రాష్ట్రపతి పాలన విధించినా అసెంబ్లీని రద్దు చేయవచ్చు. ఇకపోతే ఏకకాల ఎన్నికల ప్రతిపాదనను అమలు చేయడానికి కూడా ఆర్టికల్స్ 83,85,172,174 మరియు 356తో కూడిన కనీసం ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం. అయితే రాజ్యాంగాన్ని సవరించే ఏ బిల్లు అయినా ఆ సభలోని మొత్తం సభ్యుల మెజారిటీతోపాటు ఆ సభలోని సభ్యుల్లో మూడింట రెండొంతుల కంటే తక్కువ కాకుండా హాజరై ఓటింగ్ ద్వారా మాత్రమే ఆమోదించబడుతుంది. మరి ఇపుడు ఎన్డీయే 293 సభ్యుల బలంతో పోలిస్తే, పూర్తిగా హాజరైన లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ 362. కాబట్టి ప్రభుత్వం ఎన్డీయేతర బ్లాక్ నుండి 69 ఓట్లను పొందాలి. ఇది జరిగే పనేనా? ఇకపోతే జమిలి ఎన్నికలతో ఎన్నికల ఖర్చు తగ్గుతుందనేది కేంద్ర ప్రభుత్వ వాదన.కేవలం 5వేల కోట్ల రూపాయలు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లు మొత్తం దాదాపు 90 లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది.ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉన్నారు.ప్రతీ ఐదేండ్లకోసారి విడతలవారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు పదివేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నది. ఈ విధంగా లెక్కిస్తే ఒక్క ఓటరుపై కేవలం 20 రూపాయలు మాత్రమే ఖర్చవుతున్నది. ఇక రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతున్నది, దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. కాబట్టి దీన్ని ఖర్చుగా ఎలా భావిస్తారు? ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) వల్ల ప్రభుత్వాలకు ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. ఎందుకంటే ఎంసిసి కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలుకు మాత్రమే వర్తిస్తాయి. గనుక బీజేపీ తమకు అనుకూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకొనేందుకు ఈ ఒకేదేశం-ఒకే ఎన్నిక అనే ఎజెండాను ముందుకు తీసుకొచ్చే బదులు కేంద్ర,రాష్ట్ర,స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసి ఉన్నది కాబట్టి పాలకులు దాన్ని అమలుచేస్తే చాలు. ఒకే దేశం,ఒకే ఎన్నిక అనే భావన కొన్ని చిన్న ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, ఇది భారతీయ సమాజంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొం టుంది. ముఖ్యంగా ప్రతి రాష్ట్రం దాని సొంత రాజకీయ మార్గాన్ని అనుసరించే దేశంలో,ఏకకాల ఎన్నికలతో ఫెడరలిజం దెబ్బతింటుంది. ఉదాహరణకు కొంతమంది ఎమ్మెల్యేలు విధేయతలనుమార్చుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత ఒక నిర్దిష్ట రాష్ట్రం మెజారిటీని పెంచినట్లయితే ఏమి చేయాలి? ఇలాంటి పరిస్థితుల్లో ఏకకాల ఎన్నికలను ఎలా కొనసాగించాలి?



మొదట లోక్‌సభ ముందస్తుగా రద్దు చేయబడితే ఒక దేశం, ఒకే ఎన్నికలు ఎలా పనిచేస్తాయి? అలాంట ప్పుడు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను రద్దుచేస్తారా? ప్రజాస్వామ్యానికి ఇది సిద్ధాంతపరంగా, ఆచరణలో పనికిరానిదిగా అనిపిస్తుంది.లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వంద రోజులలోపు పంచాయతీ ఎన్నికలను వేర్వేరుగా నిర్వహించడం అనేది జమిలీ ఎన్నికల సారాంశానికే విరుద్ధం.నిజానికి ఇప్పుడు కావాల్సింది ఒకేసారి ఎన్నికలు కాదు.ప్రజాస్వామ్యం మరింతగా వర్ధిల్లే విధంగా,ధన ప్రలోభాలను గణనీయంగా తగ్గించి,ప్రజాభిప్రాయానికి చట్టసభల్లో తగు ప్రాతినిధ్యం లభించేందుకు ఉన్నంతలో మెరుగైన దామాషా పద్ధతి ఎన్నికల సంస్కరణలు కావాలి. దామాషా ప్రాతినిధ్య విధానంలో డబ్బుతో ఓట్లు కొన్నప్పటికీ అలాంటివారు ఎన్నికయ్యే అవకాశం ఉండదు కనుక ఎవరూ డబ్బు పెట్టరు, నిజమైన ప్రజాభిప్రాయం వెల్లడి కావటానికి అవకాశాలు ఎక్కువ. ఇప్పుడు అధికారమే పరమావధిగా ఉన్న పార్టీలు,వ్యక్తులు డబ్బున్న వారికే పెద్దపీట వేస్తూ అధికారాన్ని కొనుగోలు చేస్తున్నాయి.అందుకే ఏ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తే అన్ని సీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్యం గురించి ఒక్క సీపీఐ(ఎం) నాయకత్వంలోని వామపక్షాలు తప్ప మిగిలిన పార్టీలేవీ మాట్లాడవు. తరచూ ఎన్నికల వలన ప్రభుత్వాలు దీర్ఘకాలిక విధానాలను రూపొందించే అవకాశాలకు ఆటంకం కలుగుతుందని, ఒకేసారి ఎన్నికలు జరిగితే ఇలాంటి అవకాశం ఉండదనేది కేంద్రంలో బీజేపీ వాదన.పాలకులు మారినా లక్ష్యాల నిర్దేశం,పథకాలు కొనసాగేందుకు ఏర్పాటు చేసిన ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసిన పెద్దలు దీర్ఘకాలిక విధానాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం, ఇది జనాన్ని తప్పుదారి పట్టించడమే. ప్రతిదానికీ ప్రజాస్వామ్య జపంచేసే వ్యక్తులు,శక్తులూ అభివృద్ధి,ఖర్చు తగ్గించాలనే పేరుతో ప్రజాస్వామిక సూత్రాలకే విఘాతం కలిగించే ప్రతిపాదనను ముందుకు తెస్తున్నారు. ఇది ఫెడరల్ సూత్రాలకు, రాజ్యాంగ మౌలిక స్వభావానికే విరుద్ధం.ఇది ఏకవ్యక్తి ఆధిపత్యానికి దారితీస్తుంది.అలాగే ప్రాంతీయ పార్టీలను నాశనం చేస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు ఆమోదం తెలిపిన కేబినేట్‌లో ప్రాంతీయ పార్టీల భాగస్వామ్యం కూడా ఉన్నది. వారు కూడా ఈ ప్రమాదాన్ని గమనించకపోవడం శోచనీయం. బీజేపీతో అంటకాగుతున్న టీడీపీ,వైఎస్సార్సీపీ లాంటి పార్టీలు వాటి గోతిని అవే తవ్వుకుంటున్నాయి. ■

విజయోత్సవ సభల్లోనూ అర్ధసత్యాలేనా?




వి.యస్. రావు
9490098890

ప్రజాపాలన - ప్రజావిజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 5న రవాణా శాఖ ఉత్సవాలను నిర్వహించింది. ఈ సందర్భంగా ఆర్టీసీ సాధించిన విజయాలపై ఆర్టీసీ యాజమాన్యం నాలుగు పేజీల ప్రకటన, అలాగే రవాణా శాఖ సాధించిన విజయాల పేరుతో ఒక బ్రోచర్‌ను విడుదల చేసింది. అందులో అనేక విషయాలు అర్ధసత్యాలుగానే వున్నాయి. సంస్థ పరిపుష్టి, ప్రయాణికులకు మెరుగైన సేవలు, సిబ్బంది సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వం పని చేస్తున్నదని రవాణామంత్రి ప్రకటించారు. అంతేకాకుండా, మహిళలకు ఉచిత ప్రయాణం హామీని ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటలలోనే అమలులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని, నవంబర్ 4 నాటికి 116 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితబస్సు ప్రయాణం చేసి రూ.3916 కోట్లు ఆదా చేసుకున్నారని ప్రసంగించారు. ఇందుకు సంబంధించిన డబ్బులను ఆర్టీసీకి రీ-ఎంబర్స్ చేస్తున్నామని తెలిపారు.

వాస్తవానికి ఎటువంటి మౌలిక వసతులు మెరుగుపర్చకుండానే ఉచిత ప్రయాణం స్కీంను అత్యంత జయప్రదంగా అమలు చేసింది, చేస్తున్నది ఆర్టీసీ కార్మికులు. గతంలో 40 లక్షల మంది ప్రయాణం చేస్తే, ఇప్పుడు 60 లక్షల మందిని తమ బస్సుల ద్వారా గమ్యస్థానాలకు అత్యంత భద్రంగా చేరుస్తున్నారు. కానీ ఈ ఏడాది కాలంలో ఉచిత బస్సు పథకం అమలు జరిగే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీబస్సులు ఎన్ని పెరిగాయి? మొత్తంగా ఆర్టీసీలో ఎన్నిబస్సులు పెరిగాయి? అనే వివరాలు ప్రభుత్వం, ఆర్టీసీ ఎందుకు ప్రకటించలేదు? తమ ప్రయాణ అవసరాలు తీరడం లేదని, తమ గ్రామాల ప్రజలు, విద్యార్థులు తమకు సరైన బస్సుసౌకర్యాలు కల్పించాలని నిత్యం ఆందోళనలు జరుగుతున్నాయి? వీటికి ఎక్కడా జవాబు చెప్పకపోగా, 'ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఈ ఏడాది కాలంలో 1389 బస్‌లు అందుబాటులోకి తెచ్చాము' అని ప్రకటించడం అర్ధసత్యం. ఈ బస్సులు అత్యధిక భాగం కాలం చెల్లిన బస్సుల స్థానంలో తెచ్చినవే. మిగిలినవి ఉచిత ప్రయాణానికి అర్హత లేని డీలక్స్, సూపర్ లగ్జరీబస్సులు మాత్రమే. పదేండ్ల కాలంలో బస్సుల కొను గోలుకు గత సర్కార్ ఇచ్చిన నిధులెన్ని? ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన నిధులెన్ని అనే వివరాలు బహిర్గతం చేస్తే ప్రజలకు వాస్తవం అర్ధమయ్యేది. కానీ ఆ పని చేయరు. ఎందుకంటే ఈ రెండు ప్రభుత్వాలు దశాబ్ద కాలంగా బస్సుల కొనుగోలుకు ఒక్క పైసా ఇవ్వలేదు అన్నది నిజం కాబట్టే.

ఇరవై లక్షల మంది ప్రయాణికులు పెరిగినా బస్సుల్ని పెంచకుండా ప్రజలు సౌకర్యవంతంగా ఎలా ప్రయాణం చేస్తారు? కార్మికులు ప్రశాంత వాతావరణంలో విధులు ఎలా నిర్వహిస్తారు? నిజానికి ఈ స్కీం అమలులోకి వచ్చిన 20 రోజుల్లోనే తీసుకోవలసిన కొన్ని నిర్దిష్ట చర్యలు గురించి ఆర్టీసి యాజమాన్యానికి సూచనలు చేసింది స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్). ఏడాది గడిచినా ఆ సూచనలు అమలు చేయనందున నెలకు పదిమందికి పైగా ఉద్యోగాలు కోల్పోతున్నారు. అంతేకాక ప్రతి రోజు 2-3 గంటలు ఆలస్యంగా డ్యూటీ ముగుస్తుండటం ద్వారా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. మరి అటు ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా అంతా బాగుందని ప్రచారం చేస్తే ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుంది అనేది గుర్తించాలి. మహాలక్ష్మీ స్కీం అమలయ్యే బస్సులు పెంచడంతో పాటు, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి. ఇవేవి చేయకుండా ప్రయాణికులకు మెరుగైన సేవలు లక్ష్యంగా పని చేస్తున్నామని ఎలా చెపుతారు?నేడు ఆర్టీసిలో 6453 బస్సులు ఆర్టీసివి వుంటే, 2847 అద్దె బస్సులు కలిపి 9300 బస్సులున్నాయి. ఈ అద్దె బస్సులు రద్దుచేసి ఆర్టీసి బస్‌లు పెంచడంతో పాటు మొత్తం బస్‌ల సంఖ్యను పెంచాలి. భారత ప్రభుత్వ / నిటి ఆయోగ్ లెక్కల ప్రకారం భారతదేశంలో సగటున ప్రతి వెయ్యి మంది జనాభాకు కనీసంగా 0.6 బస్సులు వుండాలని నిర్దేశిస్తున్నది. ఆ లెక్కన చూస్తే తెలంగాణ రాష్ట్రంలో కనిష్టంగా 24,600 బస్సులు, గరిష్టంగా 49,200 బస్సులుండాలి. కానీ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలు తర్వాత కూడా బస్సుల సంఖ్య 9వేలుగానే వుంచి సంస్థ పరిపుష్టి మాలక్ష్యం అంటే ఎలా? విద్యుత్ బస్సులు పెంచుతామని, హైదరాబాద్‌లో రాబోయే ఏడాదిలో మొత్తం 2800 బస్సులు విద్యుత్ బస్సులుగా మారుస్తామని, జిల్లాల నుండి తిరిగే బస్సుల్లో కూడా వెయ్యివరకు విద్యుత్ బస్సులు తీసుకొస్తామని, మహిళా సంఘాల ద్వారా అద్దెబస్సులు సమకూరుస్తామనే విధాన ప్రకటన చేసింది.

విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీలను నిర్వీర్యం చేసి, ప్రయివేటు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి ప్రజారవాణాని (ఆర్టీసీలను) అప్ప చెప్పేందుకు కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2015 నుండి విధానాల రూపకల్పన చేసి అమలు చేస్తున్నది. దీన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధిస్తూ, అద్దె ప్రాతిపదికన 4వేల వరకు విద్యుత్ బస్సులు తెస్తామని చెప్పడం ఎలా సమర్ధనీయం. ఆ మేరకు ఉద్యోగ కల్పన కూడా వుండదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకాక సామాజిక న్యాయం దెబ్బతింటుది. అలాగే స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా ఆర్టీసిలో అద్దెబస్సులు తెస్తామన్నది కూడా ప్రతికూల ఫలితాన్నిస్తుంది. మొత్తంగా 9వేల బస్సుల్లో 8వేల బస్సులకు పైగా ప్రయివేటు వ్యక్తులు, సంస్థల చేతుల్లో వుంటే ఆ సంస్థ ప్రభుత్వరంగ సంస్థగా ఎలా వుంటుంది? సర్కారే సమాధానం చెప్పాలి.



> విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీలను నిర్వీర్యం చేసి, ప్రయివేటు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి ప్రజారవాణాని (ఆర్టీసీలను) అప్ప చెప్పేందుకు కేంద్రంలోని బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 2015 నుండి విధానాల రూపకల్పన చేసి అమలు చేస్తున్నది. దీన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధిస్తూ, అద్దె ప్రాతిపదికన 4వేల వరకు విద్యుత్ బస్సులు తెస్తామని చెప్పడం ఎలా సమర్ధనీయం. ఆ మేరకు ఉద్యోగ కల్పన కూడా వుండదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకాక సామాజిక న్యాయం దెబ్బతింటుది. అలాగే స్వయం సహాయక గ్రూప్‌ల ద్వారా ఆర్టీసిలో అద్దెబస్సులు తెస్తామన్నది కూడా ప్రతికూల ఫలితాన్నిస్తుంది. మొత్తంగా 9వేల బస్సుల్లో 8వేల బస్సులకు పైగా ప్రయివేటు వ్యక్తులు, సంస్థల చేతుల్లో వుంటే ఆ సంస్థ ప్రభుత్వరంగ సంస్థగా ఎలా వుంటుంది? సర్కారే సమాధానం చెప్పాలి.

ఇక మరో విషయం కార్మిక సంక్షేమం. 2017 వేతన ఒప్పందం ఇచ్చామని, 2013 వేతన ఒప్పందం బకాయిలు రూ.280 కోట్లు చెల్లిం చామని ప్రకటించారు.ఈ రెండు విషయాలు నిజం. అయితే కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో పెట్టిన రెండు పేస్కేల్స్ ఇచ్చి, అరియర్స్ చెల్లిస్తామన్న హామీని పక్కన పెట్టి 2017 పే స్కేలు అరియర్స్ రిటైర్మెంటు సమయంలో చెల్లిస్తామని చెప్పి కార్మికులకు ఎందుకు అన్యాయం చేశారు? ప్రభుత్వ ఈ వైఖరిని ఆసరా చేసుకుని 179 నెలల డిఎ అరియర్స్‌ను కూడా రిటైర్మెంటు సమయంలో చెల్లిస్తామని ఉత్తర్వులు ఇచ్చి మరింత అన్యాయానికి ఆర్టీసి యాజమాన్యం పాల్పడింది. మూడు నెలల్లో మరో పేస్కేలు సమయం వస్తున్నా, 2021 పేస్కేలు ఎందుకు అమలు చేయడం లేదు. యాక్ట్7ఆఫ్ 2023ను అమల్లోకి తెస్తారా? లేదా? ఆర్టీసీ విలీన ప్రక్రియపై ఈ సర్కార్ వైఖరి ఏమిటి? అనేది ఎందుకు స్పష్టం చేయడం లేదు. 2013 నుండి అమలు చేస్తున్న అలవెన్సులను ఎందుకు సవరించడం లేదు? కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎందుకు కొనసాగిస్తున్నారు? గత ప్రభుత్వం దారిలోనే వెల్ఫేర్ కమిటీలతోనే కాలం వెళ్లబుచ్చాలని ఎందుకు నిర్ణయించారో స్పష్టత ఇవ్వలేదు.

సంక్షేమంలో మరో ముఖ్యమైనది వైద్య సౌకర్యాల కల్పన. తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చామని, సిటిస్కాన్, ఎం.ఆర్.ఐ స్కాన్, ఎమర్జెన్సీ సేవలు వంటివి అన్ని కల్పించామని, గ్రాండ్ హెల్త్ చాలెంజ్ వంటివన్నీ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేస్తున్నారు. తార్నాక ఆసుపత్రి కార్మికుల త్యాగం, భాగస్వామ్యంతో ఏర్పడ్డది. కానీ తమ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తమకు వైద్యమందని దౌర్భాగ్యపు పరిస్థితి ఎందుకు ఏర్పడ్డది. కార్మికుల అమ్మ, నాన్నలకు ఐసియులో వుంచాల్సి వస్తే అందుకు అవసరమైన కిట్లకు అయ్యే ఖర్చు కార్మికులెందుకు భరించాలి. సర్వీసులో వున్నప్పుడే కాదు రిటైరైన తర్వాత కూడా మెరుగైన వైద్యమందించాల్సిన బాధ్యత యాజమాన్యానిదే. కానీ రిటైరైన ఉద్యోగులకు తమ స్వంత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం, మందులు, పరీక్షలు అందాలంటే తమ ఖాతాలో వుండే నాలుగులక్షల నుండి ఖర్చు చేయాలన్న నిబంధన కార్మికుల కుటుంబాలను తీవ్ర నిరాశపరుస్తున్నది.

ఉద్యోగుల భర్తీ కూడా అర్ధసత్యంగానే వుంది. ఆర్టీసిలో 3058 ఉద్యోగులకు ప్రభుత్వం అనుమతించింది అంటున్నారు. వాటిల్లో 2వేల వరకు డ్రైవర్ పోస్టులే వుంటాయి. మరి అటు 4వేల ప్రయివేటు విద్యుత్ బస్‌లు, మరో వెయ్యి వరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అద్దె బస్‌లు వస్తుంటే, ప్రస్తుతం వున్న డ్రైవర్లే మిగులు తేలుతారు. వారిని ఏం చేస్తారనే ఆందోళన కార్మికులలో వుంది. దానికి ప్రభుత్వం, యాజమాన్యం వద్ద జవాబు లేదు. అలాగే సర్వీసులో వుండి చనిపోయిన 1400 కార్మిక కుటుంబాలలో బ్రెడ్ విన్నర్ స్కీం క్రింద రెగ్యులర్ ప్రాతిపదికన ఉద్యోగం కల్పించాలి. కానీ ఇప్పటివరకు 557 మందికి అది కూడా ఎటువంటి సౌకర్యాలు లేకుండా కన్సాలిడేటెడ్ వేతనంపై మూడేండ్లు ఉద్యోగం చేపిస్తూ, ఆ తర్వాత వారి రెగ్యులర్ గురించి ఆలోచిస్తారట. ఇది ఆర్టీసీలో అమలులో ఉన్న రెగ్యులేషన్స్‌కు విరుద్ధమైనదే. ఈ విషయంలో గత ప్రభుత్వం దారిలోనే ఈ సర్కారూ నడుస్తున్నది.

మొత్తంగా చూసినపుడు ఒకటి రెండు విషయాల్లో తప్ప మిగతావన్ని అర్ధ సత్యాలుగానే వున్నాయి. ఇటువంటి వైఖరి వల్ల ప్రభుత్వం పట్ల నమ్మకం కలగదు. అందుకని వాస్తవాలు ప్రజలు, కార్మికుల ముందుంచాలి. గత పదేండ్లలో ఆర్టీసికి ప్రభుత్వాలు బడ్జెట్‌లో ఇచ్చిన హామీలు, విడుదల చేసిన డబ్బులు, బస్సుల కొనుగోలు కోసం చేసిన సహాయం, బస్‌పాసుల రాయితీల డబ్బులు చెల్లింపు వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. అలాగే కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, ఆర్టీసీ నిర్వహణలో వాటికి భాగస్వామ్యం కల్పించాలి. ఆర్టీసీ ప్రయివేటు సంస్థలు, వ్యక్తుల చేతుల్లోకి పోకుండా ప్రజా పోరాటాల ద్వారా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే. ●



ప్రయివేటు స్కూళ్లు రెండో శనివారం సెలవు ఇవ్వాలి

- విద్యాశాఖ సంచాలకులకు టీపీటీఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి రెండో శనివారం సెలవు ఇవ్వాలని టీపీటీఎల్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డిమాండ్ చేశాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో చాలా ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి నెలా రెండో శనివారం సెలవు ఇవ్వాలని ఉత్తర్వులున్నాయని పేర్కొన్నారు. అయినా అవి నిబంధనలను పాటించడం లేదనీ, సెలవు ఇవ్వడం లేదని తెలిపారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, రాష్ట్ర సిలబస్ పేరుతో నడుస్తున్న విద్యాసంస్థలు రెండో శనివారం సెలవు ఇవ్వకుండా విద్యార్థులను, ఉపాధ్యాయులను వేధింపులు గురిచేస్తున్నాయని విమర్శించారు. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ సంచాలకులు సానుకూలంగా స్పందించారనీ, వెంటనే ఉత్తర్వులను జారీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అందువల్ల ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు రెండో శనివారం తప్పకుండా సెలవు ఇవ్వాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, డీవైఎఫ్ఐ హైదరాబాద్ అధ్యక్షులు హష్మీ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చేయండి

- దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది పుష్కరాలకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులను దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. పక్కరాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశముందనీ, ఎవ్వరికీ ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సరస్వతీ పుష్కరాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈసారి 50 వేల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని అధికారులు వివరించారు. చిన్న పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు చేస్తున్న ప్రత్యేక ఏర్పాట్లపై ఆరా తీశారు. ఏర్పాట్లకు సంబంధించిన అంచనాలను తయారు చేసి నివేదిక అందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం కల్పన, తాత్కాలిక రోడ్ల నిర్మాణం, తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక వైద్య కేంద్రాలు పెట్టాలని, అత్యవసర వైద్య సేవలకు మహాదేవ పూర్, కాటారంలలో ప్రత్యేక రూములు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. సమావేశంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎమ్‌డీ ప్రకాష్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్, దేవాదాయ శాఖ ఆర్జేసీ రామకృష్ణారావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, అసిస్టెంట్ కమిషనర్ సునీత, కన్సర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, కాళేశ్వరం ఆలయ ఈవో మారుతీ తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే పరీక్ష ఫీజు ప్రకటన ఎలా ?

- ముందు రీవాల్యుయేషన్ ఫలితాలు ఇవ్వండి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు మూర్తి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు రీవాల్యుయేషన్ ఫలితాలు ఇవ్వకముందే పరీక్ష ఫీజు తేదీలు ప్రకటించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ ఫలితాలు రాకముందే పరీక్ష ఫీజు తేదీలు ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయంలో ఉన్నారన్నారు. రివ్యాలువేషన్ ఫలితాలు విడుదల చేసిన తర్వాతే పరీక్ష ఫీజు తేదీలు ప్రకటించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నదన్నారు. పరీక్ష ఫీజుతోపాటు ప్రతి పేపర్‌కూ రూ.1000 కట్టాలనే నిబంధనను కూడా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు జీవో

- ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ తల్లి ఏర్పాటుపై రేవంత్‌రెడ్డి సర్కారు గెజిట్ ఇవ్వడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకుంటామని జీవో ఇస్తేనే అవి పెడతామా అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి విగ్రహాలను బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. "ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జీవో ఇచ్చారు. అధికార పార్టీది తెలంగాణ వాదం కాదు.. కాంగ్రెస్ వాదం. వారికి పార్టీ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇందిరా గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ కూడా బతుకమ్మ ఆడారు. బీఆర్ఎస్ హయాంలో దాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాం. దీనికి సంబంధించి జీవో కూడా జారీ చేశాం. బతుకమ్మను అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారు? జీవో ఇస్తేనే భరతమాత విగ్రహాలు పెట్టుకుంటామా?" అని కవిత ప్రశ్నించారు..

జూపార్కులు, అర్బన్ ఫారెస్టుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించండి

- సందర్శకుల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టండి
- కాకతీయ జూపార్కుకు రెండు తెల్ల పులులు, సింహాన్ని తీసుకొచ్చే ఏర్పాట్లు చేయండి
- కోతుల బెడదను నివారించండి : జపాట్ గవర్నింగ్ బాడీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ ఆదేశం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని జూ పార్కులతో పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కులను మెరుగైర సౌకర్యాలతో తీర్చిదిద్ది, పర్యావరణహిత కార్యక్రమాలతో సందర్శకులను ఆకట్టుకునే కార్యాచరణను అమలుచేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో జెడ్ఏపీఏటీ 13వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అటవీ అధికారులతో కలిసి యానిమల్ అడాప్షన్ స్కీమ్ బ్రోచర్, డైరీ, కాఫీ టేబుల్ బుక్‌ను మంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ ఆర్ఎం. డోబ్రియాల్ (హెచ్ఓఎఫ్ఎఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, పీసీసీఎఫ్‌లు ప్రియాంక వర్గీస్, భీమా నాయక్, రామలింగం, జూపార్కుల డైరెక్టర్ సునీల్ ఎస్. హేరామత్, పశుసంవర్ధకశాఖ జేడీ కృష్ణమూర్తి, డీఎఫ్ఓలు పాల్గొన్నారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ.. పలు జూపార్కులను అధ్యయనం చేసి ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేయాలని సూచించారు. జూ పార్కుల మధ్య పరస్పరం జంతువుల మార్పిడి, జూ పార్కులకు ఆదాయం పెరగడానికి అవలంబించాల్సిన కార్యాచరణ పై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జూ పార్కుల్లో పనిచేసే సిబ్బందికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించాల్సిన అవసరాన్ని అధికారులకు నొక్కి చెప్పారు. కేబీఆర్ పార్కులో దెబ్బతిన్న 300 మీటర్ల ప్రహరీని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నెహ్రూ జూ పార్కులో ఖాళీల భర్తీకి ఆమోదం తెలిపారు. జంతువులు, మనుషులు, అడవుల మధ్య అవినాభావ సంబంధమున్నదన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. జూ పార్కుల్లో జంతువుల భావోద్వేగాలను పరిశీలించాలనీ, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. ప్రతి జూ పార్కులో జంతువుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా పశుసంవర్ధకశాఖతో సంప్రదించి వెటర్నరీ డాక్టర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకోసారి జపాట్ మీటింగ్‌ను నిర్వహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వచ్చేలా చూడాలనీ, వాటితో జూ పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు వెచ్చించాలని నిర్దేశించారు. కాకతీయ జూపార్కు మధ్య నుంచి పోతున్న డ్రెయినేజీని బయట నుంచి వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాకతీయ జూ పార్కుకు రెండు తెల్ల పులులను, సింహాన్ని తెప్పించేందుకు సెంట్రల్ జూ అథారిటీని సంప్రదించాలని మంత్రి చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏలుసింగ్ ను ఆదేశించారు.

కోతుల సమస్య నివారణకు

కోతుల బెడద నివారణకు సంబంధిత అన్ని శాఖలతో కోఆర్డినేషన్ కమిటి మీటింగ్ నిర్వహించి, కోతుల సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం కనుగొనేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. కోతులను వన్యప్రాణి జాబితా నుంచి తొలగించినందున వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పీసీసీఎఫ్ డోబ్రియాల్‌ను ఆదేశించారు.

మున్సిపల్ కార్మికుల వేతనం రూ.26 వేలకు పెంచాలి


- కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి :సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్



నవతెలంగాణ-మెహిదీపట్నం

మున్సిపల్ కార్మికుల కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ యూనియన్ హైదరాబాద్ అధ్యక్షులు జె.వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీలో పారిశుధ్య నిర్వహణను ప్రభుత్వం రాంకీ లాంటి బడా కంపెనీలకు అప్పగించాలని చూస్తోందన్నారు. గ్రేటర్ పరిధిలో వీధిదీపాలు, ఫుట్‌పాత్‌లు, పార్కుల నిర్వహణను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించి కార్మికుల సంఖ్యను తగ్గించాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికుల స్థానాల్లో యంత్రాలను ప్రవేశపెట్టడంతో కార్మికులకు ఇచ్చే పీఎఫ్, ఈఎస్ఐ తదితర ప్రయోజనాల డబ్బు మిగుల్చుకోవచ్చనే దురాలోచనతో ప్రభుత్వం ఉన్నదని ఆరోపించారు. ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రోజుకు 12 గంటల పని విధానం అమలు చేస్తున్నారని, కార్మికులు ఎంతో పోరాటం చేసి సాధించుకున్న 8 గంటల పని చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను పెంచకుండా కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. వెంటనే వేతనాలు పెంచాలని, ప్రయివేటు కంపెనీలతో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన హక్కులను పోరాటాల ద్వారా రాబట్టుకున్న చరిత్ర కార్మికులకు ఉందని గుర్తుచేశారు. డిమాండ్లను అంగీకరించకపోతే పోరాటం ద్వారా ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. అనంతరం జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు, జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సి.మల్లేష్, నాయకులు కృష్ణ, మీనా శ్రీనివాస్, కళ్యాణ్, యాదమ్మ, లక్ష్మణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించండి-సీఎమ్‌డీ ముషారఫ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోడ్డుకు అడ్డుగా ఉండి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ, ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ అధికారుల్ని ఆదేశించారు. శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం జరిగింది. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్, టౌన్‌ప్లానింగ్, టీజీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న రహదారులతో పాటు, షేక్‌పేట్, వనస్థలిపురం, ఎల్బీనగర్, గచ్చిబౌలి, ఉప్పల్, హబ్సిగూడ, మాసాబ్‌ట్యాంక్ సహా రద్దీగా వుండే రహదారులపై ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు. దీనికోసం ఆయా శాఖల సమన్వయం కోసం నోడల్ అధికారులను నియమించారు. డిస్కం నుంచి డివిజనల్ ఇంజినీర్, ట్రాఫిక్ పోలీస్ విభాగం నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టౌన్‌ప్లానింగ్ విభాగం ఏసీపీలు నోడల్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు. ఈ టీం క్షేత్ర స్థాయిలో పర్యటించి డిసెంబర్ చివరినాటికి రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర కట్టడాలను గుర్తించి, వాటి తొలగింపు, తరలింపునకు అవసరమైన అంచనాలు, అనుమతుల ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. 2025 ఫిబ్రవరి నాటికి తొలగింపు,తరలింపు ప్రక్రియను పూర్తి చేయాలని గడువును నిర్దేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉపయోగంలో లేని విద్యుత్ స్తంభాలు, రోడ్డుపై అడ్డదిడ్డంగా పడి ఉన్న స్తంభాలను వెంటనే తొలగించాలని ఈ సందర్భంగా సీఎమ్‌డీ డిస్కం అధికారులను ఆదేశించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ శివ కుమార్, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పీ విశ్వప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సీ జోయెల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్-3 ఆర్ వెంకటేశ్వర్లు, డీసీపీ రాచకొండ వీ శ్రీనివాసులు, డైరెక్టర్ ఆపరేషన్ (ఇంచార్జి) డాక్టర్ ఎస్ నరసింహులు, డైరెక్టర్ ఫైనాన్స్ (ఇంచార్జి) సుధా మాధురి, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ భాస్కర్ రెడ్డి, డిస్కం చీఫ్ ఇంజినీర్లు పాండ్య చక్రపాణి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

నీతి, నిజాయితీ లేకుంటే సమాజ పతనానికి దారి

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట రూరల్

నీతి, నిజాయితీ లేకుంటే సమాజ పతనానికి దారి తీస్తుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో భాస్కర్‌రావు స్వామివారి చిత్రపటాన్ని, లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం దత్తాత్రేయ విలేకర్లతో మాట్లాడారు. యాదగిరి గుట్ట దేవస్థానం రాష్ట్రంతో పాటు దేశం మొత్తం ఖ్యాతి గడించిందన్నారు. దేశంతోపాటు రాష్ట్రంలో కూడా ఆర్థిక ప్రగతి పెరుగుతోందని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. మహిళలపై లైంగికదాడులు ఇబ్బంది కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట కలెక్టర్ హనుమంతరావు, ఈఓ భాస్కర్‌రావు, డీసీపీ, అధికారులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసం ఉంటే అన్నీ సాధ్యమే..

ఆత్మవిశ్వాసం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని దత్తత్రేయ అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం జెడ్పీహెచ్ఎస్‌లో వడ్డె మహదేవ్ ఫౌండేషన్ చైర్మెన్ వడ్డే ఉపేందర్ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేశారు విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులంతా ఉదయాన్నే మేల్కొనాలని, వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పీఈటీ సార్ కావాలని, సైన్స్ లాబ్, కంప్యూటర్స్ అడిగారు. విద్యార్థులకు సదుపాయాల కల్పన తమ బాధ్యత అని, మహదేవ్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని చెప్పారు. విద్యతో సమాజంలో సమూల మార్పులు తీసుకురావచ్చన్నారు. చదువుతో పాటు సామాజిక స్పృహ పెంచుకోవాలని ఆయన సూచించారు. అంబేద్కర్ ప్రపంచంలోని మూడు దేశాల్లోని ప్రఖ్యాత యూనివర్సిటీలలో డాక్టరేట్ సాధించారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని చదువులో ముందుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, గ్యాదరి సిద్ధులు, కొల్లూరి రాజయ్య, వడ్డే సత్తయ్య, వడ్డే కరుణాకర్, కురుమ సంఘం అధ్యక్షులు బుడిగె కిష్టయ్య, అధికారులు పాల్గొన్నారు.

రాజ్యసభలో చైర్మెన్ వర్సెస్ ప్రతిపక్షనేత

ధన్కర్, ఖర్గే మధ్య మాటల యుద్ధం

- నేను రైతు బిడ్డను.. నేను రైతు కూలీ కొడుకును
- అవిశ్వాస తీర్మానంపై చర్చకు ప్రతిపక్షం పట్టు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



రాజ్యసభలో శుక్రవారం గందరగోళం నెలకొంది. చైర్మెన్ జగదీప్ ధన్కర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం కొనసాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న చైర్మెన్ ధన్కర్ మాట్లాడుతూ గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసని అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్టు ధన్కర్ పేర్కొన్నారు. అయినా ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. చైర్మెన్ ధన్కర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డనని, ఎలాంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసని, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదని తెలిపారు. రూల్స్ చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందని అన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానని తెలిపారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే, ధన్కర్ మధ్య మళ్లీ మాటలు పెరిగాయి. మీరు రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కొడుకునని ఖర్గే అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్టు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నానని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసని ధన్కర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని ధన్కర్ అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రతి రోజు చైర్మెన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్కర్ తెలిపారు. ఆందోళన కొనసాగడంతో సభ సోమవారానికి వాయిదా పడింది.

బియ్యం.. మాయం

ఇష్టారాజ్యంగా రేషన్ డీలర్ల వ్యవహారం

- క్వింటాళ్ల కొద్దీ నిల్వలు.. పంపిణీలో తేడాలు
- టాస్క్‌ఫోర్స్ దాడులు.. రెండు రేషన్‌షాప్‌లు సీజ్
- ఆ అధికారి తీరుతో గాడితప్పిన జిల్లా పౌరసరఫరాల శాఖ

ఖమ్మం నుంచి సముద్రాలు దాటి రవాణా





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. పౌర సరఫరాల శాఖలోని కొందరు అధికారులు శాఖాపరమైన లోపాలను తమ అవినీతికి వేదిక చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఖమ్మం, సూర్యాపేట జిల్లాలు ధాన్యం, బియ్యం లెక్కల్లో తేడాలతో తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. గతంలో ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తహసీల్దార్‌గా పనిచేసిన ఒకరు ప్రస్తుతం జిల్లా పౌరసరఫరాల శాఖలో కీలక అధికారిగా ఉన్నారు. ఆ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టాక టాస్క్‌ఫోర్స్ దాడులు జరిగిన ప్రతిసారీ ఆ శాఖలోని లోపాలు బయటపడుతున్నాయి. ఆ అధికారి అండతోనే డీలర్లు, మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికారి అవినీతి కారణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)లో బకాయిలు చోటుచేసుకున్నాయి.

తాజాగా శుక్రవారం రేషన్ దుకాణాలపై హైదరాబాద్‌కు చెందిన టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడుల్లో ఓ ఇద్దరు డీలర్లు పట్టుబడ్డారు. ఒకరు 29 క్వింటాళ్ల బియ్యాన్ని ఒక్కరోజులోనే పంపిణీ చేసినట్టు తప్పుడు లెక్కలు చెప్పగా.. మరొకరి దుకాణంలో 20 క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉండటం జిల్లా పౌరసరఫరాల శాఖ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది.

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 49 క్వింటాళ్ల బియ్యం తప్పుడు లెక్కలు

హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం ఖమ్మంలోని రేషన్ దుకాణాలపై దాడులు నిర్వహించింది. స్థానిక మేదరిబజార్‌లో ఓ రెండు చౌకదుకాణాలను పరిశీలించగా దానిలో లాల్‌జాన్‌పాషా అనే డీలర్ 29 క్వింటాళ్ల బియ్యాన్ని ఒక్కరోజులోనే పంపిణీ చేసినట్టు తప్పుడు లెక్కలు చూపించారు. ఇదే బజార్లో ఉన్న పద్మ అనే మరో డీలర్ దుకాణంలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం అదనంగా ఉండటం చర్చనీయాంశమైంది. డ్వాక్రా మహిళకు 2017లో కేటాయించిన ఈ రేషన్ డీలర్‌షిప్‌ను 2018లో రెన్యూవల్ చేయలేదు. నాలుగేండ్లుగా ఆమె రేషన్‌షాప్‌ను రెన్యూవల్ చేసుకోకుండానే నిర్వహిస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. పైగా ఇన్‌చార్జి డీలర్‌గానే ఈమె కొనసాగుతున్నారు. నాలుగేండ్లయినా ఇన్‌చార్జి డీలర్‌షిప్ ఎలా కొనసాగిస్తారనే దానిపై అనుమానాలు నెలకొన్నాయి. షాప్ నెం.22, 110 డీలర్లు ఎవరో తెలియకుండా బియ్యం ఎందుకు ఇస్తున్నారని టాస్క్‌ఫోర్స్ అధికారులు స్థానిక అధికారి డీటీ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించారు. బాణోత్ రవికుమార్‌కు కేటాయించిన షాప్ నంబర్ 110ని ఆయన తొలగించారు. ఆ తర్వాత ఆ షాప్‌ను ఎవరికి కేటాయించారో కూడా తెలియడం లేదు. ఏ ఆర్డర్ కాపీ లేకుండా షాప్ నెం.22కు రేషన్ బియ్యం సరఫరా చేస్తుండటంపైనా టాస్క్‌ఫోర్స్ అధికారులు ఓఎస్డీ అంజయ్య, రిటైర్డ్ తహసీల్దార్ మసూద్‌పాష, రిటైర్డ్ ఎస్ఐ పుల్లయ్య అనుమానాలు వ్యక్తం చేశారు. బియ్యం కేటాయింపులో అవకతవకలు జరిగినట్టు స్పష్టమైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కేసులు పెడుతున్నా ఆగని అక్రమార్కులు

కేసులు పెడుతున్నా అక్రమార్కుల దందా ఆగట్లేదు. జనవరి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 130 కేసుల వరకు నమోదు చేశారు. మొత్తం సుమారు 2,500 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బియ్యం అక్రమ తరలింపు కేసులు 70 కేసులు నమోదు చేశారు. రూ.54.98 లక్షల విలువైన 26 వాహనాలు, రూ.16.30 లక్షల విలువైన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాత్రిళ్లు కూడా జిల్లాలో పౌరసరఫరాలశాఖ అధికారులు సోదాలు చేస్తున్నట్టు డీఎస్‌వో చందన్‌కుమార్ చెబుతున్నారు. కానీ కొందరు డీలర్లు, అక్రమార్కుల దందాలు ఆగకపోవడానికి ఆ శాఖలోని ఓ ఉన్నతాధికారి అండే కారణమనే చర్చ సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగానూ కొందరు అధికారులు దందాలు సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

హద్దులు దాటుతున్న బియ్యం

ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు ఉచితంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి ఏపీలోని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవులకు చేరుతోంది. అక్కడి నుంచి ఆఫ్రికా దేశాలకు నౌకల్లో రవాణా అవుతున్నాయి. బియ్యం మాఫియాలో రేషన్ డీలర్లు, కొందరు అధికారులు, వ్యాపారులు, మిల్లర్ల వాటా ఉన్నట్టు తెలుస్తోంది. అనేక మంది లబ్దిదారుల నుంచి రూ.5-7 చొప్పున డీలర్లే కొనుగోలు చేస్తున్నారు. ఆ బియ్యాన్ని కొందరు అక్రమ వ్యాపారులు లారీల్లో ఓడరేవులకు తరలిస్తున్నారు. ఖమ్మంలో ఓ వ్యాపారి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయికి చెందిన మరో వ్యాపారి ఇలా రేషన్‌బియ్యాన్ని విక్రయిస్తూ రూ.కోట్లు దండుకున్నారని, కొన్నాళ్ల క్రితమే వీరిద్దరూ విడిపోయారని సమాచారం. వత్సవాయికి చెందిన ఆ వ్యాపారి ఇచ్చిన సమాచారం ఆధారంగానే తమ బియ్యం లారీలు పట్టుబడుతున్నాయనే అనుమానాలను ఖమ్మం జిల్లా వ్యాపారులు వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇటీవల లారీలు పట్టుబడటంతో వ్యాపారులు రూట్ మార్చారని తెలుస్తోంది.

సాగునీటికి ఢోకా లేదు

కాంగ్రెస్ ఉన్నంత వరకు సన్నవడ్లకు బోనస్

- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరందేలా ప్రణాళిక : భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో కోట్లు కొల్లగొట్టిందని విమర్శ

నవతెలంగాణ-నిజాంసాగర్/మెండోరా



యాసంగి పంటలకు సాగునీటికి ఢోకా లేదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. యాసంగిలో సైతం రైతులు సన్నవడ్లు సాగు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత వరకు రైతులకు బోనస్ వస్తదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో అనేక అవినీతి చోటుచేసుకుందని, కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మించినా.. పలు ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టుకు చుక్క నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మంత్రి శుక్రవారం పర్యటించారు. ముందుగా కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ నుంచి యాసంగి సాగుకు తొలి విడుత నీటిని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌తో కలిసి ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా విడుదల చేశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును సందర్శించారు. నీటి నిలువ, రివర్స్ పంప్‌హౌజ్ మిషిన్‌లను సందర్శించి సాగునీటి రంగంపై స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో సమీక్షించారు.

నిజాంసాగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. నిజాంసాగర్‌కు వందేండ్ల చరిత్ర ఉందని, జుక్కల్ నియోజకవర్గంలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పది ఏండ్ల పాలనలో నీటిపారుదల శాఖలో భారీ నష్టం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా రూ.1.81 లక్షల కోట్ల నష్టం చేశారని, పాలమూరు-రంగారెడ్డికి రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఎకరం భూమి పండలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిన గుంట భూమికి నీరు అందించలేకపోయారని విమర్శించారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, సన్నరకం వడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్నదని, ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. తమది రైతు పక్షపతి ప్రభుత్వమని, రైతులకు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు.

భార్య, కుమారుడిని చంపి భర్త ఆత్మహత్య

- భార్య గొంతు కోసి.. కొడుకు గొంతు నులిమి
- సూసైడ్ నోట్‌లో తల్లిదండ్రులకు క్షమాపణ

నవతెలంగాణ - ధూల్ పేట్







(ఫైల్)

భార్య, కుమారుడిని చంపి భర్త ఆత్మహత్య చేసుకున్న దారుణ ఘటన హైదరాబాద్ బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్‌తో కలిసి అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ సిరాజ్(40), ఏలియా(28) దంపతులు ఆరేండ్ల కిందట నగరానికి వలస వచ్చారు. బేగంబజార్ తోప్‌ఖానాలో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. అమెజాన్, చిన్న కొడుకు హైజాన్(2). సిరాజ్ బేగంబజార్‌లోని స్థానిక మహి బ్యాంగిల్ స్టోర్‌లో పనిచేస్తున్నాడు. అతను రెండేండ్లకొకసారి ఉత్తరప్రదేశ్‌కు వెళ్లి వచ్చేవాడు. చివరిసారి వెళ్లి 15 రోజులు ఉత్తరప్రదేశ్‌లోనే ఉండి వచ్చాడు. అనంతరం సిరాజ్ తాను పనిచేస్తున్న సమీపంలోని భవనంలో రెండ్రోజులు కిందటే ఇల్లు కిరాయికి తీసుకున్నాడు. భార్యపై అనుమానం ఉండటంతో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి కూడా భార్యాభర్తలు గొడవపడ్డారు. తెల్లవారుజామున 4 గంటలకు భార్యను కత్తితో గొంతును కోసి, చిన్న కొడుకును గొంతు నలిపి చంపాడు. అనంతరం తాను ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దకొడుకు లేచి చూసేసరికి తల్లి, తమ్ముడు చనిపోయి ఉన్నారు. భయంతో బయటికి పరిగెత్తి స్థానికులకు చెప్పాడు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, క్లూస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏసీపీతో కలిసి పరిస్థితిని సమీక్షించి అక్కడే హిందీలో రాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో సిరాజ్ తన తల్లిదండ్రులకు క్షమాపణ కోరుతున్నట్టుగా ఉంది. తమ మృతదేహాలను స్వస్థలానికి పంపించాలని పేర్కొన్నాడు. మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్ట్‌మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చన్నీళ్ల స్నానంతో గజగజ

(మొదటిపేజీ తరువాయి)



అసలే పెట్టలేదు. అదే విధంగా 13 ఎస్సీ, 9 ఎస్టీ, 12 బీసీ గురుకులాలున్నాయి. 13 ఎస్సీ గురుకులాల్లో ఒక్క చోట కూడా సోలార్ హీటర్లు లేవు. 12 బీసీ గురుకులాల్లో గ్రీజర్లు ఉన్నా అవి సరిగ్గా పనిచేయడం లేదు. ఇదే పరిస్థితి మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, కస్తుర్బాల్లోనూ కొనసాగుతోంది. సోలార్ హీటర్లు, గ్రీజర్లు లేకపోయినా కనీసం నీళ్లు వేడి చేసేందుకు కట్టెలు లేవు. గ్యాస్ వాడితే ఖర్చు పెరుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. కొన్ని చోట్ల సోలార్ హీటర్లున్నా విద్యార్థుల సంఖ్యకు సరిపడా వేడినీళ్లు అందే పరిస్థితిలేదు. వంద మందికి పైగా విద్యార్థులున్న చోట వాటర్ హీటర్లు ఉన్నా సగం మందికి కూడా వేడినీళ్లు అందట్లేదు. స్కూల్ సమయం దృష్ట్యా ఎక్కువ మంది చన్నీళ్ల స్నానంతో సరిపెడుతున్నారు.

గజగజ

చలి తీవ్రతతో హాస్టళ్లల్లో వేడినీళ్లు కాచుకునే సౌకర్యం లేకపోవడంతో ట్యాంకుల్లోని చన్నీళ్లతోనే స్నానం చేయాల్సి రావడంతో హాస్టల్స్, గురుకుల, కస్తూర్బాల్లోని విద్యార్థులు గజగజ వణికిపోతున్నారు. బోరు ద్వారా సరిపడా నీటి లభ్యతలేకపోవడంతో ఒక రోజు ముందే ట్యాంక్‌ను నింపుతారు. చలితీవ్రత పెరగడంతో ట్యాంక్‌ల్లోని నీళ్లు ముట్టుకుంటే తట్టుకోలేనంత చల్లగా ఉంటున్నాయి. పొద్దున 9 గంటల వరకు కూడా చలి తీవ్రత ఉంటోంది. స్కూల్ సమయానికి ముందే స్నానం చేసి గబాగబా పాఠశాలకు బయలుదేరాల్సి వస్తుంది. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు 8.30కే పాఠశాలల్లో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. దీంతో అందరి కంటే గంట ముందే లేచి రెడీ అవ్వాల్సి వస్తుంది. సాయంత్రం పూట కూడా 6 గంటల వరకు ప్రత్యేక తరగతుల్లో ఉండి వస్తున్నారు. చాలా చోట్ల హాస్టళ్లు పాఠశాలలకు చాలా దూరం ఉండటంతో చలిలోనే నడుచుకుంటూ పోవాల్సి వస్తుంది. స్వెటర్స్, మంకీక్యాప్‌లిచ్చామని చెబుతున్నా విద్యార్థులు మాత్రం అవి లేకుండానే కనిపిస్తున్నారు. కొందరు మాత్రమే ఇంటి నుంచి తెచ్చుకున్న స్వెటర్స్, మంకీక్యాప్స్ వాడుతున్నారు. మరో పక్క అద్దెభవనాలు, సొంత భవనాలైనా పాత వాటికి కిటికీలు, తలుపులు సరిగ్గాలేవు. చాలా చోట్ల ఊడిపోవడంతో చలి వీస్తుందని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. తలుపుల్లేని చోట బస్తాలు, పాత గుడ్డల్ని చాటుగా కట్టుకుని చలి రాకుండా చూస్తున్నారు. సాయంత్రం పూట వరండాలో కూర్చోబెట్టి చదివించడం వల్ల చలికి వణికిపోతున్న పరిస్థితి ఉంది.

సీజనల్ వ్యాధులతో చిక్కులు

ఒక పక్క చలి తీవ్రత, మరో పక్క చన్నీళ్ల స్నానం వల్ల విద్యార్థులు చర్మం పగిలిపోయి పొడిబారిపోతుందని చెబుతున్నారు. పౌష్టికాహార లోపం వల్ల కొందరు విద్యార్థులు వీక్‌గా ఉన్నారు. మరికొందరు అస్తమా వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. చిన్నప్పుడు ఎక్కువ సార్లు న్యూమోనియాతో బాధపడిన విద్యార్థులు చలిని తట్టుకోలేకపోతున్నారు. ముఖ్యంగా ఐదారు తరగతుల్లోపు విద్యార్థులు రెండు మూడు రోజులకోసారి స్నానం చేయాల్సిన పరిస్థితి వస్తుందని సీనియర్ విద్యార్థులు చెబుతున్నారు. పదో తరగతిలోపు విద్యార్థులే కాకుండా కళాశాల హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు సైతం చన్నీళ్లతో ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు ఇటీవల కాస్మోటిక్ చార్జీలు పెరిగినా అవి నెల నెలా అందట్లేదు. అక్టోబర్‌లో ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో ఇవ్వకపోవడంతో విద్యార్థులు కొబ్బరి నూనె, వాజ్‌లైన్ వంటి క్రీమ్‌లను వాడలేకపోతున్నామని చెబుతున్నారు. ఇంటి నుంచే నూనెలు, ఏదైనా క్రిమ్‌లు తెచ్చుకుంటున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వెంటనే మెస్ చార్జీలను హాస్టల్లోని ప్రాథమిక స్థాయి విద్యార్థులకు రూ.5.45 నుంచి రూ.6.19కి పెంచింది. ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.8.17 నుంచి రూ.9.29కి పెంచింది మెస్ చార్జీల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 14న హాస్టళ్లల్లో పండగ వాతావరణం ఉండేలా తల్లిదండ్రులను పిలిచి మటన్, బగారా భోజనం పెట్టాలని సీఎస్ శాంతకుమారి ఆదేశించారు. ఇంత వరకు బాగానే ఉన్నా చన్నీళ్ల స్నానం చేస్తున్న విద్యార్థులకు వేడినీళ్లు అందించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

వేడి నీళ్ల సదుపాయం కల్పించాలి : అశోక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కస్తుర్బా వంటి వాటిల్లో చలికాలం పోయే వరకు వేడి నీళ్ల సదుపాయం కల్పించాలి. సోలార్ హీటర్లను రిపేర్లు చేసి అన్ని నడిచేలా చూడాలి. చెడిపోయిన గ్రీజర్లను కూడా సరి చేయాలి. ఎక్కువ చోట హీటర్లు, గ్రీజర్లు లేని పరిస్థితి. ఉన్న చోట కూడా విద్యార్థుల సంఖ్యకు సరిపడా వేడినీళ్లు అందించే పరిస్థితి లేదు. ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించి అన్ని గురుకులాలు, హాస్టళ్లు, కస్తుర్బాల్లోనూ విద్యార్థుల సంఖ్యను బట్టి వేడినీళ్లను అందించేలా హీటర్లు, గ్రీజర్లు ఏర్పాటు చేయాలి. చలి పెరిగినందున కనీసం గ్యాస్, కట్టెలనైనా అదనంగా సరఫరా చేయాలి.

చట్టం ముందు అందరూ సమానులే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

హీరో అల్లు అర్జున్ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఇందులో నా ప్రమేయం ఏమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పార్లమెంటులో కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం ఆయన కాసేపు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'చట్టం ముందు అందరూ సమానులే. చట్టపరమైన ప్రక్రియ జరుగుతోంది. తొక్కిసలాటలో ఒకరు మృతి చెందిన నేపథ్యంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు' అని చెప్పారు. అయితే మీడియా ప్రతినిధిపై నటుడు మోహన్ బాబు విషయంలో కోర్టు ఉత్తర్వులున్నాయని గుర్తు చేశారు.

మంత్రివర్గ ప్రస్తావనే లేదు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై చర్చేమీ లేదని సీఎం స్పష్టం చేశారు. ఓవైపు సీరియస్‌గా పార్లమెంట్ సమావేశాలు, మరో వైపు అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇలాంటి తరుణంలో మంత్రివర్గ ప్రస్తావన ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఒకవేళ అలాంటిదే ఉంటే, పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం, ముఖ్యనేతలంతా కలిసి అధిష్టానంతో చర్చలు జరపాల్సి ఉంటుందని తెలిపారు. వాళ్ళంతా లేకుండా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై చర్చలు ఎలా జరుగుతాయని అన్నారు.

వైఫల్యం ఎవరిది?

- అల్లు అర్జున్ అరెస్టు పై కేటీఆర్ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఈ నెల 4న జరిగిన తొక్కిసలాట ఘటనలో బాధ్యులెవరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. సినీ నటుడు అల్లు అర్జున్ ను అరెస్టు చేసిన తీరును ఆయన ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. "జాతీయ అవార్డు పొందిన ఒక నటుడిని అరెస్టు చేసిన తీరు పాలకుల అభద్రతా భావానికి నిదర్శనం. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి నా సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. కానీ, ఈ ఘటనలో విఫలమైంది ఎవరు? అల్లు అర్జున్‌ను సాధారణ నేరస్థుడిలా చూడటం సరికాదు. తొక్కిసలాట ఘటనకు ఆయన నేరుగా బాధ్యుడు కాదు. బన్ని అరెస్టు తీరును ఖండిస్తున్నా. తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బాధ్యుడని అరెస్టు చేశారు. ఇదే లాజిక్‌తో రేవంత్‌రెడ్డి కూడా అరెస్టు చేయాలి. హైడ్రా వల్ల ఇద్దరి మరణానికి రేవంత్ కారణమయ్యారు" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. "అభద్రతాభావం కలిగిన నాయకుడు తన చుట్టూ ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ వెన్నుపోటు పొడుస్తూనే ఉంటాడు" అని ఓ కొటేషన్‌ను కేటీఆర్ ఈ పోస్టుతో పంచుకున్నారు.

సమయం ఇవ్వకుండా అరెస్ట్ చేసిన తీరు సరికాదు : కేంద్ర మంత్రి బండి సంజయ్

అల్లు అర్జున్ అరెస్ట్ తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "జాతీయ అవార్డు గ్రహీత నటుడు అల్లు అర్జున్‌కు సమయం ఇవ్వకుండా నేరుగా తన బెడ్‌రూమ్ నుంచి తీసుకెళ్లడం అవమానకరం. భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన వ్యక్తిని అరెస్ట్ చేసిన తీరు సరికాదు. ఇది భారీ జనసందోహాన్ని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రమే నొక్కి చెబుతుంది. సరైన ఏర్పాట్లను నిర్వహించలేకపోవడమే నిజమైన వైఫల్యం" అని పేర్కొన్నారు. గోషామహల్ ఎమ్మెల్యే బీజేపీ నేత రాజాసింగ్ తొక్కిసలాటకు పోలీస్ శాఖ వైఫల్యమే కారణమని విమర్శించారు. అల్లు అర్జున్‌కు గౌరవమివ్వాలే తప్ప నేరస్థునిగా పరిగణించవద్దని ఎక్స్ వేదికగా సూచించారు.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన బంధువుల దాడిలో వ్యక్తి మృతి

- నిజామాబాద్ జిల్లా వీరన్నగుట్టతండాలో ఉద్రిక్తత
- పోలీసు బలగాల మోహరింపు

నవతెలంగాణ-రెంజల్



(ఫైల్)

బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడనే నెపంతో ఓ వ్యక్తిపై స్థానికులు దాడి చేయగా.. సదరు వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం వీరన్నగుట్ట తండాలో జరిగింది. కాగా తండాలో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో పోలీసు బందోబస్తు చేపట్టారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాలోని కిరాణా దుకాణం నడిపిస్తున్న రెడ్యా నాయక్ (50) ఎనిమిది సంవత్సరాల బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించాడని బాలిక కుటుంబీకులు మృతునిపై గురువారం రాత్రి దాడి చేశారు. దాంతో తీవ్ర గాయాలవడంతో అతన్ని 108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం రెడ్యానాయక్ మృతిచెందాడు. దాంతో మృతుని కుటుంబీకులు ఆగ్రహావేశాలతో దాడి చేసినవారి ఇండ్లపై దాడి చేయడానికి ప్రయత్నించగా, పోలీసు బలగాలు అడ్డుకున్నాయి. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో మహిళా పోలీస్ బలగాలను రప్పించారు. ఆగ్రహావేశాలతో మహిళలు వారి ఇండ్లను ధ్వంసం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ట్రైన్ ఐపీఎస్ పీ. కిరణ్ కుమార్ తండాను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భారీ సంఖ్యలో పోలీస్ బలగాలను రప్పించారు. మృతుని కుమారులు వచ్చేంతవరకు స్థానికులు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వీరన్న గుట్ట తండాలో ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, సీఐలు సురేష్ కుమార్, చందర్ రాథోడ్, ఎస్ఐలు ఈ సాయన్న, వంశీకృష్ణారెడ్డి, మచందర్‌రెడ్డి, పి.సాయన్నతో పాటు వందలాదిమంది పోలీసు బలగాలు బందోబస్తు పర్యవేక్షించారు. కాగా మృతుని కుటుంబీకులు ఇన్‌చార్జి సీపీని కలిసి ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

రాజ్యాంగమే రక్షణ కవచం

(మొదటిపేజీ తరువాయి)

చాలా పెద్దమాటలే చెబుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమనే కవచానికి తూట్లు పొడుస్తున్నారని తప్పుపట్టారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు

విధానాల రూపకల్పనకు కులగణన దోహదం

'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్దలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారు. ప్రయివేటీకరణతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోన్నది' అని ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆమె మండిపడ్డారు. గతంలో కులగణన ఎందుకు చేపట్టలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు. కులగణన జరపకుండా కేంద్రం తప్పించుకుంటోందని విమర్శించారు. కులగణన ఇప్పటి అవసరమని, విధానాల రూపకల్పనకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.

'దేశంలో ప్రతి దానికీ బీజేపీ ప్రభుత్వం నెహ్రూ హయాం గురించే మాట్లాడుతోంది. నెహ్రూ హయాంలో అదెందుకు చేయలేదు? ఇదెందుకు చేయలేదని అంటోంది. అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..?' అని ప్రియాంకా గాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా?' అని ప్రశ్నించారు. దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమని బీజేపీ మాట్లాడుతోందని, ఆయన జ్ఞాపకాలను చెరిపివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటం, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను ఎవరూ చెరిపివేయలేరని అన్నారు. గత పదేండ్లలో దేశ ప్రగతి కోసం ఏం చేశారో, ఇప్పుడేం చేస్తున్నారో ప్రస్తుత పాలకులు మాట్లాడాలని తెలిపారు. ఇది సంవిధాన్ అని, సంఘ్ బుక్ కాదని విమర్శించారు.

అదానీ అంశంపై ప్రభుత్వం చర్చించేందుకు భయపడటం వల్లే వ్యూహాత్మకంగా లోక్‌సభను సజావుగా నడవనీయడం లేదని ఆమె విమర్శించారు. 'సంభాల్ బాధిత కుటుంబాలకు చెందిన కొందరు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. వారిలో ఇద్దరు పిల్లలూ ఉన్నారు. ఒకరికి నా కుమారుడి వయస్సు ఉంటుంది. మరొకరికి 17 ఏండ్లు. వాళ్ల తండ్రి ఒక టైలర్. ఆయనకు ఒక డ్రీమ్ ఉంది. తన పిల్లలను బాగా చదివించి ఒకరిని డాక్టర్‌ను, మరొకరిని జీవితంలో స్థిరపడేలా చేయాలని అనుకునేవాడు. కానీ ఆయనను పోలీసులు కాల్చి చంపారు. తాను పెరిగి పెద్దయ్యాక తన తండ్రి కోరిక మేరకు డాక్టర్ అవుతానని 17 ఏండ్ల అద్నాన్ చెప్పాడు. అతని మనసులో అలాంటి ఆశలు, కలలకు అవకాశం కల్పించింది భారత రాజ్యాంగమే" అని ప్రియాంకా గాంధీ అన్నారు.

అదే విధంగా ఉన్నావో ఘటన, నిరుద్యోగం, వాయనాడ్‌లో కొండచరియల బీభత్సం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ప్రియాంక తన చర్చలో ప్రస్తావించారు. తాను ఉన్నావోలో లైంగికదాడి బాధితురాలి ఇంటికి వెళ్లానని, ఆమె తండ్రిని కలిశానని, వారు వ్యవసాయ భూమిని తగులపెట్టారని, సోదరులను కొట్టారని, తమకు న్యాయం జరగాలని బాధిత కుటుంబం వాపోయిందని ఆమె సభ దృష్టికి తీసుకెళ్లారు. భారత రాజ్యాంగం మహిళలకు అధికారం ఇచ్చిందని, కానీ మహిళలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని, తమ హక్కుల కోసం వారు మరో పదేండ్లు వేచిచూడాలా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతులకు భద్రత కల్పించడం లేదని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణానికి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ధనవంతులు ఇంకా ధనవంతులవుతుంటే, పేదవాళ్లు మరింత పేదవాళ్లవుతున్నారని ఆక్షేపించారు.

పరోక్షంగా ప్రధానిని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, ప్రజల్లోకి వెళ్లేందుకు 'కింగ్'కు ధైర్యం సరిపోవడం లేదన్నారు. గత 15 రోజులుగా తాను పార్లమెంటుకు వస్తున్నానని, అనేక అంశాలు సభలో ప్రస్తావించాల్సి ఉన్నప్పటికీ ప్రధాన మంత్రి కేవలం 10 నిమిషాలే సభలో కనిపించారని అన్నారు. చివరగా 'సత్యమేయ జయతే' అంటూ ప్రియాంక తన చర్చను ముగించారు.

రాజ్యాంగం ఏకపార్టీ కృషి కాదు : మంత్రి రాజ్‌నాథ్ సింగ్

రాజ్యాంగం ఏక పార్టీ కృషి కాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఒక పార్టీ రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లైన సందర్భంగా లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చపై ప్రభుత్వం తరపున ఆయన ప్రారంభించారు. 'భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లైన సందర్భంగా ఈ సభకు, దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన అన్ని కోణాలను స్పృశిస్తూ జాతి నిర్మాణానికి రాజ్యాంగం మార్గం ఏర్పరిచిందని చెప్పగలను. దేశ సమున్నత విలువలకు అనుగుణంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాణం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని మా ప్రభుత్వం సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కాస్ విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ స్ఫూర్తితో, భారత రాజ్యాంగంలో రాసిన ధర్మానికి అనుగుణంగా పని చేస్తోంది. ప్రగతిశీల, ఇన్‌క్లూజివ్, ట్రాన్స్‌ఫర్మేటివ్ రాజ్యాంగం మనది. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి కూడా దేశ ప్రధాని కావచ్చు, రాష్ట్రపతి కావచ్చు" అని రాజ్‌నాథ్ తన చర్చలో పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) ఎంపీ సచ్చితానందం ప్రసంగంలో

(మొదటిపేజీ తరువాయి)

మత, జాతి, లింగ వివక్ష లేకుండా ప్రజలందరికీ రాజ్యాంగం సమాన హక్కులు ఇచ్చిందని గుర్తు చేశారు. మైనార్టీలకు, సామాజిక అణచివేతకు గురైన దళిత, ఆదివాసీలకు రాజ్యాంగం హక్కులు కల్పించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ హక్కులపై దాడి జరుగుతోందని పేర్కొన్నారు.

హిందుత్వ సిద్ధాంతంతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని ఆర్ఎస్ఎస్ ఏనాడూ ఆమోదించలేదని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ ఎంఎస్ గోల్వాల్కర్, మరో ఆర్ఎస్ఎస్ నేత, జనసంఘ్ అధ్యక్షుడు దీన్‌దయాల్ ఉపాధ్యాయ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రసంగాలు చేశారని, ఆర్టికల్స్ రాశారని గుర్తు చేశారు. ఆ సిద్ధాంతంతోనే ప్రస్తుతం దేశంలోని మంత్రులు, కీలక పదవుల్లో ఉన్న వారు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో శాస్త్రీయ ఆలోచనను తొలగించాలనే ప్రయత్నం జరుగుతోందని, అందుకే ప్రభుత్వంలో ఉన్నవారు అశాస్త్రీయమైన వ్యాఖ్యలు, చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్రాల గవర్నర్లు సైతం రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనతో ఉన్నారని ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగ సంస్థలు దాడికి గురవుతున్నాయని, న్యాయ వ్యవస్థ, సివిల్ సర్వీస్, ఆర్మ్డ్ ఫోర్స్ వంటి వాటిపై కూడా దాడి జరుగుతోందని విమర్శించారు. దేశ ప్రజల హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రజాస్వామ్యం బతుకుతుందని పేర్కొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి, మత్తు పదార్థాల స్వాధీనం

- చెక్‌పోస్టు వద్ద లారీని పట్టుకున్న డీఆర్ఐ అధికారులు
- పరారైన లారీ డ్రైవర్



నవతెలంగాణ-జహీరాబాద్

ఒడిశా, ఆంధ్రా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు అక్రమంగా గుట్టుచప్పుడు కాకుండా మాదకద్రవ్యాలను తరలిస్తున్న లారీని శుక్రవారం డీఆర్ఐ (డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ) అధికారులు పట్టుకున్నారు. ఒడిశా, ఆంధ్రా సరిహద్దు నుంచి లారీని మహారాష్ట్రలో ఎక్కడికి చేర్చుతారో పట్టుకుందామని అధికారులు వెంబడించారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఆర్టీఏ సరిహద్దున ఉన్న అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్దకు వచ్చిన వెంటనే అధికారులు లారీలను తనిఖీ చేస్తున్న విషయాన్ని లారీ డ్రైవర్ పసిగట్టాడు. వెంటనే లారీ డ్రైవర్ పత్రాలను తీసుకొని కిందికి దిగి అక్కడి నుంచి పరారైనట్టు తెలిసింది. ఈ విషయాన్ని పసిగట్టిన అధికారులు లారీని చిరాకుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్టు తెలిపారు. ఉదయం నుంచి విచారణ జరుగుతున్నా, అధికారులు వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. విచారణ పూర్తయిన అనంతరం వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

మోహన్‌బాబుకు లభించని ఊరట

- ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంచు మోహన్‌బాబు-మంచు మనోజ్ మధ్య వివాదాన్ని కవరేజీ చేసేందుకు వెళ్లిన విలేకరిపై మోహన్‌బాబు దాడి చేశారనే కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. దాడి చేశారంటూ పిర్యాదుదారు ఎం.రంజిత్ కుమార్ కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముందు పెట్టిన కేసును హత్యాయత్నంగా పోలీసులు మార్చారనీ, ఇదొక కుట్రనీ, అరెస్టు చేసే ప్రమాదం ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని మోహన్‌బాబు లాయర్ వాదించారు. టీవీ ఛానల్ మైక్‌తో మోహన్‌బాబు విలేకరిపై దాడి చేశారని పోలీసుల న్యాయవాది చెప్పారు. రెండు వైపులా వాదనల తర్వాత హైకోర్టు, మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అభియోగాలు తీవ్రంగా ఉన్నందున ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. విచారణను ఈ నెల 19కి కి వాయిదా వేసింది.

. 62 ఏండ్ల గఫార్ అలికి ఉరిని యావజ్జీవంగా మార్పు

సంగారెడ్డి జిల్లా బీడీఎల్ పోలీసు స్టేషన్లో 5 ఏండ్ల బాలికపై లైంగికదాడి, హత్య కేసులో 62 ఏండ్ల గఫార్ అలికి కింది కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు యావజ్జీవ శిక్షగా మార్పు చేస్తూ తీర్పు చెప్పింది. అయితే, 30 ఏండ్ల పాటు జైలు జీవితాన్ని గడపాలంది. ఈ 30 ఏండ్ల కాలంలో ముద్దాయిని విడుదల చేయరాదని తేల్చి చెప్పింది. క్షమాభిక్ష రెమిషన్ తదితరాల పేరుతో విడుదల చేయరాదనీ, 30 ఏండ్లు జైల్లోనే గడపాలంది. పదిహేను ఏండ్ల వరకు పెరోల్ ఇవ్వరాదని కూడా తీర్పులో పేర్కొంది. ఎలాంటి పెరోల్‌పై విడుదల చేయరాదని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ జె.అనిల్ కుమార్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.



2023 అక్టోబరు 16న వెలిమల గ్రామంలో ఐదేండ్ల బాలికపై లైంగికదాడి, హత్య కేసులో గఫార్ అలీకి సంగారెడ్డి పోస్కో కేసుల ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు నిందితుడికి ఉరి శిక్ష విధిస్తూ గత సెప్టెంబరులో తీర్పు చెప్పింది. మరణ శిక్ష ధ్రువీకరణ నిమిత్తం సంగారెడ్డి కోర్టు రికార్డులను హైకోర్టుకు పంపింది. దోషి గఫార్ అలీ అప్పీలు దాఖలు చేశారు. దీనిని ద్విసభ్య ధర్మాసనం విచారణ పూర్తి చేసింది. ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం పోలీసులను గఫార్ తీసుకెళ్లిన పత్తి చేను ప్రాంతంలోనే బాలిక మృతదేహం కనిపించడం, పోస్టుమార్టం నివేదికలో కూల్‌డ్రింక్ ఆనవాళ్లు, సీసీటీవీ పుటేజీలో బాలిక నిందితుడితో ఉండటం తదితర ఆధారాలను పరిశీలిస్తే గఫార్ నేరం చేసినట్టు రుజువు అవుతోందని తేల్చింది. అత్యంత అరుదైన కేసుల్లో ఉరిశిక్ష విధించవచ్చనీ, అత్యంత అరుదైన కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో నిర్వచించిందని చెప్పింది. కేసులోని అంశాల ఆధారంగా అరుదైనదనేది ఉంటుందని చెప్పింది. ప్రస్తుత కేసులో దోషి అయిన గఫార్ 62 ఏండ్ల వాడనీ, గతంలో ఎలాంటి నేర చరిత్ర లేకపోవడాన్ని పరిగణనలోకి తీసుకుని యావజ్జీవ శిక్షగా మార్చుతున్నట్టు ప్రకటించింది. ఉద్దేశపూర్వకంగా బాలికను చంపాలని పథకం లేకపోవడం, అత్యాచారం చేశాక హింస ద్వారా బాలిక మరణించిందని డాక్టరు ధ్రువీకరించకపోవడం వంటిని కూడా పరిగణనలోకి తీసుకుని ఉరి శిక్షకు బదులు యావజ్జీవ శిక్షగా మార్చుతున్నట్టు ప్రకటించింది. ఈ విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటున్నామని పేర్కొంది. వీటన్నింటి నేపథ్యంలో కింది కోర్టు విధించిన శిక్షను పాక్షికంగా అనుమతిస్తున్నట్టు చెప్పింది. ఉరి శిక్షను యావజ్జీవ శిక్షగా మార్చుతూ తీర్పు వెలువరించింది. అయితే, అలీకి 30 ఏళ్ల వరకు ఎలాంటి మినహాయింపులతో విడుదల చేయరాదని తేల్చి చెప్పింది. అంతేకాకుండా 15 ఏండ్ల వరకు పెరోల్ కూడా మంజూరు చేయరాదని కూడా షరతు విధించింది. ఈ మేరకు హైకోర్టు తీర్పు వెలువరించింది.

నలుగురు కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు

ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు కోర్టుకు హామీ ఇచ్చిన గడువులోగా చెల్లించకపోవడంతో దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌లో నలుగురు కలెక్టర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, జనగాం కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాలకు నోటీసులు జారీ చేస్తూ పరిహారం చెల్లించాలన్న ఆదేశాల అమలుపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆత్మహత్యలపై దాఖలపై ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా ఆయా జిల్లాల్లో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు చెందిన కుటుంబాల వివరాల పరిశీలన జరుగుతోందనీ, 4 నెలల్లో చెల్లిస్తామంటూ గత ఏడాది నవంబరులో ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చినా ఇప్పటివరకు చెల్లించకపోవడంతో సామాజిక కార్యకర్త కొండలరెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన బెంచ్ విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది వసుధా నాగరాజ్ వాదనలు వినిపిస్తూ పరిహారం చెల్లింపు ప్రక్రియ మొదలైందని, 4 నెలల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని గత ఏడాది నవంబరులో ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఆత్మహత్యలపై దాఖలైన పిల్‌పై విచారణను హైకోర్టు మూసివేసిందన్నారు.

గురుకులాల్లో వసతులపై నివేదికివ్వండి :ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు, హాస్టళ్లలో అసంపూర్తిగా ఉన్న వసతుల కల్పనపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వానికి హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పలు సౌకర్యాలు కల్పించినా ఇంకా మిగిలినవాటిని పూర్తి చేసి వాటి అమలు నివేదికను సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను జనవరి 22కు వాయిదా వేసింది. బాలల హక్కుల రక్షణ జాతీయ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక వసతులు, ఆహారం తదితరాలను అందజేయకపోవడాన్ని సవాలు చేస్తూ కె.అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన పిల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన బెంచ్ విచారించింది. అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ గత ఆదేశాల అమల్లో భాగంగా వసతి సౌకర్యాలను మెరుగుపరచామనీ, దీనికి సంబంధించిన నివేదిక సమర్పించామన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ వసతులకు చెందిన పలు అంశాలపై నివేదికలో ప్రస్తావించలేదన్నారు. తెలంగాణలో తీవ్రమైన చలి ఉందనీ, పిల్లలకు సరైన దుప్పట్లు లేవన్నారు. పరుపులు, బెడ్‌షీట్‌లు, కాటన్ బ్లాంకెట్స్, దోమతెరలు, టవళ్లు, బాత్‌రూంల్లో వాడే సోపు తదితరాలు, మంచినీటి కోసం ఆర్వో ఏర్పాటు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్‌రూంల ఏర్పాటు, నిబంధనల ప్రకారం పౌష్టికాహారం, వసతి గహాలు, గురుకుల పాఠశాలల్లో మానసిక శాస్త్రవేత, కౌన్సెలర్ల ఏర్పాటు చేయలేదని తెలిపారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రభుత్వ నివేదికలో ప్రస్తావించని ఈ అంశాల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీనికి సంబంధించిన నివేదిక సమర్పించడానికి ఈనెల 22వరకు గడువు మంజూరు చేసింది.

అసైన్డ్ భూమిని పట్టాగా మార్చిన తహసీల్దార్లపై ఏసీబీ దాడులు చేపట్టాలి

- ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నవారిని గుర్తించండి : సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్



నవతెలంగాణ-కామారెడ్డి

అసైన్‌మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తహసీల్దార్‌లపై ఏసీబీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆధ్వర్యంలో 'గడపగడపకు సీపీఐ(ఎం)' ప్రచారంలో భాగంగా తమ దృష్టికి చాలా విషయాలు వచ్చాయని, అందులో వివిధ గ్రామాల్లో రాజకీయ నాయకులు, పలుకుబడి గల వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. కుంటలు, చెరువుల భూమిని సైతం కబ్జాలు చేశారన్నారు. ఇలాంటి వారికి వివిధ మండలాల్లోని పలువురు తహసీల్దార్లు అధిక డబ్బులు తీసుకొని అసైన్‌మెంట్ భూములను సైతం పట్టా భూములుగా మార్చినట్టు ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించుకున్నారని, కావున అలాంటి తహసీల్దార్‌లను ఏసీబీ అధికారులు గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేద రైతులు తమ తండ్రుల పేరుపై ఉన్న అసైన్‌మెంట్ భూములను తమ పేరుపై మార్చాలని తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా వారి పేర్లు మార్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి తహసీల్దార్‌లను ప్రభుత్వమే గుర్తించాలని డిమాండ్ చేశారు. బీద రైతు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటిది ఏసీబీ కార్యాలయానికి వెళ్లి వారికి ఫిర్యాదు చేయాలంటే అమాయకులైన రైతులకు తెలియదన్నారు. కామారెడ్డి, ఉమ్మడి మాచారెడ్డి తదితర మండలాల్లో చాలా చోట్ల దేవాలయ, ప్రభుత్వ, కుంటలు, చెరువుల శిఖం భూములను కబ్జాలు చేసిన ఘటనలు ఉన్నాయని తెలిపారు.

కబ్జా భూముల్లో వెంచర్లు చేసిన వారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీరాం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ, అజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డెక్కిన రోటిబండ తండా మహిళలు

- జైల్లో నిర్బంధించిన లగచర్ల రైతులను విడుదల చేయాలని డిమాండ్
- పోలీసులు సర్దిచెప్పడంతో వెనక్కి తగ్గిన మహిళలు

నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో నెలరోజుల నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్న రైతులపై కేసులు ఎత్తివేసి, వారిని విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు లగచర్ల గేటు సమీపంలో శుక్రవారం ధర్నా చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న హీర్యానాయక్‌కు బుధవారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు, మిగతా ఖైదీల కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. హీర్యానాయక్‌కు గుండెపోటు వచ్చిందని తెలియడంతో జైలులో ఉన్న తమ వారికి కూడా ఇలాగే ఏదైనా జరిగితే తమ కుటుంబాలకు దిక్కెవరని ఆవేదన వ్యక్తం చేశారు. జైలులో నిర్బంధించిన అందరినీ భేషరతుగా విడుదల చేయాలని రోటిబండ తాండ మహిళలు రోడ్డుపైకి వచ్చి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మహిళలకు నచ్చజెప్పారు. కొద్ది రోజులు ఆగితే సమస్య సద్దుమణుగుతుందని, అందరికీ న్యాయం జరుగుతుందని, ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేందుకు తమవంతు కృషి చేస్తామని పోలీసులు సర్దిచెప్పడంతో ధర్నా విరమించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ.. కాయాకష్టం చేసుకుని కడుపు నింపుకునే తమపై ప్రభుత్వం కక్ష కట్టి, తమ భర్తలను, కొడుకులను జైల్లో నిర్బంధించి గూడుచెదిరిన పక్షుల వలే చేసిందని వాపోయారు. తాము ఎవరి జోలికి పోలేదని, ఎవరి నుంచి ఏం ఆశించలేదనీ, ఎవరి సహకారం తమకు అవసరం లేదన్నారు. ప్రభుత్వం తమ భూముల జోలికి రాకుండా ఎవరు భూములు ఇస్తారో వారివి తీసుకుని ప్రభుత్వం అనుకున్న విధంగా చేసుకోవాలని తెలిపారు.

మా భర్తలకు ఆరోగ్యం బాగాలేదు

లగచర్ల గ్రామానికి చెందిన తుడుం గోపాల్, నీలి రవిలకు ఆరోగ్యం బాగోలేదని చెప్పినా వినకుండా పోలీసులు తీసుకెళ్లి జైల్లో నిర్బంధించారని ఆయా కుటుంబ సభ్యులు తెలిపారు. నీలి రవికి కిడ్నీల్లో రాళ్ళు ఉన్నాయని, ఎలా ఇబ్బంది పడుతున్నారోనని ఆయన భార్య సువర్ణ బాధ వ్యక్తం చేసింది. ఆయనకు ఒక పాప, ఒక బాబు ఉన్నారని, పిల్లలు నాన్న కోసం ఏడుస్తున్నారనీ కన్నీరు మున్నీరుగా విలపించింది. తుడుం గోపాల్‌కు పది నెలల క్రితం ఆపరేషన్ అయిందని, ఇంకా మందులు వాడేవాడనీ పోలీసులు నిర్దాక్షిణ్యంగా జైల్లో ఉంచారని, ఇంటి దగ్గర పిల్లలను చూసుకోవడం, పొలం పనులు చూసుకోవడం ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. జైలులో నిర్బంధించిన అందరిపై కేసులు తొలగించి, జైలు నుంచి విడుదల చేయాలని లగచర్ల, రోటిబండ తాండ మహిళలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ప్రభుత్వం తమ భూముల జోలికి రావొద్దనీ విజ్ఞప్తి చేస్తున్నారు.

అలహాబాద్ హైకోర్టు జడ్జిపై అభిశంసనకు నోటీసు

న్యూఢిల్లీ :వీహెచ్‌పీ కార్యక్రమంలో విద్వేష ప్రసంగం చేసిన అలహాబాద్ హైకోర్టు జడ్జి శేఖర్ కుమార్ యాదవ్ అభిశంసన కోరుతూ రాజ్యసభ సెక్రెటరీ జనరల్‌కు ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం నోటీసు అందచేశారు. రాజ్యసభకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం ఈ నోటీసు అందచేసింది. మత సామరస్యానికి భంగం కలిగించేవిధంగా, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ జస్టిస్ శేఖర్ యాదవ్ విద్వేష పూరిత ప్రసంగం చేశారని నోటీసులో ఆరోపించారు. స్వతంత్ర ఎంపీ కపిల్ సిబాల్ నేతృత్వంలోని ఈ బృందంలో కాంగ్రెస్‌కు చెందిన వివేక్ తంఖా, దిగ్విజయ్ సింగ్, సీపీఐ(ఎం)కు చెందిన జాన్ బ్రిట్టాస్, ఆర్‌జెడికు చెందిన మనోజ్ కె. ఝా, టీఎంసీకు చెందిన సాకేత్ గోఖలే ఉన్నారు. ఈ నోటీసుపై పార్టీలకు అతీతంగా 55 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేశారు. 21 పేజీల ఈ నోటీసులో ప్రధానంగా జస్టిస్ శేఖర్‌పై మూడు ఆరోపణలు చేశారు. విద్వేష పూరిత ప్రసంగంతో రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం, మత సామరస్యాన్ని దెబ్బతీశారని, మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని, వారిపై పక్షపాతం, వివక్ష ప్రదర్శించారని విమర్శించారు. అలాగే, జ్యూడిషియల్ లైఫ్ విలువల పునరుద్ధరణ 1997 చట్టంను ఉల్లంఘిస్తూ యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన రాజకీయ విషయాలపై బహిరంగంగా చర్చించడం లేదా బహిరంగంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం చేశారని నోటీసులో విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(4), 124(5), ఆర్టికల్ 217(1)(బి), ఆర్టికల్ 218 ప్రకారం 'అణిచితవేత చర్యలకు పాల్పడే ఒక జడ్జిని పదవి నుంచి తొలగించవచ్చు' అని నోటీసులో పేర్కొన్నారు. న్యాయ నైతికత, నిష్పాక్షికత, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడం కోసం ఈ విధంగా చేయవచ్చునని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(ఇ)లో పొందుపర్చిన సామరస్యాన్ని ప్రోత్సహించడం, వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించకుండా ఉండటం అనే ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని నోటీసులో విమర్శించారు. కాబట్టి జస్టిస్ యాదవ్‌ను తొలిగించే ప్రక్రియను ప్రారంభించే ప్రతిపాదనను అంగీకరించాలని రాజ్యసభ ఛైర్మెన్ జగదీప్ ధన్కర్‌ను ఈ నోటీసులో కోరారు. అలాగే జస్టిస్ యాదవ్ ప్రసంగంపై దర్యాప్తు చేయడానికి విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

అర్బన్ పార్క్, ఎకో టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చార్మినార్ సర్కిల్ ప్రియాంక వర్గీస్

నవతెలంగాణ-కొడంగల్



అర్బన్ పార్క్, ఎకో టూరిజం పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చార్మినార్ సర్కిల్ ప్రియాంక వర్గీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలం రిజర్వ్ ఫారెస్ట్, కొత్తూరు సెంట్రల్ నర్సరీ, అప్పాయిపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బొంరాస్‌పేట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం అర్బన్ పార్క్, ఎకో టూరిజం అభివృద్ధికి అనువుగా ఉందన్నారు. అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ అభివృద్ధితోపాటు పక్కనే ఉన్న బొంరాస్‌పేట్ చెరువులో వాటర్ స్పోర్ట్స్ ప్రతిపాదనలు కూడా అవసరమని అధికారులకు సూచించారు. కొత్తూరు సెంట్రల్ నర్సరీని సందర్శించి ఆ నర్సరీలో రాబోయే వర్షాకాలానికి చందనం మొక్కలను పెంచి రైతులకు అందే విధంగా చూడాలని ఆదేశించారు. కొత్తూరు ప్రజలకు ఉపయోగపడే మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీ స్థాయిని మరింతగా పెంచాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను జాగ్రత్తగా సంరక్షించాలని చెప్పారు. రంగురంగుల భోగం విలియా మొక్కలను నాటడం ద్వారా రోడ్డుకు ఇరువైపులా మరింత అందాన్ని చేకూర్చాలని హెచ్ఎండీఏ అధికారులకు సూచించారు. అనంతరం అప్పాయిపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో చేపట్టిన ప్లాంటేషన్‌ను సందర్శించారు. సరైన అటవీ మొక్కలను మంచి ఎత్తులో ఉన్న మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొడంగల్‌లోని కాడ కార్యాలయంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, ఎఫ్ఆర్వో సవిత, అటవీ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. కొడంగల్‌లో అటవీ శాఖ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యామ్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 441 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 110, మైనార్టీ సంక్షేమ శాఖకు 76, రెవెన్యూ శాఖకు 71, విద్యుత్ శాఖకు 57, హెూం శాఖ కు 23, ఇతర శాఖలకు 104 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కొలిక్కిరాని రీజనల్ రింగ్ రోడ్డు పరిహారం

- ఆర్డీవోల సమావేశాల్లో చర్చోపచర్చలు
- బహిరంగ మార్కెట్లో ఎకరాకు రూ.70 లక్షలు
- ప్రభుత్వం పరిహారం రూ.9 లక్షలే

నవతెలంగాణ-గజ్వేల్



రీజనల్ రింగ్ రోడ్డు పరిహారం విషయం ఇంకా కొలిక్కి రావడం లేదు. అధికారులు, రైతుల మధ్యన పరిహారం మంతనాలు పొంతన లేకుండా పోతుంది. బహిరంగ మార్కెట్‌లో భూమి విలువ రూ.కోట్లలో పలుకుతుండగా ప్రభుత్వం రూ.లక్షల్లో ఇస్తామని చెబుతుండటంతో తాము భూములు ఇవ్వలేమని రైతులు అధికారులకు తెగేసి చెప్పినట్టు తెలుస్తోంది. రీజనల్ రింగ్ రోడ్డుకు భూములను తీసుకునేందుకు అధికారులు డీపీఆర్‌ఓను సిద్ధం చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ లోపల రైతులతో కాలా (క్యాంపెటెంట్ అథారిటీ ఫర్ ల్యాండ్ ఆక్విజేషన్) పరిహారంపై చర్చించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆర్డీవోలకు ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల గజ్వేల్ ఆర్డీవో వీవీఎల్ చంద్రకళతో నిర్వాసితులు సమావేశమయ్యారు. ఇదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తం సమావేశాలు నిర్వహిస్తున్నారు. భూమి పోతున్న చోట రిజిస్ట్రేషన్ మార్కెట్ రేట్‌ను బట్టి ప్రభుత్వ నిబంధన ప్రకారమే పరిహారం చెల్లింపు జరుగుతుందని రైతులకు అధికారులు చెబుతున్నప్పటికీ నిర్వాసితులు మాత్రం బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్ పల్లి, సంగాపూర్, లింగరాజు పల్లి గ్రామాల్లో బహిరంగ మార్కెట్లో ఎకరానికి రూ.కోటి పలుకుతుండగా రిజిస్ట్రేషన్ వ్యాల్యు ప్రకారం ఎకరాకు రూ 3.5 లక్షల వరకు ఉందని స్థానికులు అంటున్నారు. మూడింతల పరిహారం ఇస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ రూ.9 లక్షలు దాటే పరిస్థితి లేదు. అదేవిధంగా మర్కుక్ మండలంలో రిజిస్ట్రేషన్ వ్యాల్యువేషన్ ప్రకారం చూస్తే.రూ.12 లక్షల వరకు ఎకరాకు వచ్చే అవకాశం ఉంది.

ఒక్కొక్క చోట ఒక్కో ధర బహిరంగ మార్కెట్లో భూమి ధర పలుకుతుంది. ఇదిలా ఉండగా భూ సర్వే పూర్తిస్థాయిలో కాకపోవడం హద్దులు పెట్టకపోవడంతో మళ్లీ ల్యాండ్ మార్కు మారుతుందా అని రైతులు భావిస్తున్నారు.

మెరుగైన పరిహారం కోసం బీఆర్ఎస్ డిమాండ్

రీజినల్ రింగ్ రోడ్లో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం కోసం బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని, గతంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయంలో భూములు, గ్రామాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆర్అండ్ఆర్ కాలనీలు నిర్మించి పరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం రైతులకు భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్లో ఉన్న ధరలను బట్టి నష్టపరిహారం ఇవ్వాలి. రైతులకు అన్యాయం జరిగితే న్యాయపోరాటం చేసాం.



ఒంటేరు ప్రతాప్ రెడ్డి

2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి

త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి. బహిరంగ మార్కెట్లో ఉన్న ధరపై పరిహారం చెల్లించాలి. లేదా భూమికి భూమి ఇవ్వాలి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు అన్యాయం చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీక్ష చేసిన సంగతి గుర్తు చేశారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం) అండగా ఉంటుంది.



ఎల్లయ్య

సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

బిజినెస్

అమాంతం పడి.. లేచిన మార్కెట్లు

- ఇంట్రాడేలో సెన్సెక్స్ 1100 పాయింట్ల పతనం
- తుదకు 843 పాయింట్ల లాభం



న్యూఢిల్లీ: వారాంతం సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు అమాంతం పడిపోయి.. తుదకు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాలతో మొదలైన బీఎస్ఈ సెన్సెక్స్ ఇంట్రా ట్రేడింగ్‌లో 1129 పాయింట్లు క్షీణించి 81వేల దిగువకు జారింది. పీఎస్‌బీలు, లోహ, ఫైనాన్సియల్, ప్రయివేటు బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. మధ్యాహ్నం తర్వాత సూచీలు అనూహ్యంగా పుంజుకున్నాయి. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ 843 పాయింట్లు పెరిగి 82,133 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 80,083 కనిష్ట స్థాయిని తాకింది. ఈ క్రమంలో కనిష్ఠాల నుంచి దాదాపు 2 వేల పాయింట్లు పుంజుకున్నట్లయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 220 పాయింట్లు పెరిగి 24,768 వద్ద ముగిసింది. ముఖ్యంగా ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభాలకు మద్దతును అందించాయి. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ తప్ప మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి.

మీషో ఆర్డర్లలో 35 శాతం వృద్ధి

హైదరాబాద్ : గతేడాది 2024 ఆర్డర్లలో 35 శాతం వృద్ధిని సాధించినట్టు ఈ-కామర్స్ సంస్థ మీషో తెలిపింది. వినియోగదారుల సంఖ్యలోనూ 25 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ప్రకటించింది. దీంతో మొత్తం ఖాతాదారుల సంఖ్య 17.5 కోట్లకు చేరినట్లు పేర్కొంది. ముఖ్యంగా చిన్న పట్టణాలకు తమ సర్వీసులను విస్తరించడం ద్వారా మెరుగైన వృద్ధిని సాధించినట్లు వెల్లడించింది. బ్యూటీ, పర్సనల్ కేర్, గృహ, కిచెన్ ఉత్పత్తుల విభాగం ఆర్డర్లలో 70 శాతం పెరుగుదల ఉందని తెలిపింది.

మార్కెట్లోకి టయోటా కొత్త కమ్రీ



న్యూఢిల్లీ : ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) తన సెడాన్ మోడల్ కారు కమ్రీ అప్‌డేటెడ్ వర్షన్‌ను మార్కెట్లోకి విడుదల చేసినట్టు తెలిపింది. దీని ప్రారంభ ధరను రూ.48 లక్షలుగా నిర్ణయించింది. భద్రతతో పాటు అదనపు ఫీచర్లు, న్యూ ఇంటీరియర్ లే ఔట్, ఆల్ న్యూ డిజైన్లు ఉన్నాయి. గత మోడల్ కమ్రీ కారు కంటే మైలేజీ ఎక్కువ ఇస్తుందని పేర్కొంది. ప్రీ బుకింగ్స్‌ను తెరిచినట్టు వెల్లడించింది. లీటర్ పెట్రోల్‌తో 25 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని తెలిపింది.

బంధన్ ఎంఎఫ్ కొత్త క్యాంపెయిన్

న్యూఢిల్లీ : బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా 'బడ్తె రహో' నినాదంతో కొత్త క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. వర్తమానంలో ధైర్యంగా జీవించడానికి వ్యక్తులను ప్రోత్సహించేలా తమ ప్రచారం ముందుకు సాగుతుందని బంధన్ ఎంఎఫ్ సీఈఓ విశాల్ కపూర్ పేర్కొన్నారు. ఆర్థిక భద్రత కలలను సాకారం చేసుకోవడానికి, తప్పుల నుంచి గుణపాఠాలను నేర్చుకునేందుకు ఎలా వీలు కల్పిస్తుందో ఈ క్యాంపెయిన్‌లో చూపినట్టు పేర్కొన్నారు. గతేడాది ప్రచారంతో పోల్చితే ఈ ఏడాది మరో ముందడుగు వేశామన్నారు.

ప్రణవ్ గ్రోవార్క్ నిర్మాణం 50 శాతం పూర్తి

- ప్రణీత్ గ్రూప్ వెల్లడి

నవతెలంగాణ- హైదరాబాద్

నగర కేంద్రంగా పని చేస్తోన్న రియాల్టీ సంస్థ ప్రణీత్ గ్రూపు గాగిల్లాపూర్‌లో చేపట్టిన ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ప్రణవ్ గ్రోవ్వార్క్ నిర్మాణం 50 శాతంగా పైగా పూర్తయినట్టు ప్రకటించింది. ప్రాజెక్ట్ నిబద్ధతతో డెలివరీ చేయడానికి కంపెనీ కట్టుబడి ఉందని ప్రణీత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ కామరాజు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విల్లాలు రూ.1.70 కోట్ల నుంచి ప్రారంభమవుతాయన్నారు. 70కి పైగా ఎకరాల్లో విస్తరించి ఉన్న లేక్‌సెంటర్డ్ ప్రత్యేకమైన లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లాస్ ప్రాజెక్ట్ 884 యూనిట్లను కలిగి ఉంటుందన్నారు.

ఎబిక్స్ క్యాష్‌కు రూ.100 కోట్ల ఐటిఐ కాంట్రాక్టు

న్యూఢిల్లీ : ఎరయా లైఫ్‌స్పేస్ అనుబంధ సంస్థ ఎబిక్స్ క్యాష్ భారీ ఆర్డర్‌ను దక్కించుకున్నట్టు ప్రకటించింది. కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఐటీఐ లిమిటెడ్ నుంచి ఐదేండ్ల కాలపరిమితికి గాను రూ.100 కోట్ల ఆర్డర్‌ను పొందినట్టు వెల్లడించింది. ఈ ఒప్పందంలో భాగంగా బెంగళూరులోని ఐటిఐకి చెందిన టైర్-3 డాటా సెంటర్‌ను నిర్వహించడానికి భాగస్వామిగా ఎంపిక చేయబడిందని తెలిపింది. బీమా, ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ ఈ-లెర్నింగ్ పరిశ్రమలలో ఆన్-డిమాండ్ సాఫ్ట్‌వేర్ సేవలను అందించే ఎబిక్స్ క్యాష్ ఈ విభాగం 40కి పైగా డేటా సెంటర్లను నిర్వహిస్తుంది.

గాలి నాణ్యత క్షీణించడం ఆందోళనకరం

ఓపెన్ బర్నింగ్‌కు అడ్డుకట్ట వేయండి | ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దుదాం : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో గాలినాణ్యత క్షీణించడం పట్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఓపెన్ బర్నింగ్‌కు అడ్డుకట్ట వేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్(ఎన్‌సీఏపీ) సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి, సీఈఈ రఘు, జెసీఈఎస్ సత్యనారాయణ, ఎస్ఈఎస్ డి. ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిస్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వ ప్రసాద్, నల్లగొండ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సీడీఎమ్ఏ జాయింట్ డైరెక్టర్ సంధ్య, టీజీఆర్‌టీసీ ఈడీ మునిశేఖర్, అగ్రికల్చర్ జేడీ ఆశ కమారి, టీఎస్ఐఐసీ సీఈ శ్యామ్ సుందర్, హెచ్‌ఎండిఎ సీఈ రవీందర్, పీసీబీ ఈఎస్ జయశ్రీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఫారెస్ట్, ఎన్విరాన్ మెంట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ ఆధ్వర్యంలో అమలవుతున్న నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కార్యాచరణ ప్రణాళికలను పీసీబీ ఎన్‌క్యాప్ నోడల్ ఆఫీసర్ డి. ప్రసాద్ మంత్రికి వివరించారు. దేశవ్యాప్తంగా 131 అత్యంత కాలుష్య నగరాలుండగా..అందులో హైదరాబాద్, నల్లగొండ, సంగారెడ్డి ఉన్నాయని తెలిపారు. పీఎమ్(పర్టిక్యులేట్ మ్యాటర్) 10 ప్రమాణాలను వరుసగా ఐదేండ్ల పాటు మించిపోయినందున



తెలంగాణ నుంచి ఈ నగరాలను కాలుష్య నగరాల జాబితాలో జాబితాలో చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు. పీఎం 10 లెవల్స్‌ను 30-40 శాతానికి తగ్గించేలా, జాతీయ ప్రమాణాల ప్రకారం 60 మైక్రోగ్రామ్/క్యూబిక్ మీటర్ సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కాలుష్య నియంత్రణకు త్రీ లెవల్ కమిటీ పనిచేస్తున్న తీరును వివరించారు. దాంతో పాటు 15వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల మేరకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో స్టేట్ లెవల్ మానిటరింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ కమిటి ఏర్పాటు చేశామని తెలిపారు.

అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ..హైదరాబాద్‌లో వాహనాల సంఖ్య పెరగటం, పరిశ్రమల విస్తరణతో గాలిలోని పర్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం) పెరిగి తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తున్న తీరు పట్ల మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యంత కాలుష్య నగరాలైన హైదరాబాద్, పటాన్ చెరు, నల్లగొండ, సంగారెడ్డిలకు అందుతున్న నిధులు, కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. బొగ్గు ఇంధనంగా వినియోగించే పరిశ్రమల్లో ప్రత్యామ్నాయ ఇంధనంగా గ్యాస్ ను వినియోగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. పలు కార్యక్రమాల ద్వారా వాయునాణ్యతను పెంపొందించేందుకు పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు నిమిత్తం ఆర్టీసీకి రూ. 100 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ సమన్వయంతో వాహనాలు ఫిట్ నెస్‌లపై నిఘా పెట్టాలని సూచించారు. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను క్రమం తప్పకుండా సమర్పించాలని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారాన్ని ఇష్టమొచ్చినట్టు కాలుస్తుండటం వల్ల గాలి నాణ్యత దెబ్బతిని ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చలికాలంలో ఓపెన్ బర్నింగ్ వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్రమవుతుందన్నారు. దీనిపై ప్రజలకు, పరిశ్రమలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఓపెన్ బర్నింగ్‌ను పూర్తిస్థాయిలో నివారించాలని ఆదేశించారు.

రేపటినుంచి గ్రూప్-2 పరీక్షలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన టీజీపీఎస్సీ
- 5.51 లక్షల మంది దరఖాస్తు
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 రాతపరీక్షలు ఆబ్జెక్టివ్ విధానంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షలకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. ఈనెల తొమ్మిది నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా గ్రూప్-2కు దరఖాస్తు చేసిన అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఆదివారం పేపర్-1 పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశమున్నది. ప్రతిరోజూ రెండు విడతల్లో గ్రూప్-2 రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ పేపర్-1, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు హిస్టరీ, పాలిటీ, సొసైటీ పేపర్-2, సోమవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎకానమి, డెవలప్‌మెంట్ పేపర్-3, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం పేపర్-4 రాతపరీక్షలు జరుగుతాయి. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తారు. మొదటి విడత పరీక్షకు ఉదయం 8.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారు. మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుందని వివరించారు.

రెండో విడత పరీక్షకు మధ్యాహ్నం 2.30 వరకే అభ్యర్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చిన వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోరు. మొదటి విడత పరీక్షకు తెచ్చిన హాల్‌టికెట్‌నే తర్వాత జరిగే పరీక్షలకు తీసుకురావాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అభ్యర్థులు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్నును మాత్రమే వినియోగించాలి.

ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును పరీక్షా కేంద్రం చూపిస్తేనే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. పాస్ పోర్టు, పాన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిగణనలోకి తీసుకుంటారు. హాల్‌టికెట్‌లో పొందుపర్చిన నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలి. క్యాలికులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, ట్యాబ్లెట్లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూ టూత్ డివైజెస్, గడియారం, మ్యాథమెటికల్ టేబుళ్లు, లాగ్ పుస్తకాలు, హ్యాండ్ బ్యాగ్‌లు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్ పుస్తకాలు, చార్టులు, జ్యువెలరీ (మంగళసూత్రం, గాజులకు అనుమతి ఉంది) వంటి వస్తువులకు అనుమతి ఉండదు. షూ ధరించిన అభ్యర్థులకు అనుమతి లేదు. చెప్పులు మాత్రమే ధరించాల్సి ఉంటుంది.

నేడు టీఎస్‌పీటీఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్ల సంఘం (టీఎస్‌పీటీఏ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరగనుంది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విద్యారంగం సమస్యలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై చర్చిస్తామని తెలిపారు.

ప్రజలను అవమానించేలా..

- తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు జీవో : ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ తల్లి ఏర్పాటుపై రేవంత్‌రెడ్డి సర్కారు గెజిట్ ఇవ్వడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకుంటామని జీవో ఇస్తేనే అవి పెడతామా అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి విగ్రహాలను బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేశామన్నారు. "ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై జీవో ఇచ్చారు. అధికార పార్టీది తెలంగాణ వాదం కాదు.. కాంగ్రెస్ వాదం.

వారికి పార్టీ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇందిరా గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ కూడా బతుకమ్మ ఆడారు. బీఆర్ఎస్ హయాంలో దాన్ని రాష్ట్ర పండగగా గుర్తించాం. దీనికి సంబంధించి జీవో కూడా జారీ చేశాం. బతుకమ్మను అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారు? జీవో ఇస్తేనే భరతమాత విగ్రహాలు పెట్టుకుంటామా?" అని కవిత ప్రశ్నించారు.

నేడు హాస్టళ్లలో సీఎం, మంత్రుల తనిఖీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు శనివారం గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను వ్యక్తిగతంగా సందర్శించనున్నారు విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేసి పరిస్థితులను అంచనా వేయనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచుతూ ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలల్లో రూ. 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించింది. వసతి గృహాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు సీనియర్ ఐఏఎస్ ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా సర్కారు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హాస్టళ్లలో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతో పాటు మెరుగైన విద్యా బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర సీఎం ఆదేశాలతో నేడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం అన్ని గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా సమీక్షించనుంది.

సీఎం, మంత్రుల పర్యటన వివరాలు

సీఎం రేవంత్‌రెడ్డి రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల్లోని ఏదో ఒక సంక్షేమ హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లాలోని ఎంజేపీ బీసీ డబ్ల్యూఆర్ జేసీ (బాలికలు) మధిర పాఠశాల బోనకల్‌లో తనిఖీలు నిర్వహించనున్నారు. మంత్రి దామోదర రాజ నరసింహ భూపాలపల్లి జిల్లాలోని ఎంజేపీబీసీడబ్ల్యూఆర్ (బాలికలు), మైలారం, ఘన్‌పూర్‌లో తనిఖీలు నిర్వహిస్తారు.

డి.శ్రీధర్‌బాబు, భూపాలపల్లి జిల్లాలోని ఎంజేపీబీసీడబ్ల్యూఆర్ (బాలికలు), మైలారం గ్రామం, ఘన్‌పూర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లాలోని టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ (బాలికలు), మాదిరిపురం, తిరుమలాయపాలెం,

పొన్నం ప్రభాకర్ టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ(బాలుర),షేక్‌పేట, హైదరాబాద్

కొండా సురేఖ టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ(బాలురు), హత్నూర్, సంగారెడ్డి,

డి అనసూయ సీతక్క, ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు), నేరడిగొండ, ఆదిలాబాద్ తుమ్మల నాగేశ్వరరావు, ఏకలవ్య మోడల్ ఆర్ఐ,టీబ్ల్యూడీ గండుగులపల్లి, దమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం

జూపల్లి కష్ణారావు, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ(బాలికలు), కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌లో తనిఖీలు నిర్వహించనున్నారు.

ప్రభుత్వాస్పత్రులన్ని నెల రోజుల్లో నమోదు చేసుకోవాలి

- డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ కింద రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రులన్ని నెల రోజుల్లో నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్యారోగ్య అధికారులు, జిల్లాస్థాయి ఇతర అధికారులతో ఆయన వర్చువల్ పద్ధతిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది నవంబర్ నాటికి రాష్ట్రంలో రిజిస్టర్ అయిన ప్రయివేటు హెల్త్‌కేర్ సౌకర్యాలు 17,295కు పెరిగాయని తెలిపారు. సిబ్బంది, రోగుల సంరక్షణకు అగ్ని నిరోధక ప్రమాణాలపై శ్రద్ధ చూపించాలని సూచించారు. జిల్లాస్థాయి క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ విభాగాలతో కలిసి తరచూ క్షేత్రస్థాయి సర్వేలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో మందులు అందుబాటులో ఉంచడం, నిల్వల నిర్వహణను మెరుగ్గా ఉండేలా చూడాలని ఫార్మసీ సూపర్ వైజర్లను ఆదేసించారు. ఈ విషయంలో లోటు రాకుండా టీజీఎంఎస్ఐడీసీతో సమన్వయం చేసుకుని సరఫరా కావాల్సిన మందుల అవసరాలను గుర్తించాలని వైద్యాధికారులను కోరారు.

323 ఏఎన్‌ఎం పోస్టుల పెంపు

- వెయిటేజీ 30 మార్కులు కొనసాగింపు
- రిటైర్ మెంట్ బెనిఫిట్స్‌పై సీఎంతో చర్చిస్తా
- 29న పరీక్ష యథాతథం : ఏఎన్‌ఎంలతో మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏఎన్‌ఎంల పోస్టుల భర్తీలో అదనంగా 323 పోస్టులను చేరుస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తనను కలిసిన ఏఎన్‌ఎంలతో ఆయన సమావేశమయ్యారు. వెయిటేజీ 30 మార్కులను కొనసాగిస్తున్నట్టు చెప్పారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ విషయంపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 29న ఏఎన్‌ఎం పోస్టుల భర్తీకి పరీక్షను యథావిధిగా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఆ పరీక్షల్లో రెగ్యులర్ ఉద్యోగం రాని కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను చివరి వరకూ కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు మంత్రిని కోరారు. ఉద్యోగాల రెగ్యులరైజేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి బదులిచ్చారు. పరీక్ష ద్వారా రెగ్యులర్ ఉద్యోగులు వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను ఉద్యోగం నుంచి తీసేయబోమని భరోసానిచ్చారు. ఏఎన్‌ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అట్టడుగు వర్గాలకోసం పలు పథకాలు

కేంద్ర మంత్రి రామదాస్ అథవాలే



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలోని అట్టడుగు వర్గాల వారికి సామాజిక న్యాయం జరగాలనీ,వారి కోసం తమ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత శాఖ సహాయ మంత్రి రామదాస్ అథవాలే అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన 'సామాజిక న్యాయం సాధికారిత పథకాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు, వెనుకబడిన, వృద్ధులు, ఇతర తరగతుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు వారికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అవి వారి అభివృద్ధికి దోహద పడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ తరగతుల అభివృద్ధికి తోడ్పడే విధంగా పథకాలను రూపొందించారనీ, వాటి అమలు తీరుపై సమీక్షించామన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని తరగతుల పౌరులకు సామాజిక న్యాయం, సమానత్వం, గౌరవం దక్కేలాగా కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరంకుశత్వానికి నిదర్శనం

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లగచర్లలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఉద్యమించిన గిరిజనులు,దళితులు,పేద రైతులపై అక్రమ కేసులు బనాయించి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఖైదీలుగా చేసి చిత్రహింసలకు గురిచేయడం వల్లే హీర్యానాయక్ అనే గిరిజన రైతుకు గుండెపోటు వచ్చిందని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్)రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

కరుడుగట్టిన ఖైదీలకు వేసినట్టు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలిపారు. కింది స్థాయి అధికారులే రైతుకు బేడీలు వేశారనీ, ఈ ఘటనతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదనే సాకుచూపి తప్పించుకో జూస్తున్నారని విమర్శించారు. సీఎంకు తెలియకుండా తన సొంత నియోజకవర్గ రైతులపై కింది స్థాయి పోలీసులు ఇంతటి సాహసానికి ఎలా పూనుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే ఉంటుందని సంకేతమిచ్చే ఉద్దేశం తోనే గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేశారని పేర్కొన్నారు.

దోస్త్‌ను కొనసాగించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్‌ను కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వ కాలేజీల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ గోపి, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎనిమిదేండ్లుగా డిగ్రీ ప్రవేశాలు దోస్త్ ద్వారా సక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆ విధానాన్ని రద్దు చేయాలనుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు.

ఫైనల్లో ముంబయి

సయ్యద్ ముస్తాక్ అలీ టీ20



బెంగళూర్ : అజింక్య రహానె (98, 56 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) చెలరేగాడు. శ్రేయస్ అయ్యర్ (46, 30 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) తోడుగా రెచ్చిపోయిన రహానె.. బరోడాపై ముంబయికి ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందించాడు. 159 పరుగుల లక్ష్యాన్ని ముంబయి 17.2 ఓవర్లలోనే 164/4తో ఛేదించింది. ఓపెనర్ పృథ్వీ షా (8) వైఫల్యం కొనసాగింది. సూర్యకుమార్ యాదవ్ (1) విఫలమయ్యాడు. 6 వికెట్ల తేడాతో గెలుపొందిన ముంబయి సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో ఫైనల్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన బరోడా 20 ఓవర్లలో 158/7 పరుగులు చేసింది. శివాలిక్ శర్మ (36), కృనాల్ పాండ్య (30), రావత్ (30) రాణించగా.. హార్దిక్ పాండ్య (5) విఫలం అయ్యాడు. అజింక్య రహానె 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

గాయత్రి ,ట్రెసాలకు నిరాశ

బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్



హాంగ్జౌ (చైనా) : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్ పుల్లెల గాయత్రి గోపీచంద్, ట్రెసా జాలీ జంటకు నిరాశ ఎదురైంది. ఏడాది చివర్లో జరిగే బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో టాప్-8 షట్లర్లు మాత్రమే పోటీపడతారు. మహిళల డబుల్స్ గ్రూప్-ఏ లో గాయత్రి, ట్రెసా జోడీ మూడు మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించింది. శుక్రవారం జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో గాయత్రి, ట్రెసాలు 17-21, 13-21తో ఓటమి చెందారు. 49 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ట్రెసా, గాయత్రి జోడీ అంచనాలను అందుకోలేదు. వరుసగా రెండు గేముల్లోనూ నిరాశపరిచారు. గ్రూప్-ఏ నుంచి చైనా, జపాన్ జోడీలు నాకౌట్‌కు అర్హత సాధించాయి. గాయత్రి, ట్రెసాతో పాటు మలేషియా అమ్మాయిలు ఇంటిముఖం పట్టారు.

పీఆర్ శాఖకు రూ.10.30 కోట్లు మంజూరు

- ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో కార్యాలయ భవనాల నిర్మాణం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు రూ. 10.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణానికి ఈ నిధులను వినియోగించనున్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పీఆర్ శాఖ ఎస్ఈ ఆఫీసుతోపాటు గోవిందరావుపేట, వెంకటాపురం సబ్ డివిజన్ ఆఫీసులు నిర్మించనున్నారు. మహబూబాబాద్ జిల్లాలో రెండు మండల పరిషత్ కార్యాలయాలతోపాటు ములుగు జిల్లాలోని ములుగు, కన్నాయిగూడెం, వేలేరు మండల కార్యాలయాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈమేరకు ప్రభుత్వ కార్యదర్శి డీఎస్ లోకేష్‌కుమార్ శుక్రవారం జీవో నెంబరు 794ను జారీ చేసింది

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com

నేడు జాతీయ లోక్ అదాలత్

ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్



నవతెలంగాణ-హయత్‌నగర్

రాజీ మార్గమే-రాజ మార్గం అని.. అందుకే నేడు(శనివారం) జాతీయ మెగా లోక్ అదాలత్‌ను హయత్ నగర్ కోర్టులో నిర్వహించనున్నట్టు హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ హయత్ నగర్, వనస్థలిపురం, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలలోఉన్న వివిధ కేసుల్లో కక్షీ దారులుగా ఉన్న వ్యక్తులు రాజీ కాదలచిన కేసుల్లో రాజీకి సదవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి : శేఖర్ యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు డిసెంబరు 16, 17వ తేదీలలో నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని బాలాపూర్ మండల సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ వీ.శేఖర్ యాదవ్ కోరారు. వీ.శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కృష్ణయ్యకు శుక్రవారం కే.యాదగిరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం, గుడ్ల బిల్లు విడుదల చేయాలని అన్నారు. ఉద్యోగ భద్రత ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటికే సంవత్సరమైందన్నారు. అందుకే మధ్యాహ్న భోజన కార్మికుల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండు రోజుల సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ

కరెంట్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలి



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ 7వ వార్డులో ఉన్న జె.ఎస్.ఎస్.యు.ఆర్.ఎమ్ కాలనీ ఫేస్-1 లో వందల సంఖ్యలో నివసిస్తున్న కుటుంబాలకు కరెంట్ సౌకర్యం లేదు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఆ కాలనీలో సర్వే నిర్వహించి.. ప్రతి ఇంటికీ కరెంటు మీటర్ ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రాగన్నగూడలో గల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. తర్వాత ఏడీ శ్రీనివాస్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడీ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. వారి బృందాన్ని కాలనీకి పంపించి సర్వే నిర్వహించి.. అర్హత ఉన్న ప్రతి ఇంటికీ విద్యుత్ కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి. కిషన్, మున్సిపల్ నాయకులు యం.సత్యనారాయణ, జె.ఆశీర్వాదం, పల్లె కృష్ణ, ఎన్.యాదగిరి, డి.శివ ప్రసాద్, కాశీం, నర్సింహ, రవి కుమార్, రవి నాయక్, దేశ్యా నాయక్ పాల్గొన్నారు.

బస్సులో 3 తులాల బంగారు గొలుసు చోరీ

నవతెలంగాణ-హయత్‌నగర్

బస్సులో ఓ మహిళకు చెందిన 3 తులాల బంగారు గొలుసు అపహరణకు గురైంది. ఎల్బీనగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డులోని మల్లికార్జున నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కొత్తపల్లి వసమతి. ఈ నెల 12న ఉప్పల్ నుండి సాగర్ రింగ్ రోడ్డుకు ఆర్టీసీ బస్సులో బయలు దేరి ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు వద్ద దిగింది. ఆ తర్వాత ఇంటికి వెళ్లి ఆమె బ్యాగులో ఉన్న 3తులాల బంగారం, 15వేల రూపాయల నగదు అపహరణ గురైందని గుర్తించింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఉన్నత విద్య,

ఉద్యోగ అవకాశాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-హయత్‌నగర్

డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ (టిఎస్‌కేసి) కెరీర్ గైడెన్స్, ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హయత్ నగర్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్య గైడెన్స్ కోసం ఐఏసిఈ ఇంటర్నేషనల్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు మాట్లాడుతూ.. ఐఏసీఈ అకాడమీ నుంచి ముఖ్య వక్తగా మహిత హాజరై విద్యార్థులకు భవిష్యత్‌లో ఉద్యోగ సమాచారం కోసం, కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్‌ను ఏ విధంగా ప్రిపేర్ కావాలి అనేటువంటి అంశాలపైన అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను ఏ విధంగా సాధించుకోవాలో, ఇందులో భాగంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగానికి సంబంధించినటువంటి ప్రిపరేషన్ ప్రజెంటేషన్, ఇంటర్వ్యూ సంబంధించిన టువంటి వివిధ రకాల నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకునేటువంటిపైన వివరించినట్టు తెలిపారు. డాక్టర్. మక్ల, తెలంగాణ స్కిల్ నాలెడ్జి సెంటర్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అకాడమిక్స్ పర్ఫామెన్స్‌తో పాటు కాంక్రీట్ ఎగ్జామినేషన్‌లో కూడా రాణించి భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలను పొందడానికి సరైనటువంటి నైపుణ్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఇలాంటి అవకాశాలను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొని తమ యొక్క భవిష్యత్‌కు సంబంధించి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉద్యోగం కోసం ప్రిపేర్ కావలసినటువంటి వివిధ అంశాలను చాలా చక్కగా వివరించి.. గవర్నమెంట్ ప్రైవేట్ సెక్టార్లను ఏ విధమైనటువంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి, వాటిని ఏ విధంగా ప్రిపేర్ కావాలి అనేటువంటి అంశం పైన చక్కగా వివరించారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి చెందించుకోవడం, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను వినియోగించుకొని. .కాంపిటేటివ్, ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్‌లలో విజయం సాధించవచ్చు అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాలకు సంబంధించిన పుస్తకాలను ఇంటర్నేషనల్ అకాడమీ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ నర్సింహ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీషు విద్యా సాగర్, కెరీర్ గైడెన్స్ ఇంచార్జి డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్, కృష్ణమోహన్, నక్క నరసింహ, యాదగిరి రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప గుడి దొంగతనం కేసులో పాత నేరస్తుడు అరెస్ట్

నవతెలంగాణ-హయత్‌నగర్

అయ్యప్ప గుడిలో దొంగతనానికి యత్నించిన నిందితుడిని ఎల్బీనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌లో నివాసం ఉంటున్న శ్రీరామ్ నర్సింహ చారి.. ఈ నెల 9న మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న అయ్యప్ప గుడిలో దొంగతనానికి ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

సిమెంట్ స్తంభాలు వేయాలని వినతి



నవతెలంగాణ - చంపాపేట్

రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో ఇనుప స్తంభాలను మార్చి, వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను వేయాలని స్థానిక నాయకులు కోరారు. ఈ మేరకు ఈ విషయంపై ఫలక్‌నూమా ఏడీ రాజును శుక్రవారం స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి.. వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రవీంద్ర నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ... ఇనుప స్తంభాల వలన రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్తంభాలు వంగి ఉండటం వలన అవి ఎప్పుడు పడతాయో అని భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. అందుకే వెంటనే ఇనుప స్తంభాలను మార్చి సిమెంట్ స్తంభాలు వేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయక్ నగర్ నాయకులు కిషన్, రామ్ కుమార్, రాజేష్, నరేందర్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి

నవతెలంగాణ - చంపాపేట్

నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరీపై ఉందని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మి ఆలయం గోశాల ఫుట్ పాత్‌పై నాటిన మొక్కలకు అధికారులతో కలిసి శుక్రవారం నీరు పోసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. చెట్లతోనే మానవ మనుగడ అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సంస్థ డీడీ అమ్మిన బేగం, మేనేజర్ యమునా, హెచ్ ఏ సుష్మ, భూలక్ష్మి మాత ఆలయం గోశాల కమిటీ సభ్యులు అరవింద్, మోహన్ రెడ్డి, జగన్, రేఖ, లక్ష్మీ, రాజారామ్, రఘు కార్తీక్, సందీప్ సాగర్, రాజు, డి. మధు, రవి, మధు పాల్గొన్నారు.

మెడికవర్డ్ ఫామిలీ కార్డు ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరిప్రసాద్ మెడికవర్ హాస్పిటల్స్ వారి మెడికవర్డ్ ఫామిలీ కార్డును శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ "ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ప్రాథమిక హక్కు. ఈ కుటుంబ కార్డు వంటివి నాణ్యమైన ఆరోగ్యాన్ని సామాన్యులకు మరింత చేరువ అవ్వడానికి ఎంతో ఉపయోగపడతాయి. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణను, ఆరోగ్యకరమైన సమాజాన్ని



నిర్మించే దిశగా ఈ ఫామిలీ కార్డు ఒక ముందడుగు" అన్నారు. సెంటర్ హెడ్ డాక్టర్ అభిలాష్ ముసునూరి మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ - ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డుతో తమ రోగులతో బంధాన్ని బలోపేతం చేయడానికి, మేం సేవ చేసే ప్రతి కుటుంబానికీ అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో, అనుభవజ్ఞులైన డాక్టర్స్ సరసమైన ధరలతో ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి తమ మార్గం అన్నారు. డాక్టర్ పి.ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ మెడికవర్డ్ కార్డుతో ఎక్కడ ఉన్నా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఈ కార్డు ద్వారా వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

గంజాయి మత్తులో

తండ్రిని చంపిన కొడుకుకు జీవిత ఖైదు



నవతెలంగాణ-హయత్ నగర్

గంజాయి మత్తులో తండ్రిని చంపిన కొడుకుకు జీవిత ఖైదు పడింది. వివరాల్లోకి వెళ్తే..ఆరంజ్ అవెన్యూ కాలనీ, తుర్కయాంజల్‌కు చెందిన నిందితుడు తిరుపతి అనురాగ్..గంజాయికి బానిసయ్యాడు. అది తెలిసిన తన తండ్రి అనురాగ్‌ను మందలించాడు. ఇంకా అనురాగ్‌ను సరైన దారిలో పెట్టాలని ప్రయత్నించాడు. ఈ క్రమంలో గంజాయి, మత్తు పదార్థాలకు బానిసైన అనురాగ్ కన్న తండ్రి మీద ద్వేషం పెంచుకొని పెట్రోలు పోసి తగలబెట్టి..తన తండ్రి మరణానికి కారణమయ్యాడు. రాచకొండ పోలీస్ పోలీస్ కమిషనరేట్‌లోని ఆడిబట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసులో భాగంగా రంగారెడ్డి జిల్లా కోర్ట్ నిందితుడు తిరుపతి అనురాగ్‌ను శుక్రవారం దోషిగా నిర్ధారించింది. అతనికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శోభారాణి వెల్లడించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను

పర్మినెంట్ చేయాలి

అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రంగారెడ్డి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, మినిమం స్కేల్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ఉద్యోగులకు మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు 20 వేలకు పైగా పనిచేస్తున్నారని అన్నారు. వారికి జీతాలు, అన్ని ఖర్చులకు గాను కేంద్రం నుండి 60 శాతం నిధులు ప్రతి ఏటా విడుదల అవుతున్నాయని, కానీ రాష్ట్ర వాటా 40 శాతం నిధులు ఇవ్వకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొస్తుందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ ఎన్నో నిరసన కార్యక్రమాలతో రోడ్డు ఎక్కారని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాదైనా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులకు అండగా ఉంటానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, శివకుమార్ గౌడ్, బోధ యాదగిరిరెడ్డి, జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కాశీ రావు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ, శ్రీలత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల

సమస్యలు వెంటనే పరిష్కరించాలి



- 4వ రోజు కొనసాగిన ఉద్యోగుల నిరవధిక సమ్మె
- దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన టీఎస్‌యూటీఎఫ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా అధ్యక్షులు రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్, జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్, సురేష్ జిల్లా డీఈవో ఆఫీస్ ప్రాంగణంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిదేండ్లుగా టీఎస్‌యూటీఎఫ్ నేతృత్వంలో కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బంది సంఘటితంగా పోరాటాలు చేసి 12 నెలల వేతనం, వీక్లీ ఆఫ్, వేతనాల పెంపు, 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు, ఎస్సెస్సీ ఫలితాలతో సంబంధం లేకుండా రెన్యువల్ సాధించుకున్నామని గుర్తుచేశారు. కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం(బేసిక్ పే) ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని తదితర ప్రధాన డిమాండ్ల సాధనకు ప్రస్తుతం దశలవారీగా పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

రెడ్‌మీ నోట్-14 సిరీస్ ఫోన్ లాంచ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెల్‌బే సంస్థ శుక్రవారం తమ గచ్చిబౌలి షో రూమ్ లో షావోమీ వారి సరికొత్త 5జీ హ్యాండ్సెట్ రెడ్‌మీ నోట్-14 సిరీస్‌ను టాలీవుడ్ సింగర్ మంగ్లీ చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సింగర్ మంగ్లీ మాట్లాడుతూ.. సెల్‌బే వారి షోరూమ్‌లో రెడ్‌మీ నోట్-14 సిరీస్‌ను లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉత్తమమైన ప్రాడక్ట్స్, సర్వీసెస్ అందిస్తున్న సెల్‌బే మేనేజ్‌మెంట్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

సెల్‌బే ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ సోమా నాగరాజు మాట్లాడుతూ తమ సంస్థ సెల్‌బే ఎల్లప్పుడూ తమ కస్టమర్స్‌కు సరికొత్త ప్రొడక్ట్స్ అందిస్తుందనీ, అందులో భాగంగా రెడ్‌మీ నోట్-14 సిరీస్ లాంచ్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిస్టర్ సయ్యద్ అన్వర్, జోనల్ హెడ్, షావోమీ ఇండియా, కొండా విజయ్ కుమార్ (సెక్రెటరీ నేషనల్ ఒలింపిక్స్ - హాకీ) లకు కృతజ్ఞతలు తెలిపారు. సుహాస్ నల్లచెరు, డైరెక్టర్ స్ట్రాటజీ అండ్ ప్లానింగ్, సెల్‌బే మాట్లాడుతూ, రెడ్‌మీ నోట్-14 సిరీస్ ఈ ఫోన్‌కి కెమెరా 50 ఎంపీ కెమెరా, టెలిఫోటో ఉంటాయని చెప్పారు. ఈ ఫోన్ 6200 ఎంఏహెచ్ ఎలక్ట్రోలైట్ బ్యాటరీ కలిగి, రెడ్‌మీ నోట్-14 ప్రారంభ ధర కేవలం రూ. 18,999 ఉంటుందని తెలిపారు. ఫైనాన్స్ ఆప్షన్స్ కూడా ఉన్నాయని చెప్పారు. సుదీప్ నల్లచెరు, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ సెల్‌బే మాట్లాడుతూ నిరంతరం మారుతున్న కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీలను మలుచుకుంటూ వారికీ సరికొత్త షాపింగ్ అనుభూతిని అందిస్తున్నామన్నారు. రెడ్‌మీ నోట్-14 సిరీస్ హ్యాండ్‌సెట్లు తమ అన్ని సెల్‌బే స్టోర్‌లలో నేటి నుంచి లభిస్తుందనీ, ఈ సరికొత్త ఫోన్ క్వాడ్ కర్వ్ ఆమోల్డ్ డిస్‌ప్లే అండ్ ఐపీ 68 వాటర్ రెసిస్టెన్స్ ఉన్నాయని చెప్పారు, తమ వినియోగదారులందరు దగ్గరలోని సెల్‌బే స్టోర్‌కు విచ్చేసి ఈ హ్యాండ్సెట్ ను కొనుక్కోవాలనీ, అద్భుతమైన ఆఫర్లు సొంతం చేసుకోవాలని కోరారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం



నార్త్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి. శంకర్ రాజు

నవతెలంగాణ - చంపాపేట్

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని, రోడ్డు ప్రమాదాల నివారణ అందరీ బాధ్యత అని నార్త్ జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి. శంకర్ రాజు అన్నారు. శుక్రవారం పంజాగుట్ట డివిజన్ పరిధిలోని టైగర్ కాపిటల్ ఉద్యోగస్తులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. టైగర్ కేపిటల్ ఎంప్లాయిస్‌కు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే చట్టరీత్యా నేరం అని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరీ బాధ్యత అని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదే విధంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టైగర్ కేపిటల్ ఇంచార్జి సతీష్, 100 మంది టైగర్ కేపిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాచారం ఈఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ గీత



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారం ఈఎస్ఐ ఆస్పత్రి సూపరిండెంటెండ్‌గా డాక్టర్ గీత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రెండేండ్లుగా ఆస్పత్రి సూపరిండెంటెండ్‌గా పనిచేసిన డాక్టర్ కమల ఈఎస్ఐ ఆస్పత్రిలోనే విధులు నిర్వహించనున్నారు. పలువురు డాక్టర్లు, అన్ని విభాగాల సిబ్బంది సూపరిండెంటెండ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సేవాదళ్ కార్యదర్శిగా ఫసీయుద్దీన్



నవతెలంగాణ - చర్లపల్లి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నాచారం బాబానగర్‌కు చెందిన ఎండీ ఫసీయుద్దీను నియమిస్తూ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ శుక్రవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఫసియుద్దీన్ మాట్లాడుతూ.. సేవాదళ్ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో కార్యదర్శిగా నియమించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు జాతీయ లోక్ ఆదాలత్

నవతెలంగాణ-కాప్రా

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఢిల్లీ, తెలంగాణ, హైదరాబాద్ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ ఆదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ చైర్మెన్ ప్రధాన న్యాయ మూర్తి వి. బాల భాస్కర్‌రావు కోరారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డైరెక్టర్, సెక్రటరీ డి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజీమార్గమే రాజ్యమార్గని అన్నారు. జిల్లాలోని అన్ని కోర్టు భవన సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 14 తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పట్టుదలకు పోకుండా రాజీ మార్గంలో తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో ముఖ్యంగా సివిల్ కేసులతో పాటు రాజీ పడదగిన క్రిమినల్, వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, భూ వివాదాలు వంటి కేసులు పరిష్కరించుకోవచ్చునని పిలుపునిచ్చారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమన్యాయంతో పాటు సత్వర న్యాయాన్ని పొందటమే కాకుండా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు.

వ్యాపార రంగంలో రాణించాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ప్రతి ఒక్కరూ స్వయం కృషితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని కినారా గ్రాండ్‌లో జరిగిన EIMED Life Sciences Pvt Ltd 6వ వార్షికోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభివృద్ధి చెందాలంటే వ్యాపారంతోనే సాధ్యమైతుందన్నారు.ఈ కార్యక్రమంలో బాబ్జీరెడ్డి, మల్లారెడ్డి బీఆర్ఎస్ నాయకులు, బైరి నవీన్ గౌడ్, డివిజన్ మాజీ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని ఎడిఫై స్కూల్ ఆఫీస్ ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా



- ఎల్లంపేటలోని ఓ పరిశ్రమలో స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని విమర్శ
- స్కూల్ ఆఫీస్‌ను సీజ్ చేసిన ఎంఈవో ఆఫీస్ సిబ్బంది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడ్చల్

ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న ఎడిఫై స్కూల్ యజమాన్యం తీరుపై ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ విజయా నగర్ వెంచర్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన ఎడిఫై స్కూల్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎంఈవో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్ స్కూల్ ఆఫీస్ వద్దకు వచ్చి ప్రచార ఫ్లెక్సీలను తొలగించి కరపత్రాలను స్వాధీనం చేసుకొని ఆఫీసును సీజ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ..ఎడిఫై స్కూల్‌కు భవనం లేకుండానే అడ్మిషన్లు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. కంపెనీ బిల్డింగ్‌లో స్కూల్ ఎలా నిర్వహిస్తారని అన్నారు. విద్యాశాఖ అధికారుల కనుసన్నాల్లోనే అడ్మిషన్లు తీసుకుంటున్న చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. స్కూల్ భవనం లేకపోయినా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఎడిఫై పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. బూటకపు మాటలు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఎడిఫై స్కూల్ పై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కిరణ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత



మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం పురపాలక సంఘం పరిధిలో సెరినిటీ స్కూల్ గ్రౌండ్‌లో సీఎం కప్ 2024 విజేతలకు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలలో ముందుండాలన్నారు. గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు. పోటీలలో ఓడిపోయామని ఎవరూ బాధపడకుండా మళ్లీ గెలుపు వైపు పరుగెత్తాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, 15వ వార్డ్ కౌన్సిలర్ ఎం.వెంకట్ రెడ్డి, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వివిధ స్కూల్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, విజేతలు పాల్గొన్నారు.

సాయి బృందావనం కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని సాయి బృందావనం కాలనీలో కొత్త బోర్‌వెల్, నడక మార్గం, పచ్చదనం అభివృద్ధి పెంపొందించేందుకు రూ.6.5 లక్షలు కేటాయించినట్టు కార్పొరేటర్ రాజ్‌జితేందర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం కాలనీలో పలువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యుబీడీ అధికారులు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జోగిరాజ్, యెల్లారెడ్డి, శ్రీనాథ్, రాఘవ శర్మ, రాజారెడ్డి, రాజేందర్ రెడ్డి, రాఘునాథి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీ సైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నర్సింగ్, రాజేందర్, నవీన్, సుదర్శన్, కొండల్ రెడ్డి, కొండయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లాలో సృజనాత్మక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో సృజనాత్మక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మాత్రమే, జిల్లావాసుల ఆరోగ్యాల కోసం వివిధ సృజనాత్మక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ద్వారా వివిధ గ్రూపులతో భాగస్వామ్యం చేసి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం పని చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో కొన్ని ముఖ్యమైనవి ఇలా..

1.థలసేమియా అండ్ సికల్ సెల్ సొసైటీ : గర్భిణులందరికీ థలసేమియా, సికల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్, పెరిఫెరల్ న్యూరోపతి ఇన్.

2.డయాబెటిస్ వర్క్‌షాప్ : డయాబెటిస్, క్షయ వ్యాధుల పట్ల అడిటెక్షన్, చికిత్స, ఐసీఎంఆర్, ఉస్మానియా హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించబడింది.

3.రోహిణి ఫౌండేషన్ : హైస్కూల్ విద్యార్థులందరికీ అనేమియా, మౌత్ హీజీన్ స్క్రీనింగ్.

4.వాక్‌హార్డ్స్ : రెండు మొబైల్ క్లినిక్స్, వెనక్కి ఉన్న ప్రాంతాలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి.

5.బయోలాజికల్ ఈ లిమిటెడ్ : ఇంపాక్ట్ గురూ, డట్లా ఫౌండేషన్ సహకారంతో "కేర్ ఆన్ వీల్స్" ప్రోగ్రామ్‌ను శామిర్‌పేట మండలంలో ప్రారంభించారు.

6.టీబీ ఫ్రీ జోన్ అండ్ అర్బన్ ఏరియాస్ : పోచారం, పీర్జాదిగూడ, బోడుప్పల్ ప్రాంతాల్లో టీబీ నిరోధక కార్యక్రమాలు, స్క్రీనింగ్, ది యూనియన్-ఎన్జీవో ద్వారా మొబైల్ వాన్లు పంపిణీ చేయబడతాయి.

7.ఊరి పరిశ్రమ ప్రాంతాల్లో టీబీ స్క్రీనింగ్ : టీబీ అలర్ట్ ఇండియా ద్వారా పరిశ్రమ కార్మికుల కోసం టీబీ స్క్రీనింగ్ నిర్వహించబడుతోంది. ఈ చర్యలు ప్రభుత్వ ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ పథకాలు జిల్లా ప్రజలందరికీ సమర్థంగా చేరుకోకుండా చేయడానికి తీసుకున్నవి. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి, జిల్లా పర్యవేక్షణాధికారి/నేషనల్ ట్యూబర్క్లోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ డాక్టర్ పద్మావతి, జిల్లా నిరోధక వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కౌశిక్, నాన్ కమ్యూనికబుల్ డిజీస్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఇండ్లు మంజూరు చేయించాలి



నవతెలంగాణ - చర్లపల్లి

మున్సిపల్ కార్మికులకు ఇందిరా ఆవాజ్ యోజన పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి బీఆర్‌టీయూ కాప్రా సర్కిల్ అధ్యక్షులు కుర్మన్న వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమానం వేతనం, కార్మికులు మరణిస్తే రూ.25 లక్షలు ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. కాప్రా సర్కిల్ పారిశుధ్య కార్మికులకు సరిపడ్డ పనిముట్లు లేక చెత్త ఎత్తడానికి ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.

ఘట్కేసర్‌కు జిల్లా బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వజ్రేష్ యాదవ్ వినతి

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ పట్టణానికి జిల్లా బస్సులు వచ్చేలా ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఘట్కేసర్ పట్టణంలో రైల్వే వంతెన పనులు జరుగుతున్న కారణంగా జిల్లా బస్సులు బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లడంతో ఘట్కేసర్ టౌన్‌కు సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. జిల్లా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఘట్కేసర్ బస్ స్టాప్ వరకు రాకుండా బైపాస్ రోడ్డు వద్ద ప్రయాణీకులను దించి వెళ్తున్నాయని చెప్పారు. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు బైపాస్ రోడ్డు నుండి ఘట్కేసర్ టౌన్ కాలనీలోని వెళ్లాలంటే చాలా ఇబ్బందిగాకరంగా ఉన్నదని తెలిపారు. గతంలో జిల్లా ఎక్స్‌ప్రెస్ బస్సులు ఘట్కేసర్ బస్ స్టాప్ వరకు వచ్చి వెళ్ళేవని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట, వరంగల్, జనగాం, పికేట్, బైపాస్ నుండి ఘట్కేసర్ బస్టాప్ వరకు వచ్చి తిరిగి ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా నుండి బైపాస్ మీదుగా వెళ్లడానికి ఆర్టీసీ, ట్రాఫిక్ సిబ్బంది అధికారులకు, ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో సత్తా చాటాలి

- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో సత్తా చాటాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీసీ రాములు జ్యోతి ప్రజ్వలన చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను పాండురంగా రెడ్డి పర్యవేక్షించారు. విద్యార్థులు కొత్త కొత్త ఆవిష్కరణలతో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. వర్షం పడేటప్పుడు బయట వేసిన బట్టలు ఆటోమేటిక్‌గా తడవ కుండా కాపాడే టెక్నిక్‌తో నమూనాను, డ్రయినేజీలోకి మనుషులు దిగి ప్రాణాలు పోగొట్టుకోకుండా, అనారోగ్య బారిన పడకుండా ఆటోమేటిక్ డ్రయినేజీ క్లీనర్‌ని, రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలకు గురికాకుండా ఆటోమేటిక్‌గా ఆపగలిగే టెక్నాలజీ, మన ప్రాంతంలో భూకంపం సంభవిస్తే తెలుసుకునే పరికరాన్ని విద్యార్థులు వివరించారు. అనేక రకాలైన అంశాల నమూనాలతో, విద్యార్థుల వివరణలతో సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఉపాధ్యా యులు వనజ, రాజ్యలక్ష్మి, అరవింద్ రెడ్డి, శ్రీదేవి, రఘు, వందన, వరమ్మ, సంధ్యారాణి ఉపాధ్యాయ బృందమంతా పాల్గొన్నారు.

దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తా

- కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్
- న్యూ రాఘవేంద్ర నగర్‌లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ - చర్లపల్లి

న్యూ రాఘవేంద్ర నగర్, ఇంద్రానగర్‌లో అభివృద్ధి పనులను దశల వారీగా చేస్తామని కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. రాఘవేంద్ర నగర్, ఇంద్రానగర్‌కు వెళ్లే దారులను, భూగర్భ డ్రయినేజీలు, మంచినీటి సమస్యలు పరిష్కరించి విశాలమైన సిమెంటు రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం అధికారులతో కలిసి న్యూ రాఘవేంద్రనగర్‌లో పర్యటించారు. ఆర్ఎస్ తిరుమల టవర్ నుండి శాంతి గార్డెన్స్ మూల వరకు ఇదివరకు మంజూరైన కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే విషయం స్థానిక ప్రజలు పలుమార్లు కార్పొరేటర్‌కు సమస్య తెలిపారు. దీంతో కార్పొరేటర్ శుక్రవారం డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తిలతో కలిసి కాలనీలో పర్యటించారు. ముందుగా డ్రయినేజీ, సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎస్టిమేషన్లు తయారు చేయాలని అధికారులకు సూచించారు. తొందరలోనే నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభమయ్యేలా చూస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, విఠల్ యాదవ్, దాసరి కర్ణ, కిట్టు, సత్యం, రహీం, ఆదిల్, మురళి, వెంకటేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హై టెన్షన్ వైర్ల కింద అక్రమ నిర్మాణం



- అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపణలు

నవతెలంగాణ-మేడ్చల్

హై టెన్షన్ కరెంటు వైర్ల కింద అక్రమ నిర్మాణం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘనపూర్‌లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పరిధిలోని హై టెన్షన్ కరెంట్ వైర్ల కింద యథేచ్ఛగా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నా గ్రామ పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హై టెన్షన్ కరెంటు స్తంభం పక్కనే భవన నిర్మాణానికి సంబంధించిన పిల్లర్ గుంత తీసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి, విద్యుత్ ఏఈ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శిస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణం కొనసాగిస్తూ గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతుంటే సదరు పంచాయతీ కార్యదర్శి పట్టించుకోక వడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రైల్వే మజ్దూర్ ఎన్నికల్లో ఘన విజయం



బ్రాంచ్ సెక్రటరీ బొల్లెపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-ఘట్కేసర్

రైల్వే మజ్దూర్ యూనియన్, ప్రత్యర్థి యూనియన్ ఎంప్లాయిస్ సంఘంపై ఘన విజయ సాధించిందని బ్రాంచ్ సెక్రటరీ బొల్లెపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో సీపీడబ్ల్యూ ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జెండాలు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సౌత్ సెంట్రల్ గుర్తింపు ఎన్నికల్లో డిసెంబర్ 4,5,6 తేదీలలో రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నికలు జరగగా ప్రత్యర్థి యూనియన్ ఎంప్లాయిస్ సంఘం పైన ఘన విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ జరుపుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటర్లు అన్నపూర్ణ, బి హరికృష్ణ, మేడరి శ్రీకాంత్, వి అశోక్, సన్నీ, ఎం శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, మాధవి, సుజాత, ఇమ్రాన్, జిక్కి బాబు, ట్రెజరర్ ప్రవీణ్, యూత్ కన్వీనర్ అనుమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే బండారి..



నవతెలంగాణ - చర్లపల్లి

అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం అన్నపూర్ణ కాలనీలో జరిగిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకవైపు అక్రమ నిర్మాణాలు..మరోవైపు కూల్చివేతలు





నవతెలంగాణ-అల్వాల్

ఓల్డ్ అల్వాల్ నుండి కొంపల్లి వెళ్లే ఐస్ ఫ్యాక్టరీ రూట్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. మున్సిపల్ అధికారులు ఇటీవల ఒకే ప్రాంతంలో కొన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అయితే ఇంకా చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకుంటూ, మరికొన్నింటిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే అక్రమ నిర్మాణాల పెరుగుదలకు కారణం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి మున్సిపల్ అధికారులే సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అయ్యప్ప పూజకు రావాలని మైనంపల్లికి ఆహ్వానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సంజయ్ నగర్ కాలనీలో ఈ నెల 18వ తేదీన శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో జరగనున్న అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజకు రావాలని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిగిరి రాజు మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు రవికుమార్, కాంగ్రెస్ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మిర్యాల రామచంద్ర, అయ్యప్ప స్వామి మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

పాత గవర్నమెంట్ ఆస్పత్రిని మార్కెట్ యార్డ్‌గా మార్చాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని పాత గవర్నమెంట్ హాస్పిటల్‌ను మార్కెట్ యార్డ్‌గా మార్చాలని కోరుతూ 16వ వార్డు కౌన్సిలర్ ఉమనాగరాజు కమిషనర్ నాగిరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో రోడ్డు వెడల్పు పనులలో భాగంగా వ్యాపారం కోల్పోయిన బాధితులకు చిరు వ్యాపారాలు అండగా మార్కెట్ యార్డు ఉపయోగపడుతుందన్నారు. మేడ్చల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్‌ను నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వాణిజ్య భవన సముదాయంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.


హలో కురుమ చలో కోకాపేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మేడ్చల్

ఈ నెల 14న కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవం సందర్భంగా చేపట్టిన హలో కురుమ చలో కోకాపేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కౌన్సిలర్ కౌడే మహేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య హాజరవుతారని తెలిపారు.

ఎన్‌సీఎల్ వద్ద అగ్ని ప్రమాదం





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలోని ఎన్‌సీఎల్ వద్ద శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన పాడైన డెకరేషన్ వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు డంప్ చేసి వెళ్లారు. పాడైన డెకరేషన్ వస్తువులకు ఆకతాయిలు మంట పెట్టారు. స్థానికులు సమాచారంతో ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేశారు.



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలనా విజయోత్సవాల మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా 9 రోజుల నిర్వహించిన సంబరాలలో భాగంగా.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో.. కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో కొలన్ హన్మంత్ రెడ్డికి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్ అల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా.అవిజె జేమ్స్ శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగయ్య, ఇన్నారెడ్డి, సత్యనారాయణ, రవి, నర్సింహులు.మట్ట, గోపినాథ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

సమగ్ర శిక్షా.. ఉద్యోగుల డిమాండ్లను నేరవేర్చాలి



- ఏఐవైఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమితి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర శిక్షా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమితి డిమాండ్ చేసింది. తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ఎదుట 4వ రోజు చేపట్టిన దీక్ష శిబిరాన్ని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ సందర్శించి, సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా కె.ధర్మేంద్ర, టి.సత్య ప్రసాద్ సంయుక్తంగా మాట్లాడుతూ ద్వితీయ శ్రేణి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేననీ, సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. 2023లో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తమ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని ఇప్పుడు విస్మరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల, జిల్లా స్థాయిలో సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, ఆపరేటర్లు, డేటా ఎంట్రీ, క్లస్టర్ రీసోర్స్ పర్సన్స్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, స్పెషల్ ఆఫీసర్స్, అటెండర్స్, తదితర వివిధ విభాగాల్లో జిల్లా వ్యాప్తంగా 109 మంది ఉద్యోగులు, రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పని చేస్తున్నారన్నారనీ, వీరందరూ చాలీచాలని జీతాలతో కాలం వెల్ల దీస్తున్నా, ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనీ, ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలనీ, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాల్లో స్థిరత్వాన్ని కల్పించాలనే డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం అలసత్వం వహించడం సిగ్గు చేటన్నారు. నాలుగు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ఉద్యోగులకు పరోక్ష మద్దతు ఇవ్వాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి సమ్మె చేస్తున్న సమగ్ర ఆయా శాఖల ఉద్యోగులు కాకుండా ఇతర ప్రయివేటు ఉద్యోగులతో శాఖ పనులు చేయించాలని నిర్ణయిస్తున్నారనీ, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఫణి కుమార్, ఉద్యోగులు దేదీప్య, మల్లేష్, కిరణ్, స్వామి, సత్యనారాయణ, ఇందిర, మధులత, నిర్మలతో పాటు 70మంది పాల్గొన్నారు.

డీసీసీ/డీఎల్ఆర్‌సీ సమావేశం





నవతెలంగాణ-సిటీబ్యూరో

కలెక్టరేట్‌లో శుక్రవారం సెప్టెంబర్ త్రైమాసికానికి 2024 డీసీసీ/డీఎల్ఆర్‌సీ సమావేశాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ రాధికా గుప్తా, అధ్యక్షతన ఎల్‌డీఎం శివ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వార్షిక ఋణ ప్రణాళిక కింద బ్యాంకుల పనితీరు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఎజెండా అంశాలు మొదలైన వాటిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఎల్‌డీఓ తాన్యా సంగ్మా, నాబార్డ్ డీడీఎం అఖిల్ పున్నా, కెనరా బ్యాంక్ జిల్లా అధికారి మనోజ్ మీనా, అన్ని ప్రభుత్వ లైన్ డిపార్ట్‌మెంట్ హెడ్‌లు, వివిధ బ్యాంకుల జిల్లా కంట్రోలర్లు/కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలాబిందెల శ్రీనివాస్

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. రూ. 26వేలే జీతం చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలాబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్మికుల సమావేశం నర్సమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలాబిందెల శ్రీనివాస్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆశీ.యాదయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయడానికి ఆస్పత్రి సిబ్బంది ఫ్రీ క్యాంపు ఏర్పాటు చేయాలనీ సూచించారు. అలాగే ప్రతి నెల చీపుర్లు, చెప్పులు ఇవ్వాలని డిమాండు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పాలాబిందెల శ్రీనివాస్, అధ్యక్షులుగా ఆశీ.యాదయ్య, కార్యదర్శి బి.దుర్గయ్య, ఉపాధ్యక్షులు నర్సమ్మ, భాగ్యమ్మ, సహాయ కార్యదర్శి అమృతమ్మ, యాదమ్మ, లక్ష్మి, నాగమ్మ, శ్రీను, నాగయ్య, కృష్ణ, లక్ష్మినారాయణ తదితరులతో నూతన బాడీ ఎన్నుకోవడం జరిగింది.

ఆల్ ఇండియా నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్ల ఎంపిక..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ఆల్ ఇండియా నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లను ఎంపిక చేశారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీలో సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్‌ల ఆధ్వర్యంలో.. నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్ బాల్ మెన్ అండ్ ఉమెన్ జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దిలీప్ మాట్లాడుతూ జైపూర్‌లోని సురేష్ జ్ఞాన్ విహార్ యూనివర్సిటీలో జనవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్‌లో ఈ యొక్క జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు చీఫ్ సెలెక్టర్‌గా డాక్టర్ ఎస్ సోమేశ్వర్ కుమార్ వ్యవహరించారు. వివిధ కళాశాల నుంచి ఫిజికల్ డైరెక్టర్లు , 60 మంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జేపీ హాస్పిటల్ నమోదు రద్దు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ఉల్లంఘించినందుకు గాను పీర్జాదిగూడలో ఉన్న జేపీ హాస్పిటల్ నమోదు రద్దు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి తెలిపారు. జేపీ హాస్పిటల్‌లో సీఈఏ చట్టం సెక్షన్ 12(1) (ఊఊ) ప్రకారం అర్హత గల వైద్య పర్సనెల్, వైద్య డైరెక్టర్ లేకపోరని తెలిపారు. 1971 మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టానికి విరుద్ధంగా అనధికారంగా ప్రెగ్నెన్సీ టర్మినేషన్లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హత లేకుండా ప్రత్యేక సేవలను ప్రదర్శించడం, ఆపరేట్ చేయడం వంటివి చేస్తున్నట్టు తెలిపారు. అగ్ని భద్రత, సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, ఫార్మసీ అనుమతులు వంటి అవసరమైన ధ్రువపత్రాలను లేవని తెలిపారు. పీసీపీఎన్‌డీటీ చట్టం సెక్షన్ 23 ఉల్లంఘనగా అనధికారంగా అల్ట్రాసౌండ్, ఇతర వైద్య పరికరాలను ఉపయోగించినట్టు తెలిపారు. వైద్య పర్యవేక్షణలో ఉన్న పరిపాలకుల, సమీప ఉద్యోగుల వైద్య అర్హతలను తప్పుగా చూపించడం, మాల్ ప్రాక్టీస్ చేసిన ఉల్లంఘనల ఆధారంగా జేపీ హాస్పిటల్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేసిన తర్వాత 7 రోజుల్లో వివరణ అందించాలని కోరామనీ, తమకు అందిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడం వల్ల సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఫలితంగా ఆప్టిక్ ప్రయివేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జేపీ హాస్పిటల్‌కు ఇచ్చిన అప్లికేషన్ సంఖ్య 857/2021, తేదీ 03/06/2021, 02/06/2026 వరకు ఇప్పుడు రద్దు చేసినట్టు తెలిపారు. జేపీ హాస్పిటల్ దాని మేనేజింగ్ డైరెక్టర్, మెడికల్ డైరెక్టర్‌ను ఈ ఆదేశం జారీ చేసిన తేదీ నుంచి హాస్పిటల్‌ను నిర్వహించకూడదని ఆదేశించినట్టు తెలిపారు. ఈ ఆదేశం అమలు చేయకపోతే, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, తెలంగాణ రాష్ట్ర అలోపతి ప్రయివేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద కఠినమైన న్యాయ చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. హాస్పిటల్ భవనంలో ఉన్న భవన యజమానిని అనుమతులు లేకుండా జేపీ హాస్పిటల్ ద్వారా హాస్పిటల్ కార్యకలాపాలను లేదా క్లినికల్ కార్యకలాపాలను కొనసాగించకుండా ఉండాలని ఆదేశించినట్టు తెలిపారు. భవన యజమానికి 2 రోజుల గడువు ఇచ్చామనీ, తద్వారా హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను భవనాన్ని వదలించడానికి సమయం ఇవ్వనున్నట్టు తెలిపారు. పేషెంట్ కేర్, న్యాయ విధానం నిమిత్తం. ఈ ఆదేశాన్ని పాటించకపోతే, సంబంధిత చట్టాల ప్రకారం న్యాయపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

పేదలకు సేవ చేయడం అభినందనీయం



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఉన్నంతలోనే పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందనీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. స్థానిక మున్సిపల్ ఉద్యోగి చిరంజీవి శుక్రవారం ఏర్పాటు చేసిన చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో..ఆయన తనయుడు పుట్టినరోజు సందర్భంగా బాలాజీ నగర్‌లో మహిళా శానిటేషన్ సిబ్బంది 40 మందికి చీరలు పంపిణీ చేశారు. అంతకుముందు చిరునవ్వు ఫౌండేషన్ లోగోను రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాధు ప్రతాపరెడ్డి, తూము సంతోష్, శివ చౌదరి, రమణ, హరి ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త నర్సింగరావును పరామర్శించిన బండి రమేష్..

బేగంపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నర్సింగరావు అనారోగ్యంతో ఎర్రగడ్డలోని చర్చి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి నరసింగరావును పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అరుణ్, రమాదేవి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర నగర్‌లో శ్రీ హరి హర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో వంశీ కృష్ణ అసోసియేషన్ ఎం.వి.రావు ఆధ్వర్యంలో గజ పూజ కార్యక్రమంలో నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్య దర్శి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగదీప్ గౌడ్, డి.ఎస్.ఎన్ రెడ్డి, వీరయ్య, త్రిమూర్తులు, వెంకటరమణ, కృష్ణ తేజ, సర్దార్, సుదర్శన్, ధన లక్ష్మి రెడ్డి, కాలనీ సభ్యులు, నాట్య బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా మెరుగైన సేవలు



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా మెరుగైన సేవలు అందనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి మంజులా రాజేశ్‌రెడ్డి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తనును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా మెరుగైన వైద్య సేవల అందుబాటును కల్పించడం, పౌరుల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరచడం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ, హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ.. ప్రయివేటు వైద్య కేంద్రాల సందర్శనపై దృష్టి సారించారు. ఈ సమావేశంలో స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీ సర్ జావీద్ ఎల్, ప్రాజెక్ట్ మేనేజర్ ఐ.సూర్యవర్ధ, ఎంట్రో ల్యాబ్స్, ఎస్.కావ్య, ఐ.ప్రశాంత్, కె.అఖిల, ప్రదీప్ నాయక్, కె.బాలకృష్ణ చార్య పాల్గొన్నారు.

క్రీడలు శరీర ధారుఢ్యానికి ఉపయోగపడుతాయి



- ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

క్రీడలు శరీర ధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయని జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ హెచ్ హ్యాండ్ బాల్ మెన్ టీం అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఇంటర్ ఇంజనీరింగ్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ నేషనల్ లెవెల్ ఖో ఖో ఛాంపియన్ షిప్‌లో ప్రథమ స్థానం సాధించిన.. జట్లను శుక్రవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదు పాయాలు కల్పిస్తానని అన్ని విషయాలలో మీకు సహకరి స్తానన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో, రాష్ట్ర స్థాయి లో రాణించి జెఎన్‌టీయూనివర్సిటీకి పతకాలు తీసుకవచ్చి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు, సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్‌లు పాల్గొన్నారు.

టీపీసీసీ లేబర్ సెల్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సప్పిడి భాస్కర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన కూకట్‌పల్లి టీపీసీసీ నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సప్పిడి భాస్కర్‌ని టీపీసీసీ లేబర్ సెల్ సోషల్ మీడియా విభాగం తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ.. టీపీసీసీ లేబర్ సెల్ చైర్మెన్ ఆర్.ప్రకాష్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సప్పిడి భాస్కర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన టీపీసీసీ లేబర్ సెల్ చైర్మెన్ ఆర్.ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీ లేబర్ సెల్ తరపున కార్మిక చట్టం పరిధిలోకి వచ్చే అర్హులైన అన్ని రంగాల కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం, వారి ప్రయోజనాల కోసం, ప్రభుత్వ కార్మిక సంక్షేమ మండలి ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు, కార్మిక చట్టాలు, కార్మిక హక్కుల ప్రచారం బలోపేతం చేశారు. అర్హులైన అన్ని రంగాల కార్మికులకు లబ్ధిపొంది ప్రయోజనం పొందే విధంగా, కృషి చేస్తానని అలాగే కార్మికుల సమస్యలు పరిష్కారానికై కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ నాయ కులు సుజీత్ గాంధీ, నల్ల సంజీవ రెడ్డి, శ్రీధర్ గౌడ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా టీపీసీసీ లద్దిపీర్ల నర్సింగ్ రావు గౌడ్ నియామకం



నవతెలంగాణ-దుండగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు లద్దిపీర్ల నర్సింగ్ రావు గౌడ్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అఫ్ కాంపెన్ కమిటీగా ఎంపిక చేశారు. ఈ మేరకు మాజీ ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ మాజీ ఎంపీ సీనియర్ నాయకులు, మధుయాష్కీ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా లద్దిపీర్ల నర్సింగ్ రావు గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన్ను గుర్తించి.. పదవి బాధ్యతలు అప్పగించినందుకు సహకరించిన మధుయాష్కి గౌడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనవంతుగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంత్ సేవాలాల్, ఝల్కారీబాయి వసతి గృహాలుగా నామకరణం చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించే వసతి గృహలకు శ్రీ సంత్ సేవాలాల్, ఝల్కారీబాయి వసతి గృహలుగా నామకరణం చేయాలని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. విశ్వ విద్యా లయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రావును జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా విద్యార్థి నాయకులు రాహూల్ నాయక్ మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో నిర్మించే నూతన వసతి గృహాలకు సంత్ శ్రీ సేవాలాల్ బాలుర వసతి గృహం, ఝల్కారీబాయి బాలికల వసతి గృహంగా నామ కరణం చేయాలన్నారు. విశ్వవిద్యాలయంలో వసతి గృహాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఎట్టకేలకు విశ్వవిద్యాలయం రెండు వసతిగృహాలను నూతనంగా ఏర్పాటు చేయడాన్ని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్వాగతిస్తుందన్నారు. సాధ్యమైనంత త్వరగా ఆయా వసతి గృహాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నూతనంగా నిర్మించే వసతి గృహాలను ఎస్సీ , ఎస్టీ నిధులతో నిర్మిస్తున్న0దున, ఆయా వసతి గృహాలకు, ఆయా దళిత, గిరిజన జాతులలో పుట్టి దేశానికి సమాజమునకు సేవలు చేసిన వారిలో ప్రముఖుల పేర్లను వసతి గృహాలకు నామ కరణం చేయాలన్నారు. బాలుర వసతి గృహాలకు శ్రీ సంత్ సేవాలాల్ బాలుర వసతి గృహంగా, బాలికల వస తి గృహాలకు ఝాన్సీ రాణి సైన్యం యొక్క ప్రధాన కమాండర్ ఝల్కారీబాయి పేరుతో ఝల్కారీబాయి బాలికల వసతి గృహంగా నామకరణ చేసి గౌరవించాల న్నారు. దీని ద్వారా ఆయా మహానుభావుల గురించి, వారి చరిత్రను గురించి విద్యార్థులు తెలుసుకునే ప్రయత్నం చేస్తారన్నారు. ఈ కార్యకమంలో విద్యార్థి నాయకులు శివకృష్ణ, దుర్గా ప్రసాద్, ధనుంజయ కుమార్, హేమంత సిద్దార్థ, ఆనంద్ కుమార్, జవ్వాజి దిలీప్ పాల్గొన్నారు.

నేడు జనరల్ బాడీ మీటింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్, రిజిస్ట్రేషన్ నెంబర్ 1544/2014 వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎర్రగడ్డ రైతు బజార్ ఎదురు రోడ్డు సుందర్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్‌లో రాష్ట్ర జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించనున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు జి.సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంట్రాక్టర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం మింట్ కాంపౌండ్ ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ జనరల్ బాడీ మీటింగ్‌లో రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ గౌడ్, ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మెంబర్ నేమాల బెనర్జీ, నక్క యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

15న యువ భువన విజయం



నవతెలంగాణ-కల్చరల్

నేటి తరం లో సాహితీ స్పృహ పెంచాలనే సదుదేశంతో ప్రముఖ సాహితీ వేత్త చిమ్మపూడి శ్రీ రామ మూర్తి చిమ్మపూడి ఫౌండేషన్ స్థాపించి గత ఐదు సంవత్సరాలుగా తెలుగు భాషా వ్యాప్తికి తన వంతు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 వ తేదీన త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై చిమ్మపూడి ఫౌండేషన్ ఐదవ వార్షిక వేడుకలు సందర్భం గా యువకులచే భువన విజయం సాహితీ రూపకం ఏర్పాటు చేసినట్టు శ్రీరామ మూర్తి శుక్రవారం విలేకరులకు తెలిపారు. సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కె వి రమణ ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమంలో ఆచార్య ముక్తేవి భారతి, నాగ బాల, సురేష్ కుమార్, ఎం శ్రీమన్నారాయణ మూర్తి తదితరులు హాజరు కానున్నారు

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు ఔట వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

వయో పరిమితి పెంపు అంశంపై శుక్రవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్. ఎం. కోదండరాంను ఓయూ ఉపాధ్యాయుల సంఘం (ఔట) ఆధ్వర్యంలో తార్నాకలోని ఆయన నివాసం లో కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భం గా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాన్ని ముఖ్య మంత్రికి సూచిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమా వేశం ద్వారా ఉపాధ్యాయుల సంఘం ఆత్మవిశ్వాసం పెరిగిందని, త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని సం ఘం ఆశాభావం వ్యక్తం చేసింది. తెలంగాణలో ఉన్నత విద్యా రంగ అభివద్ధి కోసం ఔట నిరంతరం కృషి చేస్తోందని ఓయూ ఔట అధ్యక్షుడు ప్రొ. మనోహర్ అన్నారు. ప్రొ. రాం చందర్, ప్రొ. కిషన్, ప్రొ. గంగా ధర్ , ప్రొ. లక్ష్మ రెడ్డి, ప్రొ. మురళీధర్ రెడ్డి, ప్రొ.సోమేశ్వర్ పాల్గొన్నారు.

మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ఎక్కడైనా పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నందున జిల్లాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం డైట్ పెంపు ప్రారంభోత్స కార్యక్రమ ఏర్పాట్లపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం అన్ని సంక్షేమ హాస్టళ్లో అత్యంత పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఎక్కడైనా పొరపాటు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాలలోని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేస్తారని తెలిపారు. ఏర్పాట్లు పండుగ వాతావరణం లాగా ఉండాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం రోజున నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన నీరు, వసతి గృహాల విద్యార్థులకు కొత్త డైట్ చార్జీల ప్రకారం చికెన్ కర్రీ, బగారా రైస్, మిల్ మేకర్ కుర్మా సాంబార్ ఇవ్వాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుంద రెడ్డి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు ఆర్.కోటజీ, జి ఆశన్న, ఇలియాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ పార్కుల్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

- కంటోన్మెంట్ బోర్డు

మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు కాలనీల పార్కులలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ కోరారు. శుక్రవారం ఒకటవ వార్డు సంచారపురి కాలనీలో బోర్డు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్క్ అభివద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి మాట్లాడుతూ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్. బోర్డు నామినేటడ్ సభ్యులు రామకష్ణ చొరవ చూపి ప్రధాన పార్కులలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సీఈఓ మధుకర్ నాయక్ హామీనిచ్చారని, ఇప్పటికీ జిమ్‌ల ఏర్పాటు కాలేదన్నారు. కాలనీ వాసులు ప్రయివేటు జిమ్‌లలో చేరుతు న్నారని, రోడ్లపై వాకింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతు న్నారని వెంటనే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్కుల్లో ఓపెన్ జిమ్ ఏర్పాటు విషయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ కూడా దృష్టి సారించి నియోజకవర్గ అభివద్ధి నిధులు కేటాయించాలని కోరారు. సంచారపురి కాలనీలో పార్క్ అభివద్ధికి సహకరించాలని, తాను సీఈఓ ను విజ్ఞప్తి చేశామని అన్నారు. కాలనీ వాసుల తరపున జంపన్న కతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, బాలరాజు, విజయ్, వరప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు వసతి, మెస్ కరువు..!

- టెక్నాలజీ కళాశాల విద్యార్థులందరికీ వెంటనే హాస్టల్ వసతి కల్పించాలని ఓఎస్డీకి వినతిపత్రం..



నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నాలజీ కళాశాలలో ఎం.టెక్ ,యం.ఫార్మసీ అడ్మిషన్లు జరిగి 3 నెలలు గడుస్తున్నా అంటే సెప్టెంబర్‌లో అడ్మిషన్ వస్తే నవంబర్ వరక్ కాలేజీ క్లాసులు ప్రారంభం చేయ్యలేదని... అలాగే విద్యార్థినీలకు వసతిగహం ,మెస్ సౌకర్యం కల్పించలేదని టెక్నాలజీ విద్యార్థులు శుక్రవారం ఓయూ ఓఎస్డీ ప్రొ. జితేందర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పలుమార్లు మొరపెట్టుకున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం సిగ్గుచేటు అని, పైగా ప్రయివేటు హాస్టల్స్ లో ఉండండి.. ఇంటి దగ్గర నుంచి రండి.. ముందే చూసుకోవాలి అని లేకపోతే క్యాన్సిల్ చేస్కోండి అంటున్నారని వారు ఓఎస్డీ ఎదుట వాపోయారు. ఓయూలో సీటు ఎంతోకష్టపడి తెచ్చుకున్నామని, తమ స్వస్థలం దూరం ఉంటుందని, పేదవారిమని.. తాము ప్రయివేటు హాస్టల్‌లో ఉండి విద్యను అభ్యసించే స్తోమత లేదన్నారు. యూనివర్సిటీ అధికారులను సంప్రదిస్తుంటే మీకు సెంటినరీ హాస్టల్‌లో 4వ, అంతస్థులో ఉండేందుకు ఇచ్చాం అన్నారన్నారు. కానీ తమకైతే వసతి కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి హాస్టల్, మెస్ సౌకార్యం కల్పించాలని లేని యెడల యూనివర్సిటీనే అన్నీ హాస్టల్స్ మెసేస్ లాగా తమకు కూడా చీఫ్ వార్డెన్ పరిధిలో తీసుకు పోయినా పర్వాలేదు అన్నారు. సాయంత్రం వరకు వసతిగహం సౌకర్యం కల్పిఆస్తమని ప్రిన్సిపాల్ ప్రొ. రమేష్ బాబు హామీ ఇచ్చారు. దాంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. లావణ్య, శిరీష, మధుప్రియ, ఏబీవీపీ సీనియర్ నేత సుమన్ శంకర్ పాల్గొన్నారు.



దళిత విద్యార్థులను ఆదుకోవాలి

- కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బంజారాహిల్స్

గత సంవత్సర కాలం నుంచి తెలంగాణ ప్రభుత్వం దళిత విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి రాందాస్ అతవాలేను కలిసి ఈ సమస్యను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు.శుక్రవారం బేగం పేట్ లోని ఒక కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రిని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వెంకటేష్‌లు కలిశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. గత సంవత్సర కాలం నుండి రేవంత్ ప్రభుత్వం దళిత విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తోందని, మెస్ బకాయిలు ఇవ్వడం లేదని, అద్దె భవనాలు ఇవ్వడం లేదని, హాస్టళ్లు దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తక్షణమే కేంద్రం చర్యలు తీసుకొని దళిత విద్యార్థులను ఆదుకోవాలన్నారు. కేంద్రం ఇచ్చే నిధులు నేరుగా విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని,అలానే రాష్ట్ర ప్రభుత్వం నుంచికూడా నిధులు విడుదల చేసేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

18న యునైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్



- ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

నవతెలంగాణ-బేగంపేట్

యునైటెడ్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ కమిటీ, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న 46వ గ్రేటర్ హైదరాబాద్ క్రిస్మస్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు కమిటీ చైర్‌పర్సన్, రైటైర్డ్ ఐఏఎస్ అధికారిణి జీడీ అరుణ తెలిపారు. శుక్రవారం సెయింట్ మేరీస్ చర్చి ఆవరణలో కమిటీ ప్రధాన కార్యదర్శి స్టీవా గెలెలీ, కో చైర్మెన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏసుదాస్, వైస్ చైర్మెన్ రాబర్ట్ సూర్యప్రకాష్ తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్పీ రోడ్డులోని వెస్లీ పీజీ కళాశాల మైదానంలో సాయంత్రం 5గంటల నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, కార్డిన్ పూల ఆంథోని, సీఎస్ఐ డిప్యూటీ మాడరేటర్ రూబెన్ మార్క్, బిషప్ ఎంఏ డేనియల్, పాస్టర్ పురుషోత్తం తదితర ప్రముఖులతో పాటు అన్ని సంఘాలకు చెందిన బిషప్‌లు, పాస్టర్లతో పాటు సుమారు 20 వేల మంది వరకు క్రైస్తవులు హాజరవుతారని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ టాబెర్ నాకిల్స్ క్వయర్ తో మధురమైన పాటలను ఆలపిస్తారని చెప్పారు. బైబిల్ క్విజ్ లతో పాటు క్రీస్తు జననంకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జేమ్స్ సిల్వెస్టర్, జాషువ, థామస్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ముగిసిన జాతీయ సదస్సు..



నవతెలంగాణ-ఓయూ

అసోసియేషన్ ఆఫ్ ఎక్స్ ప్లోరేషన్ జియోఫిజిక్స్ 46వ వార్షిక సదస్సు, సెమినార్, ఎగ్జిబిషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. కీలకమైన ఖనిజాలు, లోహాల పైన జియో ఎక్స్‌ప్లోరేషన్ అనే అంశం పై రెండు రోజుల సెమినార్ శుక్రవారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ముగిసింది. ఈ సదస్సును భూగోళ అన్వేషణ శాస్త్రవేత్తల సంఘం, ఓయూ జియో ఫిజిక్స్ విభాగంతో కలిసి నిర్వహించింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, జియో ఫిజిక్స్ విభాగాధ్యక్షులు ప్రొ. బోయిళ్ళ. వీరయ్య ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. జి నరేశ్ రెడ్డికి, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. జి. ప్రభాకర్, షిజయ్ ప్రాజెక్ట్ సీఈవో కృష్ణకార్ , అసోసియేషన్ సెక్రటరి బి నర్సింహరావు కి ఆయన స్వాగతం పలికారు. ఓయూ రిజిస్ట్రార్ జి. నరేశ్ రెడ్డి సదస్సు నిర్వహాకులకు అభినందనలు తెలియజేశారు.విద్యార్థులు, పరిశోధకుల్లో జిజ్ఞాసను పెంచటానికి ఇవి ఉపయోగపడతాయని కొనియాడారు. శాస్త్రవేత్తలతో మిలితం అవ్వటానికి అవకా శాన్ని ఏర్పరచటానికి ఓయూ అన్నిరకాలు సహకరిస్తుం దన్నారు. విద్యార్థుల్లో ఆసక్తిని రేకెత్తించి, జ్ఞానాన్ని పెంచటానికి ఇలాంటివి అవసరమని చెప్పారు.

1974లో ఏర్పడిన ఈ అసోసియేషన్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని ప్రొఫెసర్ బి. వీరయ్య కొనియాడారు. కోవిడ్ 19లో కొన్ని సమస్యలు ఎదుర్కొన్నప్పటికి ఆ తర్వాత అసోసియేషన్ వాటన్నింటిని అధిగమించిందని గుర్తు చేశారు. శాస్త్రవేత్తలు, విద్యార్థులు క్రియాశీలంగా పాల్గొంటే ఈ సదస్సు విజయవంతమవటానికి కారణమయ్యారని చెప్పారు. ఖనిజాల అన్వేషణకు సంబంధించిన అంశాల్లో ఈ సెమినార్ ఎంతో గుర్తుండిపోతుందన్నారు.

ఈ సదస్సులో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ, సీ బాబు, అసిస్టెంట్ సెక్రెటరీ పి ఓతతగజో, డాక్టర్ చారీ, డాక్టర్ జి ఉదయ లక్ష్మీ, డాక్టర్ ఎస్ మంజుల, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ డి విద్యా సాగర చారీ, డాక్టర్ జి. రాములు, డాక్టర్ లింగ స్వామి జోగు పాల్గొన్నారు. మిగతి భౌగోళిక సంబంధిత సంస్థల నుంచి ప్రముఖ వ్యక్తులు, విదేశీ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి

- డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత.

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం చైర్మెన్ మొహమ్మద్ మోసిన్ కోఆర్సీ శుక్రవారం డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిని తార్నాకలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్‌లోని జీహెచ్ఎంసీ, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ సంబంధిత పలు పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్‌ను కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న సమస్య లను ప్రాధాన్యంగా తీసుకుని, తక్షణమే ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించి, వాటిని త్వరగా పరిష్కరించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి అన్నారు. మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మెన్ మోసిన్ కోర్షి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు ఎర్ర కృష్ణ, మహమ్మద్ షాఫి, రసూల్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నరేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

శ్రీ వెంకటేశ్వర పెరమాల దేవస్థానం మాజీ డైరెక్టర్, కంటోన్మెంట్ రెండో వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పి నరేష్ తన జన్మదినాన్ని పరిస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్.. నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో శ్రీహరి, బాలరాజ్, రఫీక్, షమీర్, నరేష్, శ్రీను ముదిరాజ్, జాంగిర్, కృష్ణ, వేణుగోపాల్, సాయి, కృష్ణ, ముదిరాజ్, యాదగిరి, యూసుఫ్ అలి తదితరులు పాల్గొన్నారు.



ఐ.ఎన్.టి.యు.సిని గెలిపించండి

- ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి జలమండలి కాంగార్ యూనియన్ ను గెలిపిస్తే జలమండలి కార్మికులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించక గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జలమండలి కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. హైదరాబాద్, ఎస్ఆర్ నగర్, జలమండలి కార్యాలయంలో శుక్రవారం జలమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా జలమండలి కాంగార్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కాంగార్ యూనియన్ అధ్యక్ష అభ్యర్థి మొగుళ్ల రాజిరెడ్డి అధ్యక్షత వహించగా ఆర్.డి. చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి జలమండలి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, పరిష్కరించడానికి ప్రభుత్వం ఒత్తిడి తెస్తామన్నారు. మొగుళ్ల రాజిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ జలమండలి కార్మికుల సమస్యలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తుంగలోతొక్కి మోసం చేసిందని మండిపడ్డారు. తామె చేసామని గొప్పలు చెప్పుకునే బి.ఆర్,టి.యు నేతలు జలమండలి కార్మికులకు ఏం చేసారు బహిరంగంగా చెప్పాలని సవాల్ విసిరారు. మొగుళ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి జలమండలి కార్మికులకు వారధిగా ఉంటూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. బాణం గుర్తుకు తమ ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమ్మేళనంలో యూనియన్ నాయకులు భూమయ్య , రామ రాజు , సీత్యా, రమణారెడ్డి, ప్రసాద్, గణేష్ రావ్, జంగా రెడ్డి, బిల్డర్ శ్రీనివాస్, రఘునాథ్, నరేందర్, సురేష్ తదితర సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజలందరూ పొట్టి శ్రీరాములును స్మరించుకోవాలి



- పొట్టి శ్రీరాములు మనవరాళ్లు రేవతి, అనురాధ బుల్లితెర కమెడియన్ ఆర్‌పీ

నవతెలంగాణ - బంజారాహిల్స్

అకుంఠిత దీక్ష చేసి ప్రాణాలు కోల్పోయి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములును తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన మనమరాళ్లు రేవతి, అనురాధ, జబర్దస్త్ కమెడియన్ (ఆర్ పి) రాత కొండ ప్రసాద్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.

పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గుండెచప్పుడు అన్నారు. మద్రాసీలు విద్యతో పాటు అన్నింటిలో ముందుండి తెలుగు ప్రజలను పట్టించుకోలేదని, అట్లాంటి సమయంలో తెలుగు ప్రజల ఆకాంక్ష నెరవేర్చి భాషా ప్రతిపాదిక రాష్ట్రాలు ఏర్పాడాలని దృఢ సంకల్పంతో తన ప్రాణాలను త్యాగం చేసిన మహెూన్నతమైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఆరోజు ఆయన దీక్షిత పూనుకొని మద్రాసిలం నుంచి స్వరాష్ట్రం కావాలని ఏకంగా 40 రోజుల పైచిలుకు ఉపవాస దీక్ష వైద్యుల సమక్షంలో చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకోవడంలో ఎంతటి గొప్ప అనుభూతిని కలిగిస్తుందో మాటల్లో చెప్పలేం అన్నారు. తనకు అవకాశం వస్తే అటువంటి ప్రక్రియకు తాను సిద్ధం అంటూనే ఆ మహనీయుడి సేవలకు ప్రతి ఒక్కరు గుర్తింపు ఇవ్వాలని ఆయనతో ప్రత్యక్షంగా వయసు తెలియని సమయంలో దీక్షలో ఉన్న ఆయన మనవరాళ్లు అన్నారు. తమకు ఆస్తిపాస్తులు ఏమీ లేవు అని.. పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులుగా తాము పుట్టడమే అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. విద్యను బోధించి ప్రతి ఒక్కరిని ఆ విద్యకు చేరువ చేయాలనే ఆయన మాటలు తాము ముందుకెళుతున్నామని, ఈ యజ్ఞంలో ప్రతి తెలుగు పౌరుడు ఉంటాడని చెప్పారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి



- 4వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె న్యాయ సమ్మతమైనదని, వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు ఇష్తకారుద్దీన్, ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నాలుగు రోజులుగా డీఈవో కార్యాలయ ప్రాంగణలోని అలియా స్కూల్ వద్ద చేస్తున్న సమ్మె శిబిరాన్ని శుక్రవారం వారు రాష్ట్ర కార్యదర్శి శద్రక్, ఇస్హాక్ అహ్మద్, రశీద్, ఆశీర్వాదంతో సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేస్తూ.. మినిమమ్ పే స్కేలు, సర్వీస్ నిబంధనలు, ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సర్వీస్ నిబంధనలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే తమ రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కలిసి మీ న్యాయమైన డిమాండ్‌లపై సూచనలు చేస్తూ.. అమోదయోగ్యమైన సమస్యలన్నీ తీర్చే విధంగా ఎస్టీయూటీఎస్ హైదరాబాద్ జిల్లా తరపున కృషి చేస్తామని, సమగ్ర శిక్ష ఉద్యోగులు చేసే ప్రతీ కార్యక్రమానికి తాము వెన్నంటి ఉంటామని వారు భరోసా కల్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com

రహదారులకు అడ్డుగానున్న స్తంభాలు తొలగింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రోడ్డుకు అడ్డుగా ఉండి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను తొలగించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం మింట్ కాంపౌండ్‌లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖ, టౌన్ ప్లానింగ్, టీజీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న రహదారులతో పాటు షేక్‌పేట్, వనస్థలిపురం, ఎల్బీనగర్, గచ్చిబౌలి, ఉప్పల్, హబ్సిగూడ, మా సాబ్ ట్యాంక్‌తో పాటు ఇతర రద్దీగా ఉండే రహదారులపై గల అడ్డంకులను తొలగించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఇతర శాఖల అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. టీజీఎస్పీడీసీఎల్ నుంచి డివి జనల్ ఇంజినీర్, ట్రాఫిక్ పోలీస్ శాఖ - స్టేషన్ హౌస్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ-ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టౌన్ ప్లానింగ్ - ఏసీపీ లను నోడల్ ఆఫీస ర్లుగా నియమించారు. ఈ నోడల్ అధికారులు టీంగా ఏర్పడి క్షేత్ర స్థాయిలో పర్యటించి డిసెంబర్ చివరి నాటికి రోడ్డుకు అడ్డుగా ఉన్న వాటిని గుర్తించి, వాటి తొలగింపుకు /తరలింపునకు అవసరమైన ఎస్టిమేషన్స్/ అనుమతుల ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. 2025 ఫిబ్రవరి నాటికి తరలింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. దీనికి తోడు ఉపయోగంలో లేని విద్యుత్ స్తంభాలను, రోడ్డుపై పడి ఉన్న స్తం భాలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను సీఎండీ ముషా రఫ్ ఫరూఖీ ఆదేశించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ శివకుమార్, టీజీఎస్పీడీ సీఎల్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ సి.జోయెల్ డేవిస్, డీసీపీ ట్రాఫిక్-3 ఆర్.వెంకటేశ్వర్లు, డీసీపీ రాచకొండ వి.శ్రీనివాసులు, డైరెక్టర్ ఆపరేషన్ డాక్టర్ ఎస్.నరసింహులు, డైరెక్టర్ ఫైనాన్స్ సుధా మాధురి, జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లు పాండ్య, చక్రపాణి, కామేష్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఏసీపీలు, అధికారులు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనను ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల





నవతెలంగాణ-చర్లపల్లి

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక విజ్ఞాన, నైపుణ్యా లను వెలికితీసి విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టే దిశగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనను కరెస్పాండంట్ ఇంతి యాజ్ బేగం, చైర్మెన్ మహ్మద్ ఇస్మాయిల్‌తో కలిసి ప్రారం భించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ప్రారంభిం చారు. విద్యతోపాటు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక అంశాల్లోని నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదును పెట్టి అభివృద్ధి చేసేందుకే పాఠశాల యాజమాన్యం కృషి చేయాలని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్వీ శివకుమార్, ఫైళ్ల ప్రవీణ్, రాజు యాదవ్, శ్రవణ్‌రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని విద్యా ర్థులు తయారుచేసిన వివిధ నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల మేధస్సును పెంచే కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న పాఠశాల చైర్మెన్ మొహమ్మద్ ఇస్మాయిల్, కరెస్పాండంట్ ఇంతియాజ్ బేగం, యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

ఆసక్తిగా సాగుతున్న రాష్ట్ర స్థాయి పద్య నాటకోత్సవాలు





నవతెలంగాణ కల్చరల్

భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నాటక సామాజాల సమాఖ్య రుద్ర శివ సాంస్కృతిక సంఘం, వ్యాస కళా క్షేత్ర సహకారంతో శివానీ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణ లో రాష్ట్ర స్థాయి ఆహ్వాన పద్య నాటక పోటీలు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టీఆర్ కళా మందిరంలో ఆరంభమైనాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పోటీలలో తొలి రోజు తెలంగాణ సంప్రదాయ చిందు యక్షగానం ప్రదర్శించారు. సంస్థ నిర్వాహకుడు పరమేశ్వర్ స్వాగతం పలికిన సభలో వేదవ్యాస వెంకట్, తడకమళ్ల రామ చంద్రరావు, సదానంద, హరి ప్రసాద్, శివ మన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం మిర్యాలగూడకు చెందిన మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వారిచే రావణ పౌరాణిక పద్య నాటకం తడకమళ్ల రామ చంద్రరావు దర్శకత్వంలో ప్రదర్శించారు. అనంతరం సభా కార్యక్రమంలో కళా ప్రముఖులు దొంతి పిచ్చయ్య, హరి ప్రసాద్‌లు పాల్గొని పులి శేషయ్య కు రంగస్థల పురస్కారం బహుకరించారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

● మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ, బడంగ్ పేట్

చిన్న నాటినుండే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గపరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన సీఎం కప్ కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో నైపుణ్యం ఉన్న విద్యార్థులను తయారు చేసే దిశగా ఈ యొక్క కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయిలో మనకు గుర్తింపు లభించేందుకు క్రీడలు సహకరిస్తాయన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా కూడా విద్యార్థిని, విద్యార్థులు దృఢంగా ఉంటారని క్రీడల పోటీల ద్వారా ప్రతిభను వెలికి తీసి వారికి శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, ఎంఈవో కృష్ణయ్య, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, నాయకులు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, కందాడి శ్రీరామ్ రెడ్డి, గట్టు బాలక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రవికాంత్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, కుమార్, వెంకటేష్, నర్సింగ్, శ్రీశైలం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE : AT BHONGIR
I.A.NO. 2 OF 2020 IN O.S.NO. 270 OF 2019

BETWEEN:
K. Mamatha and another ...petitioners/plaintiffs
AND
M/s. Enal Drugs Private Limited Rep by its M.D, S.Suresh Babu and others ....Respondents/Defendants

Notice

Kaithi Naveen Reddy S/o. K. Jaipal Reddy, aged about 47 years, occ: Business, R/o. H.NO. 9-77/7, Uday Nagar Colony, Boduppal, Medchal-Malkajgiri District

Respondent/ Proposed Defendant No.3

Please take notice that the above named petitioners /plaintiffs filed the above suit for Specific performance of contract against the above named Respondents/ Defendants. In the said suit the petitioners/ plaintiffs filed above I.A.No. 2/2020 for implead the respondents/ proposed defendants No. 3 and the above I.A posted to 02-01-2025 for your appearance. In spite of this notice if you the above named respondents/ proposed defendants No. 3 fails to appear before the above said court on 02-01-2025 at 10:30 Am either in person are through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders

(By order of the court)
Sd/-
Ch. Narendra Prasad, P. Sreedhar, I. Kistaiah, N. Mahender, M. Sreelatha.
Advocates, Bhongir
Cell no. 9247121003

IN THE COURT OF HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT DEVARAKONDA
OS NO 2 OF 2022

Between:
Komireshetty Eshwaraiah ... Plaintiff
AND
Gundu Sathaiah and others ... Defendants

To,
1.Komireshetty Venkataiah S/o Narsimhulu Aged about 58 years, Occupation: Agriculture R/o H.No.15-413, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy Dist.
2.Komireshetty Janardhan S/o Narsimhulu Aged about 72 years, Occupation: Retired Government Employee, M. Mallepally Vg. Chinthapally Mandal, Nalgonda District Presently Residing at H.no.1-6-19, Near LNS Temple, Chaitanyapuri, Dilsukhnagar Hyderabad.
...Defendants No. 5 and 6

Please take notice that, the Plaintiff had filed the suit for Recovery of possession and alternatively for partition of the suit land vide OS No. 2/2022, on the file of Hon'ble Addl. Junior Civil Judge, at Devarakonda. And the above matter has been posted on 08-01-2025 for your appearance. Hence, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through advocate on 08-01-2025 at 10:30 AM, failing which the matter will be decided in your absence.

K. SREENIVAS
L. BHASKAR
Advocates
Counsel for the Plaintiff.
Office: Flat#402, Ravikiran Aprts, Vinaynagar Colony, Saidabad, Hyderabad, Cell: 9348303819

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT L.B NAGAR
O.S.NO.116 Of 2024

Sudini Mahender ...Plaintiff
AND
To,
M.Pramila, W/o. M.V.N.Narasimha Rao, Aged about:64 yrs, Occ: Advocate, R/o.Plot No.5, Road No.9-A, Hanuman Nagar, TKR College, Meerpet, Saroornagar (M), Ranga Reddy District. ...Defendant

Please take notice that the above named plaintiff filed the above O.S.filed for Specific Performance of Agreement of Sale Dated 22-12-2020, against you and the matter is posted on 27-12-2024 for objections of any concerned, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 27-12-2024 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting you ex-parte.

//By order of the Court //
RAMELLI RAJENDER
Advocates
11-6-399, CherukuthotaColony
Saroor Nagar, Hyderabad.
Cell :9030930914.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S NO 1471 OF 2022

Between:
Smt Prasanna ....Plaintiff
AND
Venkatesham & others ...Defendants

NOTICE

To
Smt.B.Manikyamba W/o Sri Sarweswara Shastri aged about 64 years, Occ: Housewife, R/o H.No.1-111-28, Plot No. 176, Sector-B, MVP Colony Vishaka Patnam. (Defendant No.16)

Whereas the above named Plaintiff has filed the above suit in OS.No.1471/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule Property i.e. All that Agriculture land admeasuring Ac. 3.27gts in Sy.No.139/Aa Situated at Aziznagar village Moinabad Mandal, Ranga Reddy district, against you and other Defendants. Take notice that the above suit OS. No.1471 of 2022 is posted on 17-12-2024 at 10.30 A.M for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.

// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

---

PUBLIC NOTICE
LOST DOCUMENT

I, RATNAKARAM KOTESHWARI, wife of late RLN.RAJU, aged about 70yrs. resident of flat no.104. Shashi Palace, South Kamala Nagar, ECIL, Hyderabad-62, My husband, late RLN Raju,was the title holder of the plot bearing Plot Number 78, admeasuring 159.00 Sq Yards or 132.92 Sq.Mtrs., in Survey Nos. 610, 611, 612 & 613. Situated at "Kanthi Rekha Co-operative housing society, Nagaram, Keesara Mandal, Medchal-Malkajgiri District, By Virtue of Registered **Sale Deed No 794/1989, Dtd:02/02/1989.** Registered at S.RO: Medchal . Unfortunately, my husband passed away on 8/8/2003 After his demise, I discovered that the original document of the said plot is missing . I have made diligent efforts to locate the original document but have been unable to do so. I hereby declare that the information provided above is true to the best of knowledge and belief if any body found relating to the said proerty, they are requested to handover this **Adress: Resident of flat no.104. Shashi Palace, South Kamala Nagar, ECIL, Hyderabad-62,**
Mobile: 9849739264

IN THE COURT OF THE HON'BLE XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No.151 OF 2023

Between :-
Mrs.Siddabathuni Suguna Kumari ...Plaintiff
AND
M/s.Suvarnaavani Estates (India) Pvt. Ltd., Rep.by its Managing Director P.Surender Kumar & another ...Defendants

TO
1.M/s.Suvarnaavani Estates (India) Pvt.Ltd., Regd.under the Companies Act, having its Regd. Office at Plot No.44, 2nd Floor, Banjara Green Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34, T.S. Rep.by its Managing Director P.Surender Kumar S/o.P.Laxmaiah, (D1)
2.P.Surender Kumar S/o. P.Laxmaiah, Aged 42Yrs, Occ : Business,Plot No.44, 2nd Floor, Banjara Green Colony, Road No.12, Banjara Hills, Hyderabad-34, T.S. (D2)

NOTICE

Please take notice that the above named Plaintiff has filed the above Suit for Recovery of amount and the above suit is posted on 31-12-2024 for your appearance. The above named Defendants are hereby directed to appear before the said Hon'ble Court on 31-12-2024 at 10.30 A.M., in person or through counsel, failing which the above matter will be disposed off in accordance with law.

(BY ORDER OF THE COURT)
I.NAGENDER RAO
Advocate
Residence:
Flat No.104, 1 st Floor, Om Chaitanya Samrudhi Apts, Sangam Road, Langer House, Hyderabad - 500 008, T.S.
Cell : 9949001407

IN THE COURT OF HON'BLE ADDL. Junior Civil Judge AT DEVARAKONDA
IA NO.7 OF 2022 IN OS NO 2 OF 2022

Between:
Komireshetty Eshwaraiah ...Petitioner/Plaintiff
AND
Gundu Sathaiah and others ...Respondents/Defendants

To,
1.Komireshetty Venkataiah S/o Narsimhulu Aged about 58 years, Occupation: Agriculture R/o H.No.15-413, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy Dist.
2.Komireshetty Janardhan S/o Narsimhulu Aged about 72 years, Occupation: Retired Government Employee, M.Mallepally Vg. Chinthapally Mandal, Nalgonda District Presently Residing at H.No. 1-6-19, Near LNS Temple, Chaitanyapuri, Dilsukhnagar Hyderabad.
...Respondents/Defendants No. 5 and 6

Please take notice that, the Petitioner/Plaintiff had filed the IA No.7 of 2022 seeking interim order in OS No. 2/2022, on the file of Hon'ble Addl. Junior Civil Judge, at Devarakonda. And the above matter has been posted on 08-01-2025 for your appearance. Hence, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through advocate on 08-01-2025 at 10:30 AM, failing which the matter will be decided in your absence.

K. SREENIVAS
L.BHASKAR
Advocates
Counsel for the Petitioner/Plaintiff
Office: Flat#402, Ravikiran Aprts, Vinaynagar Colony, Saidabad, Hyderabad Cell: 9348303819

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI COURTS, M.M. DISTRICT AT MEDCHAL
O.S. NO. 974 OF 2024

Between:
1. Mrs.Ganipisetty Satya Vani W/o. Late Ganipisetty Srinivasa Rao Aged about 49 years Occ: House Wife.
2. Ganipisetty Sai Charan S/o. Late Ganipisetty Srinivasa Rao Aged about 26 years Occ: Student
3. Ganipisetty Nitya Haasini S/o. Late Ganipisetty Srinivasa Rao Aged about 23 years Occ: Employee All are of R/o. Flat No. 204, Icon Prime Rose Apartments, Kakatiya Hills, Pragathi Nagar, Hyderabad 500 090. M.M. Dist. Telangana State. ..Plaintiffs
And
1. The Tahsildar, Bachupally Mandal Office, Bachupally Mandal, Medchal & Malkajgiri Dist. ...Defendants
2. All Concerned.

To
ALL CONCERNED

WHEREAS the above named plaintiffs have filed above numbered suit vide O.S.No.974 of 2024 praying to declare the above named plaintiffs are the legal heirs of Late Mr.Ganipisetty Srinivasa Rao S/o. Late Ganipisetty Narasimha Rao who died on 28th October 2024.

WHEREAS this Hon'ble Court ordered notice by publication in News Paper, concerning public at large and whomsoever concerned. It is hereby informed that if anybody having any objections with regard to the above prayer, they may put forth their objections before the above Hon'ble Court by 10.30 A.M. on or before 03-02-2025, if objections have not received by then, the suit will be decreed in accordance with law. If anybody wants any information in this regard, they can have such information from the Advocate whose particulars are mentioned hereunder.

//BY ORDER OF THE HON'BLE COURT//
MOHAMMED ABDUL KHADER, ADVOCATE
Flat No. 303, Thota Plaza, Vijayanagar Colony, Hyderabad-57
Ph: 9440194851

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: Malkajgiri
O.S.NO.187 OF 2024

Between:
Pasupuleti Anuradha and Anr. ...Plaintiffs
AND
Dara Papi Reddy and Anr. ...Defendants

To.
Please take notice that the Plaintiffs have filed the above suit for declaration, to declare them as the legal heirs of Late. Pasupuleti Udaya Bhaskar, who died on 24.09.2019, before the Hon'ble Principal District Judge, M.M. District, at Malkajgiri. Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 30.12.2024 at 10.30 A.M through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
Kota Ramchandra Reddy,
Advocates.
M/S. KOTA LAW ASSOCIATES H. No. 40-254/1/1. Raghavendra Nagar, Moula-ali, Hyd-500 040.
Ph.No.98493 25055

IN THE COURT OF THE HON'BLE VII. JUNIOR CIVIL JUDGE:::AT CITY CIVIL COURTS ::: AT HYDERABAD
OS.NO.3939/2024

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s. Lassi Royale and another ....Defendants

To
1. M/s Lassi Royale Rep. by its Prop Shaik Jaffar LIG-14, Beside Venkateswara Temple Yadagiri Theatre, Santhoshnagar Circle-29, Hyderabad- TG-59
2.. Mr. Shaik Jaffar S/o Shaik Mahboob R/o 17-1-182/3/D, Banu Nagar Madannapet, Saidabad Santhoshnagar, Hyderabad-59 Cell no. 9700163122

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 2,13,667-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 27-01-2025 at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.K. LAKSHMI KUMARI,
Advocate
Flat no.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

IN THE COURT OF THE MACT CUM 1st ADDC DIST JUDGE AT SURYAPET
CPNO:47 OF 2024

BETWEEN:
బుర్రి శ్రీనివాస్ ...పిటీషనరు
మరియు
దారా మధు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్

టు R2
సూర్యాపేట, ఖమ్మంయ రోడ్ ప్రైవేట్ లిమిటెడ్ Repby: రాజానీపతి D.No:8-2-120,112,88,89 4th ఫ్లోర్, అపర్ణ క్రెస్ట్, రోడ్ నెం: 2, బంజారాహిల్స్ హైదరాబాద్.

పైన తెలిపిన పిటీషనరు పై గౌవరనీయ కోర్టులో సెక్షను 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455 ఆంధ్రప్రదేశ్ యం.వి యాక్ట్ రూల్స్ 1989 ప్రకారం ప్రమాద నష్టపరిహారం గురించి కేసువేయడమైనది.

పై కేసులో మీలోని 2వ వారికి కోర్టు ద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగి వచ్చినది. పై కేసు మీ హాజరునిమిత్తం ది.23-12-2024న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టు యందు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని ఉదయం: 10:30 గం॥లకు హాజరు కాగలరు. లేనిచో పై కేసు మీ పరోక్షంలో తీర్పు చెప్పబడును.

//కోర్టు వారి అనుమతితో//
గోండ్రాల అశోక్
అడ్వకేట్
సూర్యాపేట
సెల్: 9490569341

IN THE COURT OF HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT DEVARAKONDA
I.A.NO.105 OF 2021 IN OS NO 516 OF 2021

Between:
Komireshetty Janardhan ...Petitioner/Plaintiff
AND
Gundu Sathaiah and others ...Respondents/Defendants

To,
3.Komireshetty Venkataiah S/o Narsimhulu Aged about 58 years, Occupation: Agriculture R/o H.No.15-413, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy Dist.
4.Komireshetty Eshwaraiah S/o Narsimhulu Aged about 63 years, Occupation: Agriculture R/o H. No. 1-9-202/5, Hanuman Colony Kushaiguda, ECIL Post, Hyd
...Respondents/Defendants No.5 and 6

Please take notice that, the Petitioner/Plaintiff had filed the IA No.105 of 2021 seeking interim order in OS No. 516/2021, on the file of Hon'ble Addl. Junior Civil Judge, at Devarakonda. And the above matter has been posted on 08-01-2025 for your appearance. Hence, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through advocate on 08-01-2025 at 10:30 AM, failing which the matter will be decided in your absence.

K.SREENIVAS
L. BHASKAR
Advocates
Counsel for the Petitioner/Plaintiff
Office: Flat#402, Ravikiran Aprts, Vinaynagar Colony, Saidabad, Hyderabad Cell: 9348303819

IN THE COURT OF HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S.No.495 OF 2022

BETWEEN:
J.Nagaiah (died per Lr) ...Plaintiffs
AND
Smt.K.Yadamma & others ...Defendants

NOTICE

To
Ch.Anjaneyalu S/o venkataramana, Aged about 68yrs, Occ: Retired Employee, R/o H.No. 6-3-69/11/2, Anandnagar Colony, Khairatabad, Hyderabad (Defendant No.16)

Whereas the above named Plaintiffs have filed the above suit against you and other Defendants in OS.No.495/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule A to C Properties i.e. Schedule-A: All that agriculture' land bearing Sy.No. 82/E admeasuring Acre6.00gts Situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District. Schedule-B: All the agriculture land bearing Sy.No.85/EE admeasuring Acre 5.37gts situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District. Schedule-C: All the agriculture land bearing Sy.No.94/E admeasuring Acre 6.17gts situated at Yathbarpally (V) Moinabad (M), Ranga Reddy District,.Take notice that the above suit OS.No.495 of 2022 is posted on 24-12-2024 at 10.30 A.M for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available.

// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

---

IN THE COURT OF THE HON'BLE MACT CUM X ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT, AT: HYD'BAD.
I.A.NO.1743 of 2024 in O.P.NO.1772 of 2022

Between:-
M.Santhosha and others ...Petitioners/Petitioners
AND
Masagoni Venkatesh Goud & others ...Respondents/Respondents.

NOTICE

To
Masagoni Venkatesh Goud S/o. Mallesham Aged: Major, Occ: Driver of the Lorry Br.No.AP29 TB 3227, R/o.Sanjaygandhi Nagar, Quthbullapur, Medchal District, T.S. ...Respondent No.1.

Please take notice that the petitioners herein filed the application I.A.No.1743/2024 in O.P.NO.1772/2022 on the file of X Addl. Chief Judge, C.C.C., Hyderabad to enhance the claim of compensation from Rs.20,00,000/- to Fis. 30,00,000/- towards just and fair compensation. The above said application is posted to 30-12-2024 for your notice and appearance. Therefore, you are hereby requested to appear before the above said court on 30-12-2024 at 10.30 a.m., either in person or through an Advocate duly instructed and file your counter if any. Failing which the matter will be heard in your absence

// BY ORDER OF THE COURT //
B.N.MADHUKAR RAO
ADVOCATE
#3-6-69/3, Basheerbagh, Hyderabad- 500029, T.S.
Cell:9704433975

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE; RANGA REDDY DISTRICT AT: LB NAGAR
IA.No.1071 of 2022 in O.S.NO.1471 OF 2022

Between:
Smt Prasanna ....Petitioner/Plaintiff
AND
Venkatesham & others ...Respondents/Defendants

NOTICE

To
Smt.B.Manikyamba W/o Sri Sarweswara Shastri aged about 64 years, Occ: Housewife, R/o H.No.1-111-28, Plot No.176, Sector-B, MVP Colony Vishaka Patnam. (Respondent No.16)

Whereas the above named Plaintiff has filed the above suit in OS.No.1471/2022 for Partition and Separate Possession in respect of Suit Schedule Property i.e. All that Agriculture land admeasuring Ac. 3.27gts in Sy.No. 139/Aa Situated at Aziznagar village Moinabad Mandal, Ranga Reddy district, against you and other Defendants and the above IANo.1071 of 2022 is filed Under Order 39 Rule 1 & 2 of CPC for Temporary Injunction restraining you and other Respondents from alienating the suit property.

Take notice that the above IA.No. 1071 of 2022 in OS.No.1471 of 2022 is posted on 17-12-2024 at 10.30 A.M for your appearance and counters if any. You are here by directed to appear in person or through pleader on the above said date. Failing which the matter will be decided basing on the records available

// BY ORDER OF THE COURT //
SAMPURNA ANAND
RAJESH KSHIR SAGAR
ADVOCATES
Flat No.209, Sylvan Shelter Apartments Mythri Nagar, Gaddiyanaram, Dilsukhnagar

---

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, CHEVELLA, R.R. DIST, AT: CHEVELLA.
O.S.NO.463 OF 2022

Between:
Smt Khaja Bee ...PLAINTIFF
Vs.
Malansha and Others ...DEFENDANTS

NOTICE/SUMMONS

To,
1.Mohammed Moulali, S/o Pailwansab, aged about 40 years, Occ: Business, R/o H.No.9-4-59/8/13, Hakeempet, Tolichowki, Hyderabad (D5).
2.G.Ravinder Goud, S/o Pentaiah Goud, aged about 43 years, Occ: Business, R/o H.No.7-62, Mirzaguda village, Shankerpally Mandal, Ranga Reddy Dist (D9).
3.Smt B.Indira, W/o B.Krishna Reddy, aged about 53 years, Occ: House wife, R/o H.No. B-201 and 7-163, D.K. Road, Ameerpet, Hyderabad (D10).
4.Mohammed Abdul Haq, S/o Bandelli, aged about 52 years, Occ: Business, R/o H.No.5-19, Donthanpally village,Shankerpally Mandal, Ranga Reddy Dist (D11).
5.Smt A.Surekha, W/o Venkateshwara Prasad, aged about 38 years, Occ: House wife, R/o Gopularam village, Shankerpally Mandal, Ranga Reddy Dist (D16).
6.Smt V.Madhavi Latha, W/o Suthyasubramanyam, aged about 35 years, Occ: House wife, R/o Gopularam village, Shankerpally Mandal, Ranga Reddy Dist (D17).

Sir,
Please take notice/Summon that the above named plaintiff has filed the above suit for partition and separate possession in respect of agricultural land bearing Sy.No. 15 adm. Ac.8-34 guntas and Sy.No. 16 adm Ac. 0-35 guntas of Gopularam village which is referred as schedule 'A' property. I humbly submit my father during his life time acquired land bearing Sy.No. 52 adm.Ac.0-11 guntas of Donthanpally village, Shankerpally Mandal, Ranga Reddy Dist. In the above case you are the Defendant No.5, 9 to 11, 16 and 17. And the above case is posted on 21-12-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the Hon'ble Senior Civil Judge Court, Chevella at 10-30 a.m. on 21-12-2024, otherwise the matter will be decided in ex-party.

(BY ORDER OF THE COURT)
Sri B.GURUVA REDDY,
Advocate
Ph: 9440492354
(COUNSEL FOR THE PLAINTIFF)

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, CHEVELLA, R.R. DIST, AT: CHEVELLA.
I.A.NO.17 OF 2019 IN O.S. NO.463 OF 2022

Between:
Smt. Khaja Bee ...PETITIONER/PLAINTIFF
Vs.
Malansha and Others ...RESPONDENTS/ DEFENDANTS

NOTICE/SUMMONS

To,
1.Mohammed Moulali, S/o Pailwansab, aged about 40yrs, Occ: Business,R/o H.No.9-4-59 /8/13, Hakeempet, Tolichowki, Hyderabad (R5).
2.G.Ravinder Goud, S/o Pentaiah goud, aged about 43yrs, Occ: Business, R/o H.No.7-62, Mirzaguda village, Shankerpally Mandal, Ranga Reddy Dist (R9).
3.Smt B.Indira, W/o B. Krishna Reddy, aged about 53 years, Occ: House wife, R/o H.No.B-201 and 7-163, D.K. Road, Ameerpet, Hyderabad(R10).
4.Mohammed Abdul Haq, S/o Bandelli, aged about 52 years, Occ: Business, R/o H.No.5-19, Donthanpally village,Shankerpally Mandal, Ranga Reddy Dist (R11).
5.Smt A.Surekha, W/o Venkateshwara Prasad, aged about 38 years, Occ: House wife, R/o Gopularam village, Shankerpally Mandal, Ranga Reddy Dist (R16).
6.Smt V.Madhavi Latha, W/o Suthyasubramanyam, aged about 35 years, Occ: House wife, R/o Gopularam village, Shankerpally Mandal, Ranga Reddy Dist (R17).

Sir,
Please take notice/Summon that the above named plaintiff has filed the above suit for partition and separate possession in respect of agricultural land bearing Sy.No. 15 adm. Ac.8-34 guntas and Sy.No. 16 adm Ac.0-35 guntas of Gopularam village which is referred as schedule 'A' property. I humbly submit my father during his life time acquired land bearing Sy.No. 52 adm. Ac.0-11 guntas of Donthanpally village, Shankerpally Mandal, Ranga Reddy Dist. In the above case the petitioner have filed separate application for not alienate the suit property in I.A.No. 17 of 2019 vide OS.No.463 of 2022 and you are the respondent No.5, 9 to 11, 16 and 17. And the above case is posted on 21-12-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the Hon'ble Senior Civil Judge Court, Chevella at 10-30 a.m. on 21-12-2024, otherwise the matter will be decided in ex-party.

(BY ORDER OF THE COURT)
Sri B.GURUVA REDDY,
Advocate
Ph: 9440492354
(COUNSEL FOR THE PLAINTIFF)

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | డిసెంబర్ 14, 2024 | www.navatelangana.com

అల్లు అర్జున్ అరెస్ట్ టైమ్ టు టైమ్

11.45ఉదయం - జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటికెళ్లిన పోలీసులు,
12.00 మధ్యాహ్నం సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అరెస్ట్ చేస్తున్నామని అల్లుఅర్జున్‌కు చెప్పిన పోలీసులు,
12:10మధ్యాహ్నం బెడ్‌రూం కి వచ్చేస్తారా అంటూ పోలీసులపై బన్నీ అసహనం,
1.00 మధ్యాహ్నం చిక్కడపల్లి పీఎస్‌కు అల్లు అర్జున్ తరలింపు,
1:15 మధ్యాహ్నం రిమాండ్ రిపోర్ట్ సిద్ధం చేసిన పోలీసులు,
1:30 మధ్యాహ్నం బన్నీ అరెస్ట్ కావడంతో పెద్ద ఎత్తున పీఎస్ దగ్గరికి ఫ్యాన్స్,
2:10మధ్యాహ్నం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలింపు,
2:15 మధ్యాహ్నం గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు,
3:00 మధ్యాహ్నం- గాంధీ ఆస్పత్రి నుండి అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు తరలింపు,
5:00 సాయంత్రం : నాంపల్లి కోర్టులో విచారణ,
5:10 సాయంత్రం :14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు,
5:20 సాయంత్రం :నాంపల్లి కోర్టు నుండి బన్నీని చంచల్ గూడ జైలుకు తరలింపు,

నవతెలంగాణ సిటీబ్యూరో



అంబర్‌పేట దేవస్థాన సమితి ఆధ్వర్యంలో ఇటీవల పునర్‌నిర్మించిన అంబర్‌పేట బొడ్రాయి (నాభి శిలాకు) అంబర్‌పేట దేవస్థానం సేవా సమితి వైస్ చైర్మెన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్, అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, కార్యనిర్వహణ కార్యదర్శి దోమకొండ కిషోర్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పంజాల గిరిధర్ గౌడ్, బొడ్రాయి పునర్ నిర్మాణ కమిటీ కన్వీనర్ చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు కెంచె చంద్రశేఖర్, పంజాల మహేందర్ గౌడ్, దడిగ జగన్, ఎరుకల పూర్ణ చందర్ గౌడ్, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, మోర బోజరాజ్, దోమకొండ కీషోర్, తుకారాం రాకేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

'ప్రీమియర్ షోలకు అనుమతులివ్వొద్దు'

- చిన్న సినిమాలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పుష్ప హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం అభినందనీయమని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్ద హీరోల ప్రీమియర్ షోలకు అనుమతులిచ్చి టికెట్ల రేట్లు ఇష్టానుసారం పెంచుకునే వెసులుబాటు కల్పించడంతో వారు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద సినిమాలను ప్రోత్సహించడం కాకుండా చిన్న సినిమాలకు ప్రోత్సాహకాలు అందిస్తే సినీ పరిశ్రమ నిలదొక్కుకుంటుందని అభిప్రాయపడ్డారు. పుష్ప-2 సినిమా చూడటానికి వచ్చిన ఒక మహిళ తొక్కిసలాటలో చనిపోతే ఘటన జరిగిన రోజు స్పందించకుండా కనీసం వారిని పరామర్శించని అల్లు అర్జున్ ను బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపి నేడు అరెస్టు చేస్తే పరిశ్రమ పెద్దలు ఏదో జరిగిపోయిందని గగ్గోలు పెట్టడం సరికాదన్నారు. రీల్ హీరోను అరెస్టు చేసిన రియల్ పోలీసులకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ సమాజం హర్షిస్తుందన్నారు. ఒక సెలబ్రెటీని అరెస్టు చేయడం చట్టంపై ప్రజలకు నమ్మకం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గాలిగల్ల సాయిబాబా, శివశంకర్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తొక్కిసలాటకు అదే కారణం..

- ఓపెన్‌టాప్‌పైనుంచి అభిమానులకు అల్లు అర్జున్ అభివాదం
- థియేటర్‌లో రెండు గంటలున్న హీరో, ప్రముఖులు
- పోలీసు సిబ్బంది అల్లు అర్జున్ భార్య పట్ల దురుసుగా ప్రవర్తించలేదు
- ఆ ప్రచారంలో నిజం లేదు సెంట్రల్ జోన్ డీసీపీ అకాంక్ష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ సమయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించలేదని సెంట్రల్ జోన్ డీసీపీ అకాంక్ష్‌యాదవ్ తెలిపారు. సంధ్యా థియేటర్ సంఘటనపై శుక్రవారం డీసీపీ మాట్లాడారు. అల్లు అర్జున్ థియేటర్‌కు వచ్చి ఎలాంటి హంగామా చేయకుండా సినిమా చూసి వెళ్లిపోయి ఉంటే గొడవ జరిగేది కాదని తెలిపారు. ఎక్కడైనా సభలు, సమావేశాలు, ఇవేంట్స్, ర్యాలీల సమయంలో బందోబస్తు కోసం నిర్వాహకులు పోలీసుల పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారని, దాని ప్రకారం వారికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అయితే 'పుష్ప2' విడుదల సందర్భంగా బెనిఫిట్ షోకు బందోబస్తును కోరుతూ సంధ్యా సినీ ఎంటర్‌ప్రైజ్ 70 ఎంఎం నిర్వాహకులు ఏ అధికారిని కలువలేదని, ఇన్‌వార్డ్‌లో మాత్రమే దరఖాస్తు సమర్పించారన్నారు. బుధవారం థియేటర్ బయట అభిమానులు పెద్ద సంఖ్యలో వస్తున్నారన్న సమాచారంతో తగిన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. హీరో అల్లు అర్జున్ వచ్చే వరకు జనం అదుపులోనే ఉన్నారని తెలిపారు. అయితే థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ తన వాహనం సన్ రూఫ్ నుంచి బయటకు వచ్చి అక్కడ గుమికూడి ఉన్న ప్రజలకు చేతులు ఊపుతూ అభివాదం చేశారని, దాంతో అభిమానులు, ప్రజలు ఆకర్షితులై పెద్ద ఎత్తున అయనను చూసేందుకు థియేటర్ గేటు వైపు ఒక్కసారిగా దూసుకొచ్చారని తెలిపారు. అదే సమయంలో అతని ప్రైవేట్ సెక్యూరిటీ తన వాహనానికి దారి ఇవ్వడం కోసం ప్రజలను నెటివేసే క్రమంలో తొక్కిసలాట చోటు చేసుకుందన్నారు. అంతేకాకుండా అల్లు అర్జున్ రెండు గంటలకు పైగా థియేటర్‌లోనే ఉన్నారని, అవసరమైన మేరకు బందోబస్తును ఏర్పాటు చేసినప్పటికీ అల్లు అర్జున్, అతని బృందం కారణంగా దురదృష్టకర సంఘటనకు దారి తీశాయన్నారు. తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు సంఘటన జరిగిన 10 రోజుల తర్వాత కూడా వెంటిలేటర్‌పై అపస్మారకస్థితిలో ఉన్నారని తెలిపారు. అయితే శుక్రవారం జూబ్లీ హిల్స్‌లో అల్లు అర్జున్ నివాసానికి చేరుకోగా, దుస్తులు మార్చుకునేందు కు కొంత సమయం కావాలని కోరడంతో సమయం ఇచ్చామని తెలిపారు. అతను స్వయంగా బయటకు వచ్చిన తర్వాతే పోలీసులు అదుపు లోకి తీసుకున్నారని తెలిపారు. ఏ పోలీసు సిబ్బంది కూడా అల్లు అర్జున్ పట్ల, ఆయన భార్య పట్ల దురుసుగా ప్రవర్తించలేదన్నారు. అల్లు అర్జున్‌ను బలవంతంగా అదుపులోకి తీసుకోలేదన్నారు. పోలీసులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. ఆ ప్రచారం లో నిజం లేదని, తప్పుడు ప్రచారం చేయవద్దని కోరారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం



- రిటైర్డ్ జడ్జి బి.చంద్ర కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికుల శ్రమతో నిర్మించబడిన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై బాధ్యత ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి హైకోర్టు జడ్జి చంద్రకుమార్ కేంద్ర కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిల్లోని ఓంకార్ భవన్‌లో జరుగుతున్న టీయుసీఐ 5వ జాతీయ మహాసభల బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. భారత దేశ పురోభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఘననీయంగా ఉందన్నారు. దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రగతిలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎనలేనిదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం రంగ సంస్థలను కారుచౌకగా బడా కార్పోరేట్ కంపెనీలకు అప్పగించటమంటే, ఈ ప్రభుత్వం బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రజల, కార్మికుల శ్రమను, సంపదను దోచిపెట్టడమేనని విమర్శించారు. మహాసభల ఆహ్వాన సంఘం కమిటీ చైర్మెన్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రిజర్వేషన్లు కొనసాగాలంటే ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు అనివార్యమన్నారు. ప్రయివేట్ రంగంలో కూడా రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయుసీ కేంద్ర కమిటీ సభ్యులు తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఐక్యంగా కార్మికుల హక్కులు, చట్టాలు అమలు కోసం, రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు అవసరమన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటాలు ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు. టీయుసీఐ కేంద్ర కమిటీ అధ్యక్షులు ఫ్రెడీ కె.థాజత్, ప్రధాన కార్యదర్శి చార్లెస్ జార్జ్ మాట్లాడుతూ దేశంలో కలిసి వచ్చే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని పని చేస్తామన్నారు. టీయుసీఐ దేశంలో బలమైన కార్మిక ఉద్యమాల నిర్మాణానికి ఈ మహాసభలో రూపకల్పన చేస్తామన్నారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, దొంతి రాజేష్ ఖన్నా, విడుదలతలై కుమారన్, బసవలింగప్పా తదితరులు ప్రసంగించారు. తొలుత అమరవీరుల పాటలతో టీయుసీఐ జెండాను ఆవిష్కరించారు. అమరులైన కార్మికులను, నాయకులను స్మరించుకున్నారు. దేశంలోని పది రాష్ట్రాల నుంచి 200 కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరైనారు.

'ఎన్డీయే నుంచి బీసీలు బయటకు రావాలి'

- ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎన్డీయే నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు బయటకు రావాలని ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం హైదరాబాద్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి ంచిన నేషనల్ వైడ్ క్యాస్ట్ సెన్సెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ (ఎన్బీసీ)లో ఐదేండ్లుగా కేవలం ఒక చైర్మెన్, సభ్యుడ్ని మాత్రమే ప్రధాని మోడీ భర్తీ చేశారన్నారు. ఇంకా నలుగురు సభ్యులను భర్తీ చేయలేదంటే ప్రధాని ఉద్దేశం ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. ఓబీసీలు అనేక సమ స్యలతో ఇబ్బంది పడుతుంటే కనీసం సభ్యులను భర్తీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 55,000 ఉద్యోగాలను 12 నెలల్లో భర్తీ చేశామని, 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లో 300 ర్యాంక్ కట్ ఆఫ్ పాయింట్స్‌తో షెడ్యూల్ క్యాస్ట్ మహిళకు ఉద్యోగం రాలే దన్నారు. అదే పరీక్షలో 2,500 ర్యాంకు వచ్చిన అప్పర్ క్యాస్ట్ మహిళకు ఉద్యోగం వచ్చిందని తెలిపారు. ఇలా 7,000 మంది అగ్రవర్ణాల వారు ఉద్యోగాలు పొందారని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దాసోజు శ్రావణ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, ఓయూ ప్రొ ఫెసర్స్, హెచ్సీయూ ప్రొఫెసర్స్ తదితరులు పాల్గొన్నారు.

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం రెనోవేషన్ కమిటీ చైర్మెన్‌గా జానకి సుధాకర్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం రెనోవేషన్ కమిటీ శుక్రవారం ఏర్పాటైంది. ఈ మేరకు వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ ఈవో మాచర్ల దేవనాథం, ఇన్‌స్పెక్టర్ సురేఖలు తెలంగాణ రాష్ట్ర ధార్మిక, హిందూ మత సంస్థ, ఎండోమెంట్స్ చట్టంలోని సెక్షన్ 146 కింద 18 మందితో రినోవేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆర్డర్‌ను ఇచ్చారు. ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మెన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానకి సుధాకర్‌ను ఎంపిక చేసినట్లు అధికారులు ఆర్డర్ పత్రాన్ని అందచేశారు. అయనతో పాటు కమిటీ సభ్యులుగా జి.పద్మావతి, నిర్మల, ముక్క రామక్రిష్ణ, గండి హరీష్, నెల్లి శ్యామ్ కుమార్, సరళా నీతా రాణి, ఎం.లక్ష్మీ నారాయణ రావు, కంది సుబ్బా రావు, అమురి బాలకుమార్, దాసరి నవీన్ ప్రసాద్, వెన్నలకంటి వెంకట్ శశి కుమార్, కొత్తూరి వెంకట ప్రతాప్ కుమార్, తెలగంశెట్టి లోకనాథ్, ఎ.వెంకట్ రావు, మురికి గణేష్, ఎంబి.రామ కోటేశ్వర్, ఓరుగంటి మోహన్ రావు తదితరులు కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి నర్సింగ్‌రావు, బంటారం యాదగిరి, జయేందర్ బాబు, శీలం సత్యనారాయణ, విడి.క్రిష్ణ, గంగం రవి, గోవింద్, గుండు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి, దుకాణాలపై నార్కోటిక్ అధికారుల దాడులను ఆపాలి

గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా గత కొంతకాలంగా కల్లుగీత వృత్తిపై కల్లు దుకాణాలపై అక్రమంగా ఎక్సైజ్ అధికారులు, నార్కోటి క్ అధికారులు, పోలీసులు దాడులు చేస్తున్నారని ఈ చర్యను తక్షణమే ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని గౌడ కల్లు గీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గౌడులపై విక్షణారహితంగా దాడులు చేసి తెలంగాణలో వేలాది కల్లుగీత సొసైటీలను రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది, తిరిగి మళ్లీ అప్పటి రోజులను గుర్తు చేస్తున్నారాని ప్రశ్నించించారు. శాంపిల్ పేరుతో, కల్తీ కల్లు నెపంతో నార్కోటిక్ అధికారులు, పోలీసు అధికారులు , ఆబ్కారి అధికారులతో సహా అందరూ కలిసి ఏకకాలంలో హైదరాబాద్ తో సహా రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో అప్రకటిత దాడులు చేస్తున్నారు. వందలాది గౌడ్స్ జైల్‌లో మగ్గుతు న్నారని వారు ఆవేద వ్యక్తం చేశారు. తక్షణమే జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తిని ఎక్సైజ్ శాఖ నుండి తొలగించి స్వయం ప్రతిపత్తి కలిగిన శాఖగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని కల్లుగీత సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి గౌడుల సంక్షేమం, కల్లుగీత వృత్తి రక్షణకు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు.

ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అనీష్ కుమార్



- అనీష్ కుమార్‌ను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అనీష్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ మేరకు గురువారం హిమాయత్‌నగర్ డివిజన్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు కలిసి గజ మాలతో అలంకరించి, కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అనీష్ కుమార్ మాట్లాడుతూ హిమాయత్‌నగర్ డివిజన్ నుంచి ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు. తన ఎన్నికకు సహ కరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ తనకు ఆదర్శమని, తన వెంట నడుస్తూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తానన్నారు. తన ఎన్నిక ద్వారా డివిజన్‌లో యూత్ కాంగ్రెస్ బలమెంటో చూపిస్తానని చెప్పారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సైనికుడిలా పాటు పడతానన్నారు. రామన్ గౌడ్ మాట్లాడుతూ అనీష్ కుమార్ డివిజన్‌లో చాలా చురుకైన యూత్ కాంగ్రెస్ నేతగా అందరికి సుపరిచితుడన్నారు. కాంగ్రెస్‌లో కష్టపడే వారికి పదవులు వరిస్తాయని అనడానికి అనీష్ కుమార్ ఉదాహరణ అన్నారు. రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పాత్ర ముఖ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్, ఖైరతాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ హరిధర్, నాయకులు సర్వరాజ్, రాజేంద్రప్రసాద్, జ్ఞానేశ్వర్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో ముగిసిన క్రీడా ఉత్సవాలు

- చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి
- ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి

నవతెలంగాణ-అంబర్‌పేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి అన్నారు. శుక్రవారం ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో 43 క్రీడా దినోత్సవం ముగింపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ప్రశాంతత దొరుకుతుందని విద్యార్థులకు పూర్తిస్థాయి ఫిట్ నెస్ లభిస్తుందని విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజీ క్రీడాకారుడు సాకేత్ సాయి రాము, వైస్ ప్రెసిడెంట్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన, కరస్పాండెంట్ ప్రభాకర్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పించాలి



- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టం రాజు

నవతెలంగాణ-ధూల్‌పేట్

కార్మికుల అడ్డాలపై కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టం రాజు అన్నారు. బహదూర్‌పురా నియోజకవర్గంలో తాడ్ బాన్ లేబర్ అడ్డా పై బీసీడబ్ల్యూ కార్మిక సభ్యత్వ నమోదు సందర్భంగా ఆయన పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.. రాష్ట్ర నలుమూలల నుండి, ఇతర రాష్ట్రాల నుండి హైదరాబాద్ నగరాలకు వలస వచ్చి రోజువారీ కూలీలుగా పనిచేసుకుం టూ జీవనం సాగిస్తారన్నారు. అనేక మంది కూలీలు అడ్డాలపై పని దొరకక వారాల తరబడి పస్తులు వుండే పరిస్థితిలో నెట్టబడుతు న్నారన్నారు. అడ్డాలపై ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నీ అడ్డాలపై మంచి నీటి సౌకర్యం, నిలబడడానికి షెడ్డులు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను అధికారులు దుర్వి నియోగం చేస్తూ ఈ మధ్య కాలంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ అర్హులైన వారికీ వారి అర్జీలను రద్దు చేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న కారణాలతో రద్దు చేయడం సరైంది కాదన్నారు. అలాంటి విషయాలను అధికారులు గుర్తించి వారికీ న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, మీనా, జంగయ్య, కోటయ్య, సత్తార్, కిషన్, రాంకుమార్, తదితరులున్నారు.

'స్విచ్ మొబిలిటీ విద్యుత్ సిటీ బస్సులు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారీ వాణిజ్య వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ అనుబంధ సంస్థ స్విచ్ మొబిలిటీ లిమిటెడ్ రెండు లోఫ్లోర్ విద్యుత్ సిటీ బస్సులు ఐ12, ఈ1లను విడుదల చేసినట్లు సంస్థల చైర్మెన్ ధీరజ్, సీఈఓ మహేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఛాసిస్ మౌంటెడ్ బ్యాటరీతో వీటిని రూపొందించినట్లు, స్విచ్ ఈఐవీ12 ప్లాట్ ఫారంను దేశీయంగా డిజైన్ చేసి అభివృద్ధి, తయారీ చేశారు. పని తీరు, భద్రత, నమ్మకం అంశాల ఆధారంగా నగర ప్రయాణీకుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. 400 కిలోవాట్ అవర్ బ్యాటరీ సామర్థ్యంతో దేశంలోనే తొలి లోఫ్లోర్ సిటీ బస్ గా స్విచ్ ఈఐవీ12 నిలిచిందని, స్విచ్ ఈఐవీ12, స్విచ్ ఈ1 విడుదల చేయటం హిందుజా గ్రూప్, అశోక్ లేలాండ్ కు గర్వకారణంగా ఉందన్నారు. వీటికి అదనంగా మరికొన్ని ఉత్పతులను విడుదల చేస్తున్నామని, లోఫ్లోర్ విద్యుత్ బస్సులకు ఇప్పటికే 1,800 ఆర్డర్‌లు లభించాయని, 2030 నాటికి దేశీయ విద్యుత్ బస్సుల విపణి 21శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

రోడ్ల సుందరీకరణకు అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కాలేర్ వెంకటేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

రోడ్ల సుందరీకరణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎంసీహెచ్ కాలనీ పరిధిలోని రూ.17 లక్షల నిధులతో సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల ను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్ పరిధిలో ఇప్పటికే అనేక చోట్ల నూతన సీసీ రోడ్లు వేయడం జరిగిందని, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎంసీహెచ్ కాలనీలో నూతన సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను ప్రారంభించామని దశలవారీగా నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత లోపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ శ్రీగంధ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట

- బహదూర్‌పుర మండల తహసీల్దార్ చంద్రశేఖర్ గౌడ్



నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని బహదూర్ పుర మండల తహసీల్దార్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. పాతబస్తీ జహనుమాలోని సెయింట్ బాయ్స్ టౌన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపును కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవ లేదన్నారు. అదే క్రమంలో పాతబస్తీలో క్రీడాకారులకు కొదవలేదని అభిప్రాయ పడ్డారు. ఇక్కడ వారికి కావాల్సిందల్లా వారిని గుర్తించి సానపడితే అంతర్జాతీయ పతకాలను సాధిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ వారి ప్రతిభను బయటకు తీస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రం తరపున ఎందరో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి పతకాలను అందుకున్నారన్నారని గుర్తు చేశారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు వివిధ క్రీడల్లో పాల్గొని పలువురు క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కప్ క్రీడల్లో ఫుట్బాల్లో 8 బృందాలు, వాలీబాల్ బాలికలు 3, బాలురు 4, కోకోలో బాలికలు 5, బాలురు 4, కబడ్డీలో బాలికలు 4, బాలురు 8 బృందాలు పాల్గొన్నారని తెలిపారు. అథ్లెటిక్స్‌లో ఏకంగా 80 మంది క్రీడాకారులు పాల్గొని ఆశ్చర్య పరిచారన్నారు. ముందుగా వివిధ క్రీడల్లో 3 ఉత్తమ ప్రతిభను కనబరిచిన బృందాలు, వ్యక్తిగత క్రీడాకారులకు మెమొంటోలను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పుర మండల డిప్యూటీ డీఈవో ఓమియా నాయక్‌తో పాటు మండల స్థాయి క్రీడల అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం తీరును ఖండిస్తున్నాం

- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్



నవతెలంగాణ-ముషీరాబాద్

రైతులకు సంకెళ్ల వేసిన రాష్ట్ర ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని హీర్య నాయక్ ఏమైనా అయితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ అన్నారు. లగచర్ల పులిచర్ల కుంట తండాకు చెందిన హీర్య నాయక్ జీవితంలో నిర్వహిస్తున్న తమ పోరాటాన్ని అణిచివేయాలని చూస్తూ అక్రమ అరెస్టు పాల్పడడానికి తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సంజీవ నాయక్ మాట్లాడుతూ లగచర్ల పులిచర్ల కుంట తండాకు చెందిన హీర్య నాయక్ మా భూములు ఇవ్వమనందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా లంబాడీలపై ఏదో రకంగా భయభ్రాంతులకు గురి చేసి భూములను తీసుకోవాలని చూస్తున్నారన్నారు. పోలీసులు కేసులు పెట్టించి స్టేషన్‌లో రాత్రి మొత్తం చిత్రహింసలు గురిచేసి విపరీతంగా కొట్టి వారిని భయపెట్టి జైల్‌లో పెట్టి వారిని హింసించి వాళ్ళ భూములు లాక్కోవాలని చేస్తున్న ప్రయత్నాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వెంటనే లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మా విలేజ్ పేరుతో జీవోలను జారీ చేసిన ప్రభుత్వం ఆ జీఓను వెనక్కి తీసుకుంది. కనుక వెంటనే లగచర్ల బాధిత లంబాడి రైతులను బేషరతుగా విడుదల చేయాలని కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సేవాలాల్ సేన డిమాండ్ చేశారు. అవసరమైతే అసెంబ్లీని ముట్టడించడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ నిరసన ర్యాలీలో గ్రేటర్ అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ యువసేన రాష్ట్ర నాయకులూ రాజు నాయక్, హరి నాయక్, అశోక్ నాయక్, దేవేందర్ నాయక్, నందూలాల్ నాయక్, ప్రవీణ్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి
హైదరాబాద్
15
శనివారం
14 నవంబరు 2024
www.navatelangana.com

భార్యంటే తాము చెప్పిందే వినాలని చాలా మంది మగవారి భావన. అది మంచైనా చెడైనా సంబంధం లేదు. తమ మాటే నెగ్గాలంటారు. కానీ ఇలాంటి ఆధిపత్యం ఎక్కువ కాలం సాగదని అర్థం చేసుకోలేక పోతున్నారు. ఇలాంటి ధోరణి వల్లనే ఇటీవల చాలా జంటలు విడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. భార్యమాటలను తాము కూడా గౌరవించాలనే విషయం మరిచిపోతున్నారు. పెద్దలు కూడా పురుషాధిక్య సమాజంలో ఇది సాధారణం అనుకొని వదిలేస్తున్నారు. కానీ నేడు పరిస్థితులు మరాయి. ఒకరికి ఒకరు అణిగిమణిగి ఉండాల్సిన అవసరం లేదు. ఏదైనా ప్రేమతో అర్థం చేసుకుంటేనే సంసారం హాయిగా సాగిపోతుంది. అలాంటి కథనమే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...



ఏదైనా ప్రేమతోనే సాధ్యం

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

లావణ్యకు ప్రస్తుతం 30 ఏండ్లు ఉంటాయి. నవీన్‌కు 35 ఏండ్లు. వీరిద్దరికీ ఎనిమిదేండ్ల కిందట పెండ్లి జరిగింది. పెద్దలు కుదిర్చిన వివాహం. ఇద్దరూ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరికి ఓ బాబు ఉన్నాడు. నాలుగేండ్లు ఉంటాయి. ఇద్దరూ సిటీలోనే ఉంటున్నారు. లావణ్య ఉద్యోగం చేయడం నవీన్‌కు ఇష్టం లేదు. 'నాకు వచ్చే జీతం సరిపోతుంది కదా! ఇంక నువ్వెందుకు ఉద్యోగం చేయడం. ఇంట్లో కూర్చొని హాయిగా బాబును చూసుకోవచ్చు కదా! ఇప్పటికే వయసు అయిపోతుంది. ఇంకో బిడ్డ కోసం ప్లాన్ చేసుకుందాం' అంటాడు అతను. 'రెండో బిడ్డ కోసం ప్లాన్ చేసుకోవడానికి, నా ఉద్యోగానికి ఏమిటి సంబంధం. ఆరు నెలలు, లేదా ఏడాది బ్రేక్ తీసుకుంటే సరిపోతుంది కదా' అని ఆమె సమాధానం.

'నేను పీజీ వరకు చదువుకున్నాను. ఇంత చదువుకుని ఇంట్లో కూర్చొని ఏం చేస్తాను. నన్ను నేను నిరూపించుకోవడానికైనా ఉద్యోగం చేయాలి. నేను ఉద్యోగం చేస్తే నవీన్‌పై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. నాకు నచ్చింది నేను కొనుక్కోవచ్చు. నాకు నచ్చినట్టుగా నేను ఉండొచ్చు. ఉద్యోగం చేయకపోతే ప్రతి చిన్న విషయానికి నవీన్‌పై ఆధారపడాల్సి వస్తుంది' అని ఆమె ఆలోచన. ఈమె ఇలా ఆలోచించడానికి కారణాలు లేకపోలేదు. బాబు పుట్టినప్పుడు ఆమె రెండేండ్లు ఉద్యోగం చేయలేదు. అప్పుడు నవీన్ డబ్బులు ఇచ్చినా ప్రతి రూపాయికీ లెక్కలు అడిగేవాడు. బాబు పాల కోసం ఖర్చు పెట్టినా 'పాల కోసం ఇన్ని డబ్బులు ఖర్చు పెట్టాలా' అనేవాడు. అందుకే ఆమెకు తనకంటూ సొంత సంపాదన ఉండాలనే ఆలోచన వచ్చింది. 'అదే నేను ఉద్యోగం చేస్తే కుటుంబ భారం మొత్తం నవీన్‌పై పడదు. పైగా ఇద్దరూ సంపాదిస్తే మిగిలిన డబ్బు సేవింగ్ చేయవచ్చు. ఆ డబ్బు భవిష్యత్‌లో ఇల్లు కొనుక్కోవడానికి ఉపయోగపడుతుంది' అంటుంది.

కానీ లావణ్య మాటలను నవీన్ పట్టించుకోడు. పైగా 'నువ్వు నా మాట వినడం లేదు. నా మాట వినేవారితోనే నేను ఉంటాను' అంటూ వేరే అమ్మాయితో సంబంధం పెట్టుకున్నాడు. ఇదేంటీ అని ఆమె ప్రశ్నిస్తే 'నేనేం చెప్పినా వినే అమ్మాయి కావాలి. అంతేకానీ ప్రతి విషయానికి నాకు ఎదురు చెప్పే భార్య నాకు అవసరం లేదు. అందుకే నా మాట వినే అమ్మాయిని చూసి ఆమెతోనే ఉంటాను' అని వెళ్ళిపోయాడు.

పైగా వాళ్ళ బంధువులందరితో 'లావణ్య మరో బిడ్డ కోసం ప్లాన్ చేసుకుందామంటే నా మాట వినడం లేదు. నన్ను దగ్గరకు కూడా రానీయడం లేదు. అందుకే వేరే అమ్మాయితో ఉంటున్నాను' అని చెప్పుకుంటున్నాడు. అందరూ అతని మాటలే నిజమని నమ్మి లావణ్యను తిట్టడం మొదలుపెట్టారు. చివరకు లావణ్య తల్లిదండ్రులు కూడా ఆమెనే తప్పు పట్టారు. అలాంటి పరిస్థితుల్లో లావణ్య సలహా కోసం ఐద్వా అదాలత్ (ఐలమ్మ ట్రస్ట్)కు వచ్చింది.

ఆమె చెప్పింది మొత్తం విని మేము నవీన్‌ని పిలిపించి మాట్లాడాము. మాతో కూడా 'లావణ్య నన్ను దగ్గరకు రానీయడం లేదు. అందుకే నేను వేరే అమ్మాయితో ఉంటున్నాను. ఇందులో తప్పేముంది. నిజానికి తను నా దగ్గరకు రాకుండా నన్ను ఇబ్బంది పెడుతుంది. నేనే ఆమెపైన కేసు పెట్టాలి. ఆ హక్కు నాకుంది' అన్నాడు. దానికి మేము 'సరే అలాగే చేయండి. ఆమె ఎన్ని రోజుల నుండి మిమ్మల్ని దూరం పెడుతుంది. మీరు ఎన్ని రోజుల నుండి వేరే ఆమెతో సంబంధం పెట్టుకున్నారో అన్నీ బయటకు వస్తాయి. మీకు మరో విషయం తెలుసో లేదో... భర్త వేరే అమ్మాయితో సంబంధం పెట్టుకున్నా, భార్యకు ఇష్టం లేకుండా బలవంతం చేసినా, లైంగిక చర్యకు పాల్పడినా మీపై కేసు పెట్టే హక్కు ఆమెకు కూడా ఉంటుంది. కాబట్టి తన హక్కును తాను ఉపయోగించుకొని మీపై కేసు పెడుతుంది' అనే సరికి కాస్త తగ్గాడు.

'మేడం... ఆమె ఉద్యోగం చేయడం నాకు ఇష్టం లేదు. ఇంట్లో ఉండి పిల్లవాడిని చూసుకోవచ్చు కదా! అలాగే ఇంకో బిడ్డ కోసం ప్లాన్ చేసుకుందాం అంటే వినడం లేదు. ఆమె ఉద్యోగం చేయకపోయినా నాకు వచ్చే డబ్బుతో ఒక ప్లాట్ కూడా తీసుకున్నాను. దానికి నెల నెల ఈఎంఐ కడుతున్నాను. మరో నాలుగేండ్లలో అది అయిపోతుంది. ఆ తర్వాత సొంత ఇల్లు కూడా తీసుకుంటాను. ఆమె ఉద్యోగం చేయాల్సిన పనే లేదు. అలాంటప్పుడు ఎందుకు అంత మొండిగా ఉద్యోగం చేస్తుంది? భార్య నా మాట లెక్క చేయకపోతే నాకు ఎలా ఉంటుంది' అన్నాడు.

దానికి లావణ్య 'నేను ఉద్యోగం చేస్తే వచ్చే నష్టం ఏంటో అర్థం కావడం లేదు. నేనేమీ లేట్ నైట్ వరకు ఆఫీసులో ఉండను. 9 గంటలకు వెళ్ళి 5 గంటల కల్లా వచ్చేస్తాను. ఆదివారాలు, పండగలు, ప్రభుత్వ సెలవలు అన్నీ నాకూ వర్తిస్తాయి. బాబును స్కూల్‌కి పంపించిన తర్వాతే ఆఫీస్‌కి వెళతాను. తిరిగి వచ్చే సరికి నేను ఇంట్లోనే ఉంటాను. అయినా నవీన్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటో నాకు అస్సలు అర్థం కావడం లేదు. ఇంకో బిడ్డ కోసమే అయితే నాకూ మరో బిడ్డను కనాలనే ఉంది. కానీ నవీన్ నాతో కాకుండా వేరే ఆమెతో ఉంటుంటే నాకు బిడ్డ ఎలా పుడతాడో నాకైతే అర్థం కావడం లేదు. ఆమెతో సంబంధ పెట్టుకుంటే నేను మాత్రం నవీన్‌తో కలిసి ఉండను. నా దారి నేను చూసుకుంటాను. నేను మాత్రం ఉద్యోగం మానే ప్రసక్తే లేదు. తర్వాత ఆయన ఇష్టం' అని కచ్చితంగా చెప్పేసింది.

దానికి మేము 'చూడు నవీన్ నీ మాటలు వింటుంటే అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్రం ఉండకూడదు అన్నట్టుగా ఉన్నాయి. కానీ నీ ఆలోచన తప్పు. భార్యంటే భర్త చెప్పినట్టు నడుచుకోవాలి అంటున్నావు. మరి నువ్వు కూడా ఆమె మాట వినాలి కదా! ఏది ఏమైనా భార్యాభర్తలు ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. అప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుంది. ఒకరి పెత్తనమే నడవాలంటే ఎక్కువ రోజులు కలిసి బతకలేరు. ఆమె ఉద్యోగం చేయడం వల్ల నీకు వచ్చిన నష్టం ఏంటీ. అనవసరంగా లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నావు. దీని వల్ల నష్టపోయేది నువ్వే. బాగా ఆలోచించుకో. ఈగోలకు పోకుండా ప్రశాంతంగా ఆలోచించు. నీ భవిష్యత్తు, నీ బిడ్డ భవిష్యత్తు బాగుంటుంది' అన్నాము.

బాగా ఆలోచించి ఇక చేసేది లేక నవీన్ లావణ్య చెప్పిన దానికి అంగీకరించాడు. వేరే అమ్మాయిని వదిలిపెట్టి లావణ్యతో కలిసి ఉంటానని చెప్పాడు. ప్రస్తుతం ఇద్దరూ సంతోషంగా ఉంటున్నారు. లావణ్య హాయిగా తనకు నచ్చిన ఉద్యోగం చేసుకుంటోంది. ఈ మధ్యనే లావణ్య పేరు మీద సొంత ఇల్లు కూడా కొనుక్కొన్నారు.

> 'భార్యాభర్తలు ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. అప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుంది. ఒకరి పెత్తనమే నడవాలంటే ఎక్కువ రోజులు కలిసి బతకలేరు. ఆమె ఉద్యోగం చేయడం వల్ల నీకు వచ్చిన నష్టం ఏంటీ. అనవసరంగా లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నావు. దీని వల్ల నష్టపోయేది నువ్వే. బాగా ఆలోచించుకో. ఈగోలకు పోకుండా ప్రశాంతంగా ఆలోచించు...'

- వై వరలక్ష్మి, 9948794051

ఆరోగ్యానికి అరటి..

అరటి పండ్లు ఏ సీజన్లోనైనా విరివిగా లభిస్తాయి. సామాన్యుడికి అందుబాటు ధరలో లభించే అరటి పండ్లలో బోలెడు పోషకాలున్నాయి. చక్కెరకేళి, అమృతపాణి... ఇలా మన దేశంలో బోలెడు రకాల అరటి పండ్లు లభిస్తున్నాయి.

అరటి పండులో శరీరానికి సరిపడా కాల్షియం, ఐరన్ ఉంటుంది. ఇందులో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. పిల్లల ఎదుగుదలకు కూడా అరటి ఉపయోగపడుతుంది. అరటి పండ్లలో విటమిన్ ఏ, బీ, సీ పుష్కలంగా ఉంటాయి.

అరటి పండులో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. తిన్న తక్షణమే శరీరానికి శక్తి అందుతుంది. బరువు పెరగాలని అనుకునే వారు అరటి పండ్లు తింటే ప్రయోజనం లభిస్తుంది. కండరాల బలహీనతను నివారించడంలో అరటిపండ్లు తోడ్పడతాయి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంలో.. ఎసిడిటీని దూరం చేయడంలో, అల్సర్లను తగ్గించడంలో అరటి పండు కీలక పాత్ర పోషిస్తుంది.



అరటి పండ్లలో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. కాబట్టి మలబద్ధకం సమస్య దూరం కావడానికి ఇవి ఉపయోగపడతాయి. డయేరియాతో బాధపడేవారు అరటి పండ్లు తింటే మంచిది. జీర్ణాశయం గోడలకు ఉండే సన్నటి పొర నాశనం కాకుండా అరటి కాపాడుతుంది. అరటి పండు కండరాలు పట్టివేయడాన్ని నివారిస్తుంది.

అరటి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి కండరాలకు విశ్రాంతినిచ్చి చక్కటి నిద్ర పట్టేలా చేస్తాయి. నిద్రిస్తున్నప్పుడు రక్త పోటుని కూడా అరటి పండు నియంత్రిస్తుంది. అరటిలోని పొటాషియం శరీరం లోని టాక్సిన్లను తొలగిస్తుంది. అరటి పండు తినడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. రాత్రిపూట పాలు, అరటిపండు తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

అరటి వృద్ధాప్య ఛాయలను దరిచేరనీయదు. బాగా మగ్గిన అరటి పండును మెత్తగా చేసి కొద్దిగా తేనె కలిపి.. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. అరటి రక్తప్రసరణను మెరుగు పరుస్తుంది.

అరటి పండులో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలని అనుకునేవారు వీటికి దూరంగా ఉండాలి.

అడవుల్లో రక్తచరిత్ర

నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా దండకారణ్యంలో మరోమారు ఎదురుకాల్పులు జరిగాయి. వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ అడవులు అట్టుడుకుతోంది. మూడు రోజుల పాటు వరుస ఎన్‌కౌంటర్ జరగడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, శుక్రవారం నేంద్రా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, బస్తర్ ఫైటర్స్ గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలు తారస పడటంతో మావోయిస్టులు పోలీసులపై కాల్పులు జరిపారు. దీనికి భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో యూనిఫాం ధరించిన ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. మృతిచెందిన వారిలో.. రూ.లక్ష రివార్డు కలిగిన ఏరియా సీఎస్ఎం అధ్యక్షులు కవ్వాసి అంగ, నేంద్ర ఆర్పీసీ జనతం సర్కార్ ఉపాధ్యక్షులు సోమద కల్మూగా పోలీసులు గుర్తించారు. వీరి మృతదేహాలతో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్టు వెల్లడించారు. కాగా, ఇటీవల బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధి ముంగా అటవీప్రాంతం, గురువారం అంబూజ్‌మడ్-నారాయణ్ పూర్-దంతెవాడ సరిహద్దు ప్రాంతం, శుక్రవారం బీజాపూర్ జిల్లా బాసగూడ అటవీప్రాంతంలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో 10 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే.

2030 నాటికి 20 గిగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

బిల్డింగ్ కోడ్ (ఈసీబీసీ) అమల్లో భాగంగా 879 కమర్షియల్ భవనాలను మార్పులు చేయడం ద్వారా 392.21 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా చేసినట్టు తెలిపారు. కూల్ రూఫ్ పాలసీ అమలు చేస్తున్నామనీ, విద్యార్థులకు విద్యుత్ పొదుపుపై అవగాహనా తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంస్థల్లో 57,483 పాత విద్యుత్ పరికరాలను మార్చి, ఎల్ఈడీ లైట్లను అమర్చడం ద్వారా 2.87 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా సంస్థకు వచ్చిన పలు పురస్కారాలను మంత్రికి ఆమె వివరించారు. కార్యక్రమంలో టీజీ రెడ్కో జనరల్ మేనేజర్ జీఎస్వీ ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు @ 80 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ-కూసుమంచి

ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల కింద ఎంపిక చేయడం జరుగుతుందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షల అంచనాతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ఇంటి నిర్మాణానికి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్లు, టార్పాలిన్ కవర్ ఇండ్లు ఫొటో తీసుకొని వివరాలు నమోదు చేస్తామని అన్నారు. యాప్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని తెలిపారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయనున్నట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేశామని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధర, నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకోవాలని సూచించారు. మూడు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. రాబోయే 4 సంవత్సరాల్లో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్లు సీతారాములు, హరినాథబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రమేష్, ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారి శ్రీలత, హౌజింగ్ ఈఈ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మోడీ తీరువేరులే..!

(మొదటిపేజీ తరువాయి)


ఉద్యమాలు.. ఇటు మణిపూర్ మండుతున్నా ఇంతవరకూ వాటిపై దృష్టిపెట్టలేదు. పైగా బీజేపీ రాష్ట్రాల్లో అశాంతి ప్రబలినపుడు..విదేశీ టూర్లకు వెళ్లటమనే ఘనత మోడీ పాలనకే దక్కింది. బాధిత ప్రజల్ని ఓదార్చే చర్యలకు ప్రధాని దూరంగా ఉండిపోయారు. ఇపుడు పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరుగుతుంటే.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం సందర్శనలో ప్రధాని మోడీ బిజీ అయ్యారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి..కాసేపు బోటులో షికారు చేశారు. గతంలో పార్లమెంటు సమావేశాలు జరిగితే.. అవసరమైనపుడు ప్రధాని వాయిస్ వినిపించేది. కానీ ప్రధాని మోడీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గాజాలో కాల్పులు విరమించాలి

న్యూయార్క్ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టగా మొత్తం 193 సభ్యులకు గాను 158 మంది దీనికి మద్దతు తెలిపారు. తొమ్మిది మంది వ్యతిరేకించగా, 13 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

లాభాలు ఫుల్..జీతాల పెంపు నిల్

(మొదటిపేజీ తరువాయి)



వరుసగా 4.8 శాతం, 6.2 శాతం, 5.5 శాతం, 6.7 శాతం మరియు 5.4 శాతం పెరిగింది. ఉద్యోగుల వేతన పెంపునకు సంబంధించి ఏదైనా కొంత చేయాలని ఫిక్కీ, క్వ్యాస్ రిపోర్ట్‌ను ఉద్దేశించి చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ వి అనంత నాగేశ్వరన్ భారత కార్పొరేట్లకు సూచించారు. "ధరల పెరుగుదల లేదా ద్రవ్యోల్బణం కోసం సర్దుబాటు చేసినప్పుడు నిజమైన ఆదాయాలలో తగ్గుదల ఉంటే అది కార్మికులను మరింత దిగజార్చనుంది. ఇది స్వీయ విధ్వంసానికి దారి తీస్తుంది. దీనిపై భారత కంపెనీలు దృష్టి సారించాలి." అని అనంత నాగేశ్వరన్ సూచించారు. కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం లేదా కార్మికులను తగినంతగా తీసుకోకపోవడమూ ఆర్థిక వ్యవస్థకు హానికరంగ మారుతుందన్నారు.

ఐదేండ్లలో రూ.3 లక్షల కోట్ల లబ్ది

ఉద్యోగులకు ఒక్క అంకె శాతం వేతనాలు పెంచడంలో ఒక్కటికి నాలుగు సార్లు ఆలోచించే కార్పొరేట్ కంపెనీలు గడిచిన ఐదేండ్లలో ప్రభుత్వ పన్ను తగ్గింపుతో లక్షల కోట్ల ఆదాయాలను వెనకేసుకున్నాయి. మోడీ సర్కార్ రెండో దఫా అధికారంలోకే రాగానే 2019లో కార్పొరేట్లకు భారీగా పన్నులు తగ్గిస్తూ సంస్కరణలు చేసింది. దీంతో గడిచిన ఐదేండ్లలో బడాబాబులకు రూ.3.14 లక్షల కోట్లు ఆదా అయ్యింది. ఆ మొత్తం ప్రభుత్వ ఖజానకు గండి పడినట్లయ్యింది. మరోవైపు పారిశ్రామిక వర్గాలకు ఇతర ప్రోత్సాహకాలు అందిస్తూనే ఉంది. సంపద ఒక్క చోట పోగు పడటం, ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు పెంచకపోవడం వల్ల వినిమయం పడిపోయి.. దేశ ఆర్థిక వ్యవస్థ మందగించడానికి దారి తీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అల్లు అర్జున్ అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అల్లు అర్జున్ రావటం వల్లే ఒకరు చనిపోయారని, దీనికి కారణం అయనే అంటూ పోలీసుల తరపున వాదనలు వినిపించారు లాయర్లు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పిచ్చింది. దాంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. దీనిపై అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేసింది. ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి చివరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టుకే వెళ్లాలని సూచించారు. కోర్టు ఉత్తర్వుల కాపీలను ఆయన తరపున లాయర్లు జైలు అధికారులకు అందజేయడం.. ఆన్‌లైన్ కావడంలో ఆలస్యం కావడం.. ప్రక్రియ పూర్తికానందున రాత్రి అయినా అల్లు అర్జున్ విడుదల కాలేదు. ఈ క్రమంలో జైలు వద్ద అభిమానులు పెద్దఎత్తున గుమికూడగా పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం విడుదల కానున్నారని సమాచారం.

ఆయన రావడం వల్లే తొక్కిసలాట జరిగింది : సీపీ

అల్లు అర్జున్ థియేటర్‌కు రావడం వల్లే అక్కడ తొక్కిసలాట జరిగిందని నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ నెల 4న సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రిమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆయన స్పందించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను అరెస్టు చేశామని తెలిపారు.

కేసు వాపస్ తీసుకుంటా : మృతురాలి భర్త

రేవతి మృతి కేసులో అల్లు అర్జున్ అరెస్టు కాగా ఆమె భర్త భాస్కర్ స్పందించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ రోజు తన కుమారుడు శ్రీతేజ పుష్ప సినిమా చూడాలని పంతం చేయడంతో సంధ్య థియేటర్‌లో సినిమా చూడటానికి కుటుంబ సభ్యులం వెళ్లామని తెలిపారు. అల్లు అర్జున్ రావడంలో ఆయన తప్పేం లేదని.. తన భార్య మృతికి ఆయనకు సంబంధం లేదని అన్నారు. అల్లు అర్జున్ అరెస్టు విషయం కూడా ప్రసార మాధ్యమాల్లో చూసానని, పోలీసులు తనకు సమాచారం ఇవ్వలేదని అన్నారు. అవసరమైతే కేసు వాపస్ తీసుకుంటానన్నారు.

వీసీలతో త్రిసభ్య కమిటీ నియామకం

(మొదటిపేజీ తరువాయి)

విశ్వవిద్యాలయం (ఓయూ) వీసీ మొలగారం కుమార్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) వీసీ అల్తాఫ్ హుస్సేన్ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు అదనపు నిపుణులు, వారి నైపుణ్యం ఆధారంగా కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. ఆ కమిటీ అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియ ఏ విధంగా చేపట్టాలనేది అధ్యయనం చేసి రెండువారాల్లోగా నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును రూపొందించింది. అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపించింది. ఆ బిల్లు వల్ల విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని ప్రొఫెసర్ల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపించారు. ఇప్పటి వరకు ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదించలేదు, తిరస్కరించలేదు. దీంతో తెలంగాణ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. తాజాగా ముగ్గురు వీసీలతో నియమించిన కమిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుతోపాటు ఇతర అంశాలను పరిశీలించి నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. అంటే అధ్యాపక పోస్టుల భర్తీకి విశ్వవిద్యాలయం యూనిట్‌గా పరిగణించాలా? అనేది పరిశీలిస్తుంది. లేదంటే రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా పరిగణించి టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలా? అనేది కూడా అధ్యయనం చేస్తుంది. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలిస్తుంది. వాటి ఆధారంగా తెలంగాణలో ఏ విధానాన్ని పాటిస్తే వర్సిటీలకు మేలు కలుగుతుంది, అధ్యాపకుల పోస్టుల భర్తీ ప్రక్రియ న్యాయ వివాదాలు లేకుండా జరుగుతుందనేది ఆ కమిటీ పరిశీలించి నివేదికను సమర్పిస్తుంది. దాన్ని ఉన్నత విద్యామండలి పరిశీలించి ప్రభుత్వ ఆమోదానికి సిఫారసు చేస్తుంది. రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాల పరిధిలో మొత్తం 2,825 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 765 (27.08 శాతం) మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (72.92 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను గత ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. రాష్ట్రంలో మొదటి విడతలో 1,061 అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతి ఇస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం 2017, నవంబర్ 25న ఉత్తర్వులను జారీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ పోస్టులను భర్తీ చేయలేదు. ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏండ్లకు పెంచే అంశాన్ని కూడా పరిశీలించి నివేదిక ఇస్తుంది. కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం (సీఏఎస్) పదోన్నతులకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించేందుకు ఉన్నత విద్యాశాఖలోని యూజీసీ నిబంధనలు, జీవో నెంబర్ 15ఉ అనుగుణంగా బోధనా సిబ్బంది నియామకాలకు విధివిధానాలను తయారు చేస్తుంది. శుక్రవారం హైదరాబాద్‌లో వీసీల సమావేశాన్ని ఉన్నత విద్యామండలి నిర్వహించింది.

విద్యాప్రమాణాల పెంపు లక్ష్యం

విశ్వవిద్యాలయాలు ఇప్పటికే ఉన్న అనుబంధ ప్రక్రియలు, సంస్థాగత ర్యాంకింగ్‌లను మెరుగుపర్చడానికి, నాణ్యమైన విద్యను అందించడానిఇ, విద్యాప్రమాణాలను పెంచడానికి, జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో విశ్వవిద్యాలయాలను సమన్వయం చేసేందుకు ఒక కమిటీని ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది. విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ఆర్థిక పరమైన, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించిన ఇబ్బందులు, సవాళ్లను వీసీలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్ మాట్లాడుతూ పరిశ్రమల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్)తోపాటు ఎంపీల్యాడ్ నిధులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ నిధుల అవకాశాలను వీసీలు అన్వేషించాలని కోరారు. ఈ చర్యలు వర్సిటీ బడ్జెట్‌లకు అనుబంధంగా, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి పరిశోధనలను ప్రోత్సహించడానికి అకడమిక్ ఎక్స్‌లెన్స్‌ను పెంచడానికి దోహదపడుతుందని వివరించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. సరసమైన ఖర్చుతో పేదలందరికీ ఉన్నత విద్యను అందిస్తామని చెప్పారు. మార్కెట్ అవసరాలు, పరిశ్రమలకు ఉపయోగపడేలా డిగ్రీ పాఠ్యాంశాలను మారుస్తామని వివరించారు. ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. ఈ పాఠ్యాంశాల సవరణను పర్యవేక్షించడానికి ఉన్నత విద్యామండలి చైర్మెన్, వైస్‌చైర్మెన్లు, కార్యదర్శి నేతృత్వంలో కోర్‌కమిటీలను ఏర్పాటు చేశామని వివరించారు. ఉన్నత విద్యారంగంలో భావితరాలు విలువలతో కూడిన విద్యను అందించడానికి టీశాట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందిస్తామనీ, పరిశ్రమలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ వీసీ ఎం కుమార్, కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్, ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్, ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్, టీయూ వీసీ టి యాదగిరిరావు, మహిళా విశ్వవిద్యాలయం వీసీ ధనావత్ సూర్య ధనుంజయ్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ ఘంటా చక్రపాణి, తెలుగు విశ్వవిద్యాలయం వీసీ వి నిత్యానందరావు, జేఎన్ఏఎఫ్ఏ యూ తరపున ఎం వినోద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రూల్ రూలే..

రాజ్యాంగం, సామాన్య ప్రజలతో పెట్టుకుంటే కచ్చితంగా జైలుకే

హీరో అల్లు అర్జునే కాదు ఎంతటి వారైనా తప్పంటే వదిలేది లేదు

ఆయన అరెస్టుపై ప్రశ్నిస్తున్న గొంతులు..మహిళ మృతిపై ఎందుకు స్పందించట్లేదు?

రియల్ ఎస్టేట్ వ్యాపారిలాగే ఫిల్మ్ స్టార్‌కు సినిమా ఒక బిజినెస్

బీఆర్ఎస్ ది రాజుల తల్లి...మా తెలంగాణ తల్లి రైతుల తల్లి

బీజేపీ అసలు ఎజెండాను ప్రజల ముందు పెట్టాలి :

ఎజెండా ఆజ్ తక్ -2024 స్పెషల్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం దేశ ప్రధానికైనా, సామాన్యుడికైనా ఒకే చట్టం వర్తిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనతో పెట్టుకుంటే వదిలేస్తానని... కానీ రాజ్యాంగం, సామాన్య ప్రజలతో పెట్టుకుంటే కచ్చితంగా జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. క్రైం చేసింది ఎవరన్నదే తమకు ముఖ్యమని, వారు సినీ స్టారా? పొలిటికల్ స్టారా? అన్నది తమకు అవసరం లేదన్నారు. స్టార్లకు తాను ఇచ్చేది, వారి నుంచి తీసుకునేది ఏమీలేదని క్లారిటీ ఇచ్చారు. ఏడాది పాలనలో తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని తిరిగి తెచ్చామని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ 'ఎజెండా ఆజ్ తక్ -2024' స్పెషల్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, యాంకర్ రాహుల్ కన్వల్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. హీరో అల్లు అర్జున్ అరెస్టుకు గల కారణాలను వివరించారు. 'పుష్ప-2 రిలీజ్ రోజు బెనిఫిట్ షోకు తమ ప్రభుత్వం అనుమతించింది. ఈ షోకు రూ. 300 టికెట్‌ను రూ.1,300కు కేటా యించారు. ఈ షో ప్రదర్శించిన థియేటర్ వద్ద ఎలాంటి ఏర్పాట్లు లేకుండానే హీరో అల్లు అర్జున్ వెళ్లారు. అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కొడుకు 13 రోజులుగా మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ వ్యవహారంలో క్రిమినల్ కేసులు నమోదు చేసిన తెలంగాణ పోలీసులు థియేటర్ యాజమాన్యంతో పాటు పలువురిని అరెస్ట్ చేశారు. అయితే 10 రోజుల తర్వాత అల్లు అర్జున్ ఇంటికి పోలీసులు వెళ్లారు. హీరో కూడా పోలీసులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తర్వాత ఆయనను కోర్టులో ప్రొడ్యూస్ చేశారు. అనంతరం కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.' అని వివరించారు. ఇదంతా పక్కన బెడితే... ఈ ఘటనలో ఒక ప్రాణం పోయిన విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఒక మహిళ మరణించిన తర్వాత కూడా కేసులు పెట్టకపోతే, ప్రజలు ఎలా స్వాగతిస్తారని ప్రశ్నించారు. తమ పాలనలో 'సినిమా హీరోకు ఒక రాజ్యాంగం, సామాన్యుడికి మరో రాజ్యాంగం' అనే చర్చ మొదలవుతోందని చెప్పారు. టాప్ హీరోలు సంజయ్ దత్, సల్మాన్ ఖాన్‌లు ఎందుకు జైలుకు పోయారో దేశ ప్రజలకు తెలుసన్నారు.

హీరో హంగామాతోనే మహిళ మృతి ఘటన

హీరో అల్లు అర్జున్ ఒక సామాన్యుడిలా కార్‌లో వెళ్లి సినిమా చూసి వెళ్లిపోతే అసలు సమస్యే ఉండేది కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హీరో అలా కాకుండా కారు ఎక్కి అరుస్తూ, ఫ్యాన్స్‌లో హంగామా సృష్టించారని తెలిపారు. దీంతో పరిస్థితులు అదుపు తప్పి, తొక్కిసలాట జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఏ11గా గుర్తించినట్టు చెప్పారు. మృతి చెందిన మహిళ మరణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి ఎవరు సమాధానం ఇస్తారని, తొమ్మిందేండ్ల బాబు చావుబతుకుల మధ్య పోరాడుతున్నాడని వివరించారు. ఇందులో ప్రభుత్వం, పోలీసుల బాధ్యత ఏదో మీరే చెప్పాలన్నారు. 'సొంతంగా అది అల్లు అర్జున్ చిత్రం. అయన కావాలంటే స్టూడియోలో స్పెషల్ షో కూడా చూడచ్చు. ఇంట్లో హోం థియేటర్లో కూడా చూడచ్చు.' అని అన్నారు. అలా కాకుండా ప్రజల్లోకి వెళ్లి చూడాలంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా అక్కడ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి సహకరించాలని చెప్పారు. ఎవరి సమాచారం లేకుండా సీఎంగా తాను కూడా ఏదైనా కార్యక్రమానికి హాజరైతే... తనపై కూడా కేసు నమోదు చేసే ఆస్కారం ఉంటుందన్నారు.

చుట్టమైనా పక్షపాతం చూపలే

ప్రెస్ మీట్‌లో అల్లు అర్జున్ సీఎంగా తన పేరు మరిచిపోయినందుకు అరెస్ట్ చేశారనే వార్తల్లో నిజం లేదని చెప్పారు. అల్లు అర్జున్ చిన్నప్పటి (బఛ్ పన్) నుంచి తనకు తెలుసని సీఎం అన్నారు. అలాగే తాను అర్జున్‌కు పరిచయమేనని గుర్తు చేశారు. మెగాస్టార్ చిరంజీవికి అల్లు అర్జున్ మేనల్లుడని, ఆ చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నేత అని గుర్తు చేశారు. అలాగే అల్లు అర్జున్ మామ చంద్ర శేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ మనిషేనని అన్నారు. అంతేకాకుండా చంద్రశేఖర్ రెడ్డి తరపున అల్లు అర్జున్ తనకు చుట్టం వరుస అవుతారని వివరించారు. చుట్టరికం ఉన్నా, సీఎం బంధువైనా... ఈ వ్యవహారంలో పోలీసులు చట్టాన్ని ఫాలో అయ్యారని స్పష్టత ఇచ్చారు. సీఎంగా, హోం మంత్రిగా రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య వచ్చినప్పుడు నివేదికను పోలీస్ శాఖ నుంచి కోరడంలో తప్పేముందని ప్రశ్నించారు. చట్ట ప్రకారం ఎవరైనా ఆందోళన చేయొచ్చని, అనుమతి లేకుండా ఆందోళనకు దిగితే జైలు వెళ్లాల్సిందే అని ఆయన హెచ్చరించారు.

ఒక మహిళ మరణం మీకు పట్టదా....?

'ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినందుకు ఇంతలా ప్రశ్నిస్తోన్న మీరు ఒక మహిళ ప్రాణం పోయిందని కనీసం ఒక్క ప్రశ్న అడగడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి కాస్తంత అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరణించిన మహిళ కుటుంబ ఆర్థిక పరిస్థితి, 11 రోజులుగా కోమాలో ఉండి, చావు బతుకుల మధ్య ఉన్న ఆమె కొడుకు గురించి కనీసం ఆలోచించడం లేదని అన్నారు. ఫిల్మ్ స్టార్‌కు సినిమా ఒక బిజినెస్ అని, డబ్బులు పెట్టి డబ్బులు సంపాదించుకుంటారని చెప్పారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి అమ్ముకొని డబ్బులు సంపాదిస్తారన్నారు. అంతేకానీ పాకిస్థాన్ బార్డర్‌కు వెళ్లి... దేశం కోసం గెలిచి వచ్చారా?' అని ప్రశ్నించారు. దీంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న గెస్ట్‌లు సీఎం స్పీచ్‌కు మద్దతు తెలుపుతూ చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ బాధ్యత నాదే

హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి గురించి ఆ రాష్ట్ర నేతల్ని అడగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ రాష్ట్రాల్లో ఎన్నికలను తాను దూరం నుంచి వీక్షించినట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రానికి తాను బాధ్యత వహిస్తానని(తెలంగాణ కో మే జిమ్మేదారి), దేశానికి నేనెలా బాధ్యత తీసుకోగలను(మే కైసే దేశ్ కా జిమ్మెదారి లేలూ) అని క్లారిటీ ఇచ్చారు. మహారాష్ట్ర, హర్యానా గురించి తాను స్టడీ చేయలేదని, మరోసారి ఇలాంటి ప్రోగ్రాంకు పిలిస్తే స్టడీ చేసి వస్తానంటూ నవ్వులు కురిపించారు. తాజా ఎన్నికల్లో ఓటమిపై పార్టీ అగ్రనేత రాహుల్‌తో పోస్ట్‌మార్టం చేస్తే బాగుంటుంది కానీ... ఆజ్ తక్ సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ కన్వల్‌తో పోస్ట్‌మార్టం చేస్తే ఏం బాగుంటుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

> **ఆర్ఆర్ ట్యాక్స్ పై ఒక్క ఆధారమైనా చూపండి : ప్రధాని మోడీకి సవాల్**
>
> రాహుల్, రేవంత్ ట్యాక్స్ (ఆర్ఆర్ ట్యాక్స్) పేరుతో ఆరోపణలు చేస్తోన్న ప్రధాని మోడీ ఇందుకు సంబంధించి ఒక్క ఎవిడెన్స్ ఉన్నా చూపాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. బీజేపీ నేతగా ఆయన ఇలాంటి ఆరోపణలు చేస్తే బాగుండేది కానీ, దేశానికి ప్రధానిగా ఉండి ఈ కామెంట్స్ చేయడం సరికాదని చురకలంటించారు. ఎన్నికల టైంలో ఇలాంటి కామెంట్స్‌తో ప్రజల్ని మభ్య పెట్టవద్దన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్... తనను హత్య చేసేందుకు పాకిస్తాన్, ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులకు సుపారీ ఇచ్చారని వ్యాఖ్యానించడం మోడీ విజ్ఞతకే వదిలేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటివి నిజమే అయితే దర్యాప్తు చేయాలి కానీ, నిందలు వేయడం కాదన్నారు.

బీజేపీ అసలు ఎజెండాను ప్రజల ముందు పెట్టాలి

దేశం, రైతులు, వివిధ వర్గాల అభివృద్ధి కోసం పాటుపడని బీజేపీ అసలు ఎజెండాను ప్రజల ముందు పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ చెప్పేది ఒకటైతే, చేసేది మరొకటని విమర్శించారు. ఈ తేడాను ప్రజలకు అర్థమయ్యేలా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచిస్తానన్నారు. అదే తెలంగాణ, కర్నాటకలో పార్టీ గెలుపునకు సహకరించిందని పరోక్షంగా వివరించారు. తనకన్నా ముందు తాను కూర్చున్న సీట్లో గెస్ట్‌గా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ కుర్చున్నారని చెప్పారు. ఆయన మూడు సార్లు మధ్యప్రదేశ్ సీఎంగా ఉన్నారని గుర్తు చేశారు. అయితే... మోడీ సర్కార్ తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో దాదాపు 16 నెలలు రైతులు ఆందోళన చేశారని గుర్తు చేశారు. ఈ రైతు ఉద్యమంలో 750 మంది ప్రాణాలు అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ మరణించిన బాధిత కుటుంబాలను కలిసేందుకు కూడా మోడీ ఒక్క సారి ప్రయత్నం చేయలేదన్నారు. ఇవేమి చేయకుండా తెచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించి, క్షమాపణల పేరుతో ఓట్లు అడుక్కున్నారని విమర్శించారు. కేంద్ర మంత్రి కొడుకు యూపీలో రైతులపై వాహనం ఎక్కించి హత్య చేసిన విషయం అందరికీ తెలుసునన్నారు. ప్రస్తుతం ఆ కేసు ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ అసలైన బీజేపీ రంగు, ముఖాన్ని ప్రజలకు తెలియజేస్తేచాలని ప్రజలే ఆ పార్టీని ఓడిస్తారని, కాంగ్రెస్ ఓడించాల్సిన అవసరం లేదని అన్నారు.

మోడీ గ్యారెంటీ ఏమైంది ?

స్విస్ బ్యాంక్‌లోని నల్లధనం తెచ్చి ప్రతి పేద వాడి అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తానన్నా ప్రధాని మోడీ గ్యారెంటీ ఏమైందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 ఏండ్లైనా ఆ హామీని మోడీ, బీజేపీ సర్కార్ ఎందుకు నిలబెట్టుకోలేదని నిలదీశారు. కానీ ఏడాది కాలంలో ఎంతో సమర్థవంతంగా పాలిస్తోన్న తమ సర్కార్‌ను ఇన్ని ప్రశ్నలు వేస్తున్నారని చురకలంటించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ పక్కా ఇండ్లు ఇస్తామని బీజేపీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మరి ఎంత మంది పేదలకు ఇచ్చిందో వెల్లడించాలన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

ఏ రాష్ట్రంలో రుణమాఫీ చేశారో చెప్పాలి

తాము అధికారంలోకి వచ్చిన తొలి పది నెలల్లో 25,35,000 మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి నిర్ణయం తీసుకుంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో ఇంత పెద్ద మొత్తంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. కనీస మద్దతు ధరతో పాటు పంటకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఏడాది కాలంలో తమ సర్కార్ 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. రాష్ట్రంలోని మహిళకు ఉచిత బస్సు ప్రయాణాలకు గానూ ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు చెల్లించిందన్నారు. మహిళలకు ఫ్రీ రైడ్‌తో మెట్రోకు నష్టం వాటిల్లుతుందన్న విమర్శలను సీఎం ఖండించారు. హైదరాబాద్ సిటీలో కేవలం సెలెక్టెడ్ రూట్లలో 69 కిలో మీటర్లు మెట్రో మార్గం ఉందన్నారు. కానీ మహిళలకు ఫ్రీ బస్సు రైడ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చామని, ఇందులో ఎంతమంది మెట్రోలో వెళ్లకుండా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో మెట్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ ఓ) పొలిటికల్ మోటివేటెడ్ స్టేట్మెంట్ ఇచ్చారన్నారు. ఇతర పార్టీలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించారని, అందుకే ఆయనను అరెస్ట్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. దీంతో ఆయన ముంబై పారిపోయాడని చెప్పారు.

తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్యం అందించాం

తమ ఏడాది పాలనలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని అందించామని సీఎం అన్నారు. ఇదే బీఆర్ఎస్‌కు తమ ప్రభుత్వానికి ఉన్న తేడా అన్నారు. కేసీఆర్ హయాంలో ప్రజా భవన్‌ను గడిగా మల్చుకొని పాలిస్తే... తాను సీఎంగా ప్రమాణం చేసిన వెంటనే ఆ గడీ గేట్లను బద్దలు కొట్టామన్నారు. ఏ కష్టం ఉన్నా ప్రజలు తమ దరఖాస్తును నేరుగా తన ఇంటికి వచ్చి అందించవచ్చన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో కనీసం 10 రోజులు కూడా సెక్రెటేరియట్‌కు వెళ్లలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఇన్ స్టాల్మెంట్ రూపంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చేవని... తమ ప్రభుత్వం ఒకటవ తేదీన జీతాలు ఇస్తుందన్నారు. ఇదే కాంగ్రెస్ సర్కార్ ఫస్ట్ గెలుపని చెప్పారు. దేశంలోనే ఈ ఏడాది తెలంగాణ లో అత్యధికంగా కోటి. 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేశామన్నారు. రైతులకు అందిస్తోన్న బోనసే ఈ విజయానికి కారణమన్నారు. అలాగే రాష్ట్రంలో మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన, 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.

వైబ్రెంట్ గుజరాత్ వర్సెస్ రైజింగ్ తెలంగాణ

వైబ్రాంట్ గుజరాత్ కు పోటీగా రైజింగ్ తెలంగాణ పేరుతో కౌంటర్ ప్రాడెక్ట్ ను షురూ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది కాలంలో వైబ్రాంట్ గుజరాత్‌ను వెనక్కి నెట్టి... రైజింగ్ తెలంగాణను ముందుకు తీసుకెళ్తామన్నారు. బాస్ రాహుల్ గాంధీ, తన లైన్ ఒక్కటే అన్నారు. అర్థం చేసుకోవడంలో పొరపడుతున్నట్లు చెప్పారు. అదానీ, బిర్లా.. ఎవరైనా పోరాడే గ్రౌండ్ ఒక్కటే ఉండాలని... అందరికీ సమాన అవకాశాలు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. ముంబయి ఎయిర్ పోర్ట్‌ను తెలుగు ప్రాంతానికి చెందిన జీవికె కంపెనీ నిర్మించిందన్నారు. కానీ, ఈడీ, ఇన్ కం ట్యాక్స్, సీబీఐ జీవికె పై రైడ్స్ చేసి కేసులు పెట్టాయని... ముంబై ఎయిర్ పోర్ట్‌ను అదానీకి అప్పగించగానే ఆ కేసులు మాఫీ అయ్యాయని ఆరోపించారు. నిజంగా అమెరికా ఆరోపణల్లో నిజం లేకపోతే అదానీ ముడుపుల వ్యవహారంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) వేయడంలో ప్రధాని మోడీకి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

మాది రైతుల తల్లి...

బీఆర్ఎస్ హయాంలో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం రాజుల తల్లిగా ఉందని సీఎం విమర్శించారు. ఇటీవల తమ సర్కార్ ఆవిష్కరించిన విగ్రహం రైతుల తల్లిగా ఉందని అభివర్ణించారు. తాము రైతుల బిడ్డలమని, అందుకే రైతుతల్లి కన్న బిడ్డగా... అమ్మను రూపొందించుకున్నామని చెప్పారు. అందుకే విగ్రహాన్ని మార్చినట్టు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహంలోని చేయి... కాంగ్రెస్ పార్టీ సింబల్ 'హస్తం' గుర్తును పోలి ఉందన్న విమర్శలను కొట్టి పారేశారు. బీజేపీ చెప్పుకునే భారత మాతా చిత్రం, గౌతమ బుద్ధుడు, షిర్డీ సాయిబాబా విగ్రహాల్లోనూ ఇదే రీతిలో హస్తం ఉంటుందన్నారు.

నవచిత్రం

ఆద్యంతం వినోదభరితం



వెంకటేష్

వెంకటేష్ చాలా సినిమాల్లో పోలీసు పాత్రలు పోషించినప్పటికీ ఆయన హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'లో క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. సినిమాలోని మేజర్ పార్ట్ ఎక్స్ పోలీసుగా, ఫ్యామిలీ మ్యాన్‌గా కనిపించనున్నారు' అని మేకర్స్ తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. శుక్రవారం వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సెకండ్ సింగిల్- 'మీను..' ప్రోమోని రిలీజ్ చేశారు. ప్రోమోలో వెంకటేష్ తన ఎక్స్ లవర్ మీను (మీనాక్షి చౌదరి)ని సరదాగా ఆటపట్టిస్తూ, అతని భార్యతో (ఐశ్వర్య రాజేష్) కూడా ఉల్లాసంగా ఉండే ఇంటి వేడుకను ప్రజెంట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ ఇద్దరూ సాంప్రదాయ దుస్తులలో కనిపిస్తుండగా, మీనాక్షి ట్రెండీ కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. స్టైలిష్ కాప్‌గా వెంకటేష్ అద్భుతమైన ట్రాన్స్ ఫర్మేషన్ ప్రోమోలో వండర్ ఫుల్ మూమెంట్. జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ సినిమా అందరినీ ఆద్యంతం నవ్విస్తుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.



సరికొత్త అనుభూతినిచ్చే 'సంబరాల ఏటిగట్టు'

హీరో సాయి దుర్గ తేజ్ తాజాగా నటిస్తున్న చిత్రానికి 'సంబరాల ఏటిగట్టు' అనే ఆసక్తికర టైటిల్‌ని మేకర్స్ ఖాయం చేశారు. 'హనుమాన్' వంటి సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

టైటిల్ రివీల్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న హీరో రామ్ చరణ్ 'కార్నేజ్' టీజర్‌ను లాంచ్ చేశారు. కార్నేజ్ వీడియో సాయి దుర్గ తేజ్ విధ్వంసక, ఇంటెన్స్ క్యారెక్టర్‌కు స్నీక్ పీక్ అందిస్తోంది. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ వచ్చే ఏడాది సెప్టెంబర్ 25న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా హీరో రామ్ చరణ్ మాట్లాడుతూ,'తేజ్ ప్రతి క్యారెక్టర్‌కి తపన పడతాడు. కష్టపడతాడు. అందరికీ ఒకటే మాట చెబుతున్నా. తేజు ఊచకోత ఎలా ఉంటుందో ఈ సినిమాతో చూడబోతున్నారు. అవుట్ స్టాండింగ్ విజువల్స్. రోహిత్‌కి ప్రత్యేకంగా థాంక్స్ చెప్తున్నాను. తను ఫస్ట్ సినిమా చేస్తున్నట్టుగా లేదు. చాలా అద్భుతంగా ఉంది. తేజ్ మీద ఇంత పెద్ద బడ్జెట్ పెడుతున్నందుకు నిర్మాతలు నిరంజన్, చైతన్యకి ఆల్ ది వెరీ బెస్ట్. ఈ సినిమాతో చాలా పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి మంచి న్యూస్ కూడా వినిపించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నరేష్‌కి 'రంగస్థలం'లాంటి సినిమా

హీరో అల్లరి నరేష్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బచ్చల మల్లి'. సుబ్బు మంగాదేవి దర్శకుడు.

అమృత అయ్యర్ హీరోయిన్. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు.

క్రిస్మస్ సందర్భంగా ఈ సినిమా ఈనెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత రాజేష్ దండా మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.



రాజేష్ దండా

- ఇది క్యారెక్టర్ డ్రివెన్ సినిమా. 1980లో జరిగే కథ. ఇది రియల్ లైఫ్ స్టోరీ కాదు. మా డైరెక్టర్‌ది తుని. అదే ఊర్లో బచ్చలమల్లి అనే ఒక వ్యక్తి ఉన్నారు. కేవలం ఆయన పేరుని మాత్రమే ఈ సినిమా కోసం తీసుకున్నాం. ఇది పూర్తిగా ఫిక్షనల్ స్టోరీ. రామ్ చరణ్‌కి 'రంగస్థలం' ఎలానో నరేష్‌కి 'బచ్చలమల్లి' అలాంటి సినిమా అవుతుంది. సినిమా అద్భుతంగా వచ్చింది.
- సినిమా చూసి ఇది నరేష్ 2.0 అని ఫీల్ అవుతారు. ఆయన నట విశ్వ రూపాన్ని చూస్తారు. లైఫ్‌లో తప్పులు చేయొచ్చు. కానీ సరిదిద్దుకోలేని తప్పులు చేస్తే ఎలా ఉంటుందో ఇందులో చూపించాం. మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్‌ని నరేష్ చేశారు. సినిమాలో ఎమోషన్స్ చాలా అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ సుబ్బు చాలా కసితో సినిమా చేశాడు.
- ఈ సినిమాలో విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ వన్ అఫ్ ది హైలెట్. పాటలు ఇప్పటికే జనాల్లోకి వెళ్ళాయి. సినిమా చూసిన తర్వాత ఇంకా బాగా కనెక్ట్ అవుతారు. డిఓపి రిచర్డ్ ఎం నాథన్, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మకడలి, ఫైట్ మాస్టర్ పృథ్వీ పనితనం ప్రధాన ఆకర్షణ అవుతుంది. ఇవన్నీ సినిమాని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళాయి.
- సందీప్ కిషన్‌తో చేస్తున్న 'మజాకా' నాకు చాలా ఇష్టమైన సినిమా. అలాగే కిరణ్ అబ్బవరం సినిమా ఫిబ్రవరి నుంచి స్టార్ట్ అవుతుంది. ఒక పాన్ ఇండియా సబ్జెక్ట్ కుదిరింది. అలాగే నరేష్‌తో 'సామజవరగమణ' లాంటి కథతో సినిమా ఉంటుంది. వీటి గురించి త్వరలోనే చెబుతాను.

ఆటలు

ఆస్ట్రేలియా కంచుకోట గబ్బా. 2021లో భారత్ ఇక్కడ ఆడిన టెస్టులో చరిత్ర తిరగరాసింది. అసమాన విజయం అందుకుని ఔరా అనిపించింది. 2024లోనూ గబ్బా టెస్టు ముంగిట గతంలో తరహాలోనే ఒత్తిడిలో పడింది. సీనియర్ బ్యాటర్లు అంచనాలు అందుకోవటం లేదు. ఆడిలైడ్‌లో పేసర్లు ఆశించిన ప్రదర్శన చేయలేదు. మరి, ఇప్పుడు మనోళ్లు ఏం చేస్తారనేది ఆసక్తికరం. భారత్, ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు నేటి నుంచి ఆరంభం.

పుంజుకుంటారా?

- విజయంపై కన్నేసిన టీమ్ ఇండియా
- ఆధిక్యం కోసం ఆతిథ్య ఆసీస్ తహతహ
- నేటి నుంచి గబ్బాలో మూడో టెస్టు

ఉదయం 5.50 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-బ్రిస్బేన్

భారత్, ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సమరం గబ్బాకు చేరుకుంది. 1-1తో సమవుజ్జీలుగా బ్రిస్బేన్‌లో అడుగుపెట్టిన ఇరు జట్లు.. ఇక్కడ ఆధిక్యం కోసం అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. పెర్త్ టెస్టు ఓటమి నుంచి ఆసీస్ పుంజుకోగా.. ఆడిలైడ్ టెస్టు ఓటమి నుంచి పుంజుకునేందుకు టీమ్ ఇండియా ఎదురుచూస్తుంది. ఇరు జట్ల బ్యాటింగ్ లైనప్‌లు కాస్త బలహీనంగా కనిపిస్తున్నా.. కమిన్స్, స్టార్క్, హాజిల్‌వుడ్... బుమ్రా, సిరాజ్, ఆకాశ్ పేస్ త్రయం మెరుపులపైనే గబ్బా ఫలితం ఆధారపడి ఉంది.

రోహిత్ మెరిసేనా?

భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ నిలకడగా విఫలం అవుతున్నారు. పెర్త్ టెస్టులో కోహ్లి సెంచరీతో మెరువగా.. రోహిత్ శర్మ వైఫల్యం కొనసాగుతుంది. ఈ ఏడాది మార్చిలో రోహిత్ టెస్టు శతకం సాధించాడు. ఆ తర్వాత 12 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 142 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 52 కాగా.. సగటు 11.83. నాయకుడిగా తనదైన మార్క్ చూపించే రోహిత్ శర్మ ఇప్పుడు ఆ మేనియా కోల్పోయినట్టు కనిపిస్తున్నాడు. నెట్స్‌లో డిఫెన్స్‌పై ఎక్కువ దృష్టి నిలిపిన హిట్‌మ్యాన్.. గబ్బాలో మళ్లీ ఓపెనర్‌గా కనిపించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. విరాట్ కోహ్లి సైతం పెర్త్ జోరు కొనసాగిస్తే బ్రిస్బేన్‌లో భారత్‌కు తిరుగుండదు. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. పేస్‌కు అనుకూలించే పిచ్‌పై ఈ ఇద్దరు బ్యాటర్లు భారత్‌కు కీలకం కానున్నారు. రిషబ్ పంత్, నితీశ్ కుమార్ రెడ్డి నిలకడగా రాణిస్తున్నారు. ఆసీస్ పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. టాప్ ఆర్డర్ మంచి ఆరంభం అందిస్తే.. చివర్లో పంత్, నితీశ్ తమదైన జోరు చూపించగలరు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అశ్విన్ స్థానంలో వాషింగ్టన్ సుందర్, మూడో పేసర్‌గా హర్షిత్ రానా స్థానంలో ఆకాశ్ దీప్ తుది జట్టులోకి రానున్నారు. 2021 గబ్బా టెస్టులో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన రిషబ్ పంత్ ఈ టెస్టులోనూ ఆ ప్రదర్శన పునరావృతం చేస్తాడని జట్టు మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది.



జోరుమీదున్న ఆసీస్

ఆతిథ్య ఆస్ట్రేలియా జోరుమీదుంది. పెర్త్ టెస్టులో భారీ ఓటమి చవిచూసినా.. ఆడిలైడ్‌లో లెక్క సమం చేసింది. విధ్వంసక బ్యాటర్ ట్రావిశ్ హెడ్ రెండు టెస్టుల్లోనూ రాణించాడు. భారత బౌలర్లకు హెడ్ తలనొప్పిగా మారాడు. స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్‌లను తేలిగ్గా పెవిలియన్‌కు చేర్చుతున్నా.. ట్రావిశ్ హెడ్ కొరకరాని కొయ్యగా మారాడు. గబ్బాలోనూ హెడ్ వికెట్ కోసం భారత బౌలర్లు చెమటోడ్చక తప్పదేమో!. ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్స్వీనీ మంచి ఆరంభాలను అందించటం లేదు. మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీలు సైతం రాణించటం లేదు. బ్యాటింగ్ ఆసీస్‌కు ప్రధాన సమస్యగా మారింది. జోశ్ హాజిల్‌వుడ్ గాయం నుంచి కోలుకున్నాడు. దీంతో గబ్బాలో కమిన్స్, స్టార్క్, హాజిల్‌వుడ్ త్రయం నిప్పులు చెరిగేందుకు సిద్ధమవుతోంది. ఆడిలైడ్ విజయం ఉత్సాహంలో ఆసీస్ బ్యాటర్లు సమిష్టిగా మెరిస్తే.. గబ్బాలో సైతం టీమ్ ఇండియాకు కష్టాలు తప్పవు.

పిచ్, వాతావరణం

బ్రిస్బేన్ పిచ్ సహజంగా పేసర్లకు అనుకూలం. టెస్టు మ్యాచ్ సమయంలో ఇక్కడ వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిరు జల్లులతో కూడి వర్షం కురిసే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితులతో పిచ్ నుంచి పేసర్లకు మరింత అనుకూలత లభించనుంది. చివరగా భారత్ ఇక్కడ ఆడిన టెస్టు మ్యాచ్‌లో చారిత్రక విజయం సాధించింది. 32 ఏండ్ల పాటు గబ్బాలో ఓటమెరుగని ఆస్ట్రేలియాకు నేలకు దించింది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా):

భారత్ : యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా.

ఆస్ట్రేలియా : ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్స్వీనీ, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లయాన్, జోశ్ హాజిల్‌వుడ్.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

2026 ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయనున్నలూలా



బ్రసీలియా: బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా 2026 అధ్యక్ష ఎన్నికల్లో తిరిగి పోటీ చేయనున్నారు. అధ్యక్షుని సోషల్ కమ్యూనికేషన్ సెక్రటరీ పౌలో పిమెంటా సిఎన్ఎన్ బ్రసిల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వార్తలను ధ్రువీకరించారు. మెదడు రక్తనాళాల్లో తలెత్తిన సమస్యకు చికిత్స తీసుకున్న తరువాత లూలా ఆరోగ్యంగా బాగానే ఉన్నారని పిమెంటా తెలిపారు. ఆయన దేశానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని, ప్రతిపక్షాలే ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు.

ఆరేళ్లలో రిటైరవుతా : బెర్నీ శాండర్స్



వాషింగ్టన్: వచ్చే ఆరేళ్లలో తాను రిటైరవనున్నట్లు సెనెటర్ బెర్నీ శాండర్స్ ప్రకటించారు. ఆయన ఇటీవలే అమెరికన్ పార్లమెంటుకు నాల్గవ పర్యాయం ఎన్నికయ్యారు. వచ్చే ఆరేళ్లవరకు ఆయన ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. సెనేట్‌లో ప్రొగ్రెసివ్ బ్లాక్ నాయకుడు శాండర్స్ వి దేశాల్లో అంతులేని యుద్ధాలకు మిలిటరీ బడ్జెట్‌యే కారణమని చెప్పాడు. కనీస వేతనం స్థానే సమగ్ర కార్మిక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల బదిలీ, బెయిల్ రద్దుపై విచారణ వాయిదా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల బదిలీ, బెయిల్ రద్దు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేసుల విచారణలో జాప్యంపై అఫిడవిట్ రూపంలో నివేదికను సీబీఐ, ఈడీ దాఖలు చేశాయి. కేసుల జాప్యానికి గల కారణాలను అఫిడవిట్‌లో దర్యాప్తు సంస్థలు వివరించాయి. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ ఆలస్యం అవుతోందని, వేగవంతంగా ట్రయల్ పూర్తి చేసేందుకు తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పిటిషన్ దాఖలు చేశారు. అలాగే ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని, లేకపోతే కేసుల విచారణపై తీవ్ర ప్రభావం పడుతుందని మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను శుక్రవారం జస్టిస్ అభయ్ ఎస్ ఒకా, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. సీబీఐ తరపు న్యాయవాది ఎఎస్‌జి రాశ్రే వాదనలు వినిపిస్తూ సీబీఐ, ఈడీ కేసుల స్టేటస్ వివరాలు గురువారం సాయంత్రం ఫైల్ చేసినట్టు ధర్మాసనానికి తెలిపారు. దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్ కాపీ తాము పరిశీలిస్తామని ధర్మాసనం బదులిచ్చింది. తాము కూడా పరిశీలించడానికి కొంత సమయం కావాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోరారు. సీబీఐ, ఈడీ ఇచ్చిన నివేదికలను పరిశీలించి తీర్పు ఇస్తామని జస్టిస్ అభయ్ ఎస్ ఒకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ జనవరి 10కి వాయిదా వేసింది.

ఇయుతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్న బ్రెగ్జిట్ మద్దతుదారులు

లండన్: యూరోపియన్ యూనియన్ నుండి బ్రిటన్ బయటకు రావాలని 2016 రిఫరెండమ్‌లో ఓటేసిన వారిలో అత్యధికులు ఇప్పుడు ఆ సింగిల్ మార్కెట్‌తో అనుసంధానం కావాలని కోరుకుంటున్నట్లు తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. విదేశీ సంబంధాల యూరోపియన్ కౌన్సిల్ నిర్వహించిన ఈ అధ్యయనం తాలూకు నివేదికను రెండు రోజుల క్రితం విడుదల జేశారు. ఇయులో జనాభాపరంగా అయిదు అతి పెద్ద దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, స్పెయిన్ తోబాటు బ్రిటన్‌లో దాదాపు తొమ్మిది వేల మందిని సర్వే చేసినప్పుడు ఇయు, బ్రిటన్ మధ్య సన్నిహిత సంబంధాలు ఉండాలన్న డిమాండ గట్టిగా వినిపించిందని అది తెలిపింది. ఇంగ్లీష్ చానెల్‌కు ఇరువైపులా ప్రజలు ఇయు-బ్రిటన్ మధ్య సంబంధాలను పునస్సమీక్షించాల్సిన అవసరముందని ఈ అధ్యయన నివేదిక పేర్కొంది. అలా అని ఇయులో బ్రిటన్ తిరిగి చేరిపోవాలన్నట్లుగా భావించరాదని ఆ నివేదిక తెలిపింది. 2016 బ్రెగ్జిట్ రిఫరెండమ్‌లో 55 శాతం మంది ఇయు నుంచి బ్రిటన్ బయటకు రావాలన్న డిమాండ్‌కు మద్దతిచ్చారు.

రైతన్న రంది తీర్చిన కంది

ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి

- వాణిజ్య ఆహార పంటగా సాగు చేస్తున్న రైతులు
- క్వింటాలుకు రూ.8వేలకు పైగానే..
- నారాయణపేట జిల్లాలోనే 70,365 ఎకరాల్లో సాగు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



వాణిజ్య, ఆహార పంటగా సాగయ్యేది కంది పంట. ఈ ఏడాది ఆశాజనకంగా ఉంది. దేశంలోనే పేరెన్నిక గల తాండూరు కంది నారాయణపేటలో సాగవుతోంది. దిగుబడి, కొనుగోలు ధరలు పెరగడంతో రైతులు ఆశాజనకంగా ఉన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుండగా.. క్వింటాలుకు రూ.8వేలకు పైగా ధర మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఒక్క నారాయణపేట జిల్లాలోనే 70,365 ఎకరాల్లో సాగు చేశారు. కంది పంటను లాభదాయకంగా సాగు చేస్తే.. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి తీయొచ్చని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల ఖరీఫ్‌లో ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని కంది పంట తీర్చడం రైతులకు ఊరట ఇచ్చే అంశంగా ఉంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్, దామరగిద్ధ, కోస్గి, మద్దూరు, దౌల్తాబాద్ ప్రాంతాల్లో సాగయ్యే కంది మంచి నాణ్యమైన పంటగా పేరున్నది. ఈ కంది విత్తనాన్ని మహారాష్ట్ర బదనాపూర్ నుంచి మన పూర్వీకులు తీసుకొచ్చి సాగు చేస్తున్నారు. ఈ ప్రాంత నేలలు ఈ విత్తనానికి అనుకూలంగా ఉంటాయి. నారాయణపేట జిల్లాలో 70,365 ఎకరాల్లో 44148 మంది రైతులు సాగు చేస్తుండగా, కొడంగల్‌లోనే 18000 ఎకరాలు, దామరగిద్ధ 16000, నారాయణపేట 14000 వేల ఎకరాలు సాగు చేశారు. ఊట్కూర్, నర్వ మక్తల్‌లో మరో 22 వేల ఎకరాలలో కంది పంటను వేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 11345 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 7063, వనపర్తి జిల్లాలో 6630 ఎకరాలు, గద్వాల జిల్లాలో 43364 ఎకరాలు సాగు చేస్తున్నారు. గతేడాది కంటే ఈసారి 20 శాతం సాగు పెరిగింది.

పెరిగిన దిగుబడి

ఈసారి కంది పంట దిగుబడి బాగా పెరిగింది. సాధారణంగా ఎకరాకు మూడు క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చేది కాదు. ఈసారి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ఏటా సెప్టెంబర్‌లో వర్షాలు ఉండవు. బోరు బావుల ద్వారా నీరు పారించేవారు. ఈసారి నవంబరు వరకు వర్షాలు రావడంతో కందికి అనుకూలంగా మారింది. గతేడాది క్వింటాలుకు రూ.5 వేలు ఉంటే ఈసారి రూ.8 వేలకు పైగా అమ్మకాలు జరుగుతున్నాయి. ఊట్కూరు మండలం ఎడవల్లిలో ఓ రైతు ఐదు సాళ్లకు ఐదు సంచుల కంది పంట తీశారంటే దిగుబడి ఏ స్థాయిలో పెరిగిందో తెలుస్తోంది.

అధిక దిగుబడులిచ్చే కంది పంటను సాగు చేయాలి

కంది సాగు చేసే రైతులు మంచి దిగుబడి ఇచ్చే మహారాష్ట్రకు చెందిన బదనాపూర్ విత్తనాలు వాడాలి. ముఖ్యంగా సాలు సాలుకు ఎడం పెంచి విత్తనం వేయాలి. విత్తనం వేసిన 65 రోజుల తర్వాత పై తలలు కత్తిరించాలి. జానెడుకు ఒక మొక్క ఉండేవిధంగా విత్తుకోవాలి. పూత దశలో 319 ఎకరాకు కేజీ స్ప్రే చేసి తెగుళ్ల నుంచి కాపాడుకోవాలి. రైతులు కంది పంటపై దృష్టి సారించి అధిక దిగుబడి వచ్చేలా కృషి చేయాలి.

జాన్ సుధాకర్, డీఏఓ నారాయణపేట

పంట దిగుబడి పెరిగింది



ఈసారి కంది పంట దిగుబడి పెరిగింది. ముఖ్యంగా సెప్టెంబర్‌లో వర్షాలు పడటంతో నీటి సమస్య తగ్గింది. మార్కెట్‌లో కందికి ఆశించిన స్థాయిలోనే ధర ఉన్నా.. పంట చేతికి వచ్చిన తర్వాత ధర పతనం అయ్యే అవకాశాలున్నాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి.

పుట్టి రాజు, దామరగిద్ద, నారాయణపేట

దశ దిశ మార్చడమే లక్ష్యం

'స్వర్ణాంధ్ర విజన్ 2047' ఆవిష్కరణలో చంద్రబాబు ● పరిశ్రమలు ఎక్కడొచ్చినా రైతులు భాగస్వామ్యం



స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటును ఆవిష్కరిస్తున్న చంద్రబాబు, పక్కన పవన్‌కల్యాణ్, లోకేష్ తదితరులు

అమరావతి : రాష్ట్ర దశ, దిశను మార్చి తెలుగు జాతిని ప్రపంచంలో ఉన్నతస్థానంలో నిలపడమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047 డాక్యుమెంటును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌తోపాటు మంత్రులూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మహిళలు, విద్యార్థులతో కొద్దిసేపు చంద్రబాబు మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులను పలకరించారు. స్టాళ్లను పరిశీలించారు. విజన్ డాక్యుమెంటులో భాగస్వాములైన వారితోనూ చర్చించారు. డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా అందరూ దానిపై సంతకాలు చేశారు. ఆవిష్కరణ అనంతరం సిఎం మాట్లాడుతూ దేశాన్ని అగ్రదేశంగా మార్చాలనే లక్ష్యంతో వికసిత భారత్ 2047ను కేంద్రం తీసుకొచ్చిందని, దానిలో భాగంగానే రాష్ట్రంలో విజన్ 2047 తీసుకువచ్చామని చెప్పారు. గతంలో రూపొందించిన విజన్ 2020 స్ఫూర్తితో 2047 రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ, శక్తి, ఇంధనాల వ్యయ నియంత్రణ, పరిపూర్ణ ఉత్పాదకత వంటి విధానాలతో తాజా విజన్ రూపొందించినట్లు చెప్పారు. 2047 నాటికి తలసరి ఆదాయాన్ని 42 వేల డాలర్లకు చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని సిఎం అన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా, టెక్ ఇలా అన్ని రంగాల్లో ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళుతున్నామని సిఎం చెప్పారు. టెక్నాలజీని ఉపయోగించుకుంటే ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.

20 పాలసీలు కూడా

విజన్ డాక్యుమెంట్‌తోపాటు 20 పాలసీలను రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చినట్లు చంద్రబాబు చెప్పారు. రాబోయే రోజుల్లో రూ.20 లక్షల కోట్ల నుండి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలని, ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే ఆలోచనతో విజన్ డాక్యుమెంట్ తెచ్చినట్లు చెప్పారు.

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలని, 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఎక్కడ పరిశ్రమలు వస్తే అక్కడ రైతులను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. అమరావతి రైతులపై కేసులను విత్‌డ్రా చేసుకుంటామని చెప్పారు.


వ్యవస్థల బలోపేతంతోనే ప్రజలకు మేలు : పవన్ కల్యాణ్

వికసిత్ భారత్‌లో ఎపి మొదటిస్థానంలో నిలవాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని, వ్యవస్థల బలోపేతంతో ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. శక్తి, సంపద, సమగ్రాభివృద్ధితో రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ తీసుకొచ్చినట్లు చెప్పారు.

రాష్ట్రంలో సకాలంలో వైద్య సదుపాయాలు అందని గ్రామాలు 2,854 ఉన్నాయని అధికారులు చెప్పారని, గత ప్రభుత్వం దుబారాను నిలువరిస్తే 1,400 గ్రామాల్లో సదుపాయాలు కల్పించేవారమని పేర్కొన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టడంలో కార్యనిర్వాహక యంత్రాంగం కీలకమని తెలిపారు. ఒత్తిళ్లు, భయాలకు అతీతంగా అందరూ పనిచేస్తే అభివృద్ధి కష్టమేమి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్ధన్‌రెడ్డి, లోకేష్ తదితరులు మాట్లాడారు.

15న అల్పపీడనం

- విపత్తుల నిర్వహణ సంస్థ



అమరావతి : దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈ నెల 15 నాటికి అల్పపీడనంగా మారుతుందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ నెల 17న 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంటుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో 16న ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. 17న కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని, చెదురు మదురుగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అదానీని కాపాడడమే మోడీ లక్ష్యం

- పరిహారం ఇచ్చాకే పోలవరం కట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు
- ఏజెన్సీ జిల్లా ఏర్పాటుపై ఇక పోరుబాట : మంతెన సీతారాం
- ఏలూరు జిల్లా మహాసభ సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ



ఏలూరు : అదానీని కాపాడడమే మోడీ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు విమర్శించారు. గడిచిన పదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా మోడీ చేశారా? అని ప్రశ్నించారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే సంస్కృతి అంటూ దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. 22 మంది ఎంపిలతో మోడీకి చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారని, అయితే పోలవరం నిర్వాసితుల గురించి మాత్రం ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఇది జాతీయ ప్రాజెక్టు అని, పునరావాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనన్నారు. రూ.35 వేల కోట్లు ఉంటే తప్ప పునరావాసం పూర్తి కాదన్నారు. ఖనిజ, వృక్ష సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని వివరించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే బానిసలా బతకాల్సి వస్తుందన్నారు. మూడు రోజులపాటు జరగనున్న సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభలో భాగంగా తొలిరోజు శుక్రవారం మండల కేంద్రమైన బుట్టాయగూడెం శివారు కన్నాపురం రోడ్డులోని పెట్రోలు బంకు నుంచి సినిమా హాలు సెంటర్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు. గిరిజన నృత్యాలు, విల్లంబుల ప్రదర్శన, నాయకుల నినాదాలతో ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా సినిమా హాలు సెంటర్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథులుగా వి.ఉమామహేశ్వరరావుతోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పాల్గొన్నారు. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... తమకు తామే మంచి ప్రభుత్వం అని టిడిపి కూటమి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటుందని, సూపర్ సిక్స్‌లో భాగమైన ఉచిత బస్సు వంటివేమీ అమలు కాలేదని అన్నారు. రోడ్లు బాగు చేయమంటే టోలు గేటు పెట్టి తోలు తీస్తామంటున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి రూ.13 వేల కోట్లు భారం వేశారని, మరో రూ.ఐదు వేల కోట్లు వడ్డింపునకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. రూ.మూడు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని రూ.పది వేల కోట్లుకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి అంచనాలు, డిజైన్ల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడుతున్నాయే తప్ప సర్వం కోల్పోతున్న లక్షలాది మంది నిర్వాసితుల పునరావాసం గురించి మాట్లాడడం లేదని, నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తర్వాత ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. మంతెన సీతారాం మాట్లాడుతూ.. పోలవరం, రంపచోడవరం నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని త్వరలో ఉద్యమించనున్నామన్నారు. ఆదివాసీల భూ ఉద్యమం 30 ఏళ్లుగా సజీవంగా ఉందని, మున్ముందు కూడా అలానే ఉంటుందని తెలిపారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. భూమే అన్ని సమస్యలకూ పరిష్కారమన్నారు. ఇప్పటి వరకూ 20 శాతం భూమి గిరిజనులకు దక్కిందని, మిగిలింది కూడా పోరాటాల ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో యువత భూ ఉద్యమాల దిశగా ఆలోచించాలన్నారు. భూమి ఉంటే చదువు, ఇల్లు అన్నీ సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, తెల్లం రామకృష్ణ, మొడియం నాగమణి, జి.రాజు, జిల్లా నేతలు పాల్గొన్నారు.

ప్రపంచ గమనం

సిరియాలో ఇస్లామిక్ పాలనపై పశ్చిమ దేశాల భయాందోళన

- రాయిటర్స్

రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, సిరియాలో అసద్ ప్రభుత్వం పతనం తరువాత మరింత కరుడుగట్టిన ఇస్లామిక్ శక్తులు దేశంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించవచ్చని పాశ్చాత్య, అరబ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. వారాంతంలో, హయత్ తహ్రీర్-అల్-షామ్ (హెచ్‌టీఎస్) జిహాదీ మిలిటెంట్ల నేతృత్వంలోని ప్రతిపక్ష దళాలు డమాస్కస్‌తో సహా ప్రధాన నగరాలపై నియంత్రణను సాధించాయి. దేశం విడిచిపెట్టి రష్యాలో ఆశ్రయం పొందిన మాజీ అధ్యక్షుడు బషర్ అస్సాద్‌ను పదవీచ్యుతుడిని చేశాయి.

పలువురు దౌత్యవేత్తలు, విశ్లేషకులు రాయిటర్స్‌తో మాట్లాడిన ప్రకారం.. సిరియాలో స్పష్టమైన అధికారం లేకపోవడం అస్థిరత, తీవ్రవాదానికి దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయిల్, ఇతర అరబ్ శక్తులు బలపడుతున్నాయి. "అస్సాద్ ఆకస్మిక పతనానంతరం ఒక విధమైన శూన్యం ఏర్పడింది" అని గల్ రీసెర్చ్ సెంటర్ థింక్ ట్యాంక్ డైరెక్టర్ అబ్దెలాజీజ్ అల్-సాగెర్ రాయిటర్స్‌తో అన్నారు. 2003లో ఇరాక్, 2011లో లిబియా ప్రభుత్వాల పతనం తరువాత జరిగిన గత అంతర్యుద్ధాలను ఆయన ఎత్తి చూపారు.

విపక్ష శక్తులు ఎంతగా ఛిన్నాభిన్నమయ్యాయో, సిరియాను ఎలా పాలించాలో, బహుళ వర్గాలు, జాతుల సమూహాలతో కూడిన దాని సంక్లిష్ట జనాభాను ఎలా నిర్వహించాలో ప్రస్తుతం స్పష్టమైన ప్రణాళిక లేదని ఒక పాశ్చాత్య దౌత్యవేత్త కూడా చెప్పారు. ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్ గతంలో ఐసిస్) వంటి తీవ్రవాద గ్రూపులు విజృంభించేందుకు అవకాశం ఉండటంతో సిరియాలో అరాచకం రాజ్యమేలే ప్రమాదం ఉన్నదన్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు.



అయినప్పటికీ, సిరియాలో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, అసద్ ప్రభుత్వం పతనం ఇప్పటికీ యూదు రాజ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని ఇజ్రాయిల్ నిపుణులు భావిస్తున్నారు. "సరిహద్దు సమీపంలో తీవ్రవాద కార్యకలాపాల పెరుగుదల, స్పష్టమైన అధికారం లేకపోవడంపై ఆందోళనలు ఉన్నప్పటికీ, తిరుగుబాటుదారుల సైనిక సామర్థ్యం ఇరాన్, దాని ప్రాక్సీలతో పోల్చదగినది కాదు" అని ఇజ్రాయెలీ థింక్ ట్యాంక్‌లోని సీనియర్ పరిశోధకుడు కార్మిట్ వాలెన్సి రాయిటర్స్‌తో చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా అసద్ పతనాన్ని ఆహ్వానించారు. అయితే ఆకస్మిక అధికార మార్పు సిరియాకు "ప్రమాదం, అనిశ్చితి" కాలాన్ని సృష్టించిందని అంగీకరించారు. గత రెండు రోజులుగా, సిరియాలోని ఐఎస్ స్థావరాలపై అమెరికా దళాలు డజన్ల కొద్దీ వైమానిక దాడులు నిర్వహించి, తీవ్రవాద గ్రూపు మళ్లీ బలపడకుండా నిరోధించాయి. గోలన్ హైట్స్ వద్ద సిరియాతోగల సైన్య రహిత బఫర్ జోన్‌ను దాటి ఇజ్రాయిల్ ముందుకు రావడానికి వాషింగ్టన్ కూడా మద్దతునిచ్చింది. సిరియా ఆధారిత మిలిటెంట్లు సరిహద్దు ప్రాంతాలను స్వాధీనం చేసుకోకుండా, భవిష్యత్తులో ఇజ్రాయిల్‌పై దాడిని ప్రారంభించకుండా నిరోధించేందుకే ఈ చొరబాటు అని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ పేర్కొంది.

సీఐఏ తన బాబాయిని చంపినట్లు నిరూపించాలనుకుంటున్న జెఎఫ్ కే జూనియర్

- ఆక్సియోస్ వార్తాసంస్థ



రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ తన కోడలు డిప్యూటీ సీఐఏ డైరెక్టర్ కావాలని లాబీయింగ్ చేస్తున్నారు. తద్వారా ఆమె తన మామ జాన్ ఎఫ్. కెన్నెడీ హత్యకు దారితీసిందో శోధించే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు వాషింగ్టన్ డీసీలోని ఆక్సియోస్ వార్తాసంస్థ పేర్కొంది. 1963 నవంబర్‌లో టెక్సాస్‌లోని డల్లాస్‌లో ప్రెసిడెంట్ కెన్నెడీ దారుణంగా కాల్చి చంపబడ్డాడు. అధికారిక దర్యాప్తులో లీ హార్వే ఓస్వాల్డ్ ని ఏకైక నిందితుడిగా గుర్తించారు. ఓస్వాల్డ్ స్వయంగా స్థానిక నివాసి జాక్ రూబీ చేత చంపబడ్డాడు. రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ చాలా కాలంగా ఈ హత్య వెనుక సీఐఏ ఉందని అనుమానిస్తున్నారు.

" రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ దానిని విశ్వసిస్తున్నాడు, దాని లోతుల్లోకి వెళ్లాలని కోరుకుంటున్నాడు" అని అనామక రిపబ్లికన్ వర్గాలు బుధవారం ఆక్సియోస్‌తో చెప్పాయని, సీఐఏ డిప్యూటీ డైరెక్టర్‌గా అమరిల్లిస్ ఫాక్స్ కెన్నెడీని నామినేట్ చేయాలనే ప్రతిపాదన వెనుక ఈ హేతువు ఉండవచ్చునని సూచించింది. డెమొక్రాట్లు వారి ప్రైమరీలను ముగించిన తర్వాత ఫాక్స్ కెన్నెడీ తన మామగారి స్వతంత్ర అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నవంబర్‌లో గెలిచిన రిపబ్లికన్ డొనాల్డ్ ట్రంప్‌ను రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ ఆమోదించారు. మాజీ డెమొక్రాట్ తదుపరి పరిపాలనలో ఆరోగ్య, మానవ సేవల విభాగానికి అధిపతిగా నామినేట్ చేయబడ్డారు. అయితే నేషనల్ ఇంటెలిజెన్స్ మాజీ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ సీఐఏకి అధిపతిగా ఎంపికయ్యారు. యాక్సియోస్ ప్రకారం, జాన్ ఎఫ్ కెన్నడీ హత్య గురించి నిజం తెలుసుకోవడానికి ఫాక్స్ కెన్నెడీ సహాయం చేస్తారని రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ ప్రజలకు చెబుతూనే ఉన్నారు. దాదాపు ఒక దశాబ్దం పాటు రహస్య ఏజెంట్‌గా పనిచేసిన ఆమెకు సీఐఏలో గత అనుభవం ఉంది. ఆగస్టులో రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ అతనిని ఆమోదించిన కొద్దిసేపటికే, కొత్త అధ్యక్ష కమిషన్ ద్వారా జాన్ ఎఫ్ కెన్నడీ హత్యకు సంబంధించిన చివరి పత్రాలను డిక్లాసిఫై చేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. ఆగస్ట్ 2023లో టక్కర్ కార్ల్ సన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ జూనియర్ తన బాబాయిని సీఐఏ హత్య చేసే అవకాశం ఉందని పేర్కొన్నాడు. 1968లో తన తండ్రిని హత్య చేయడం వెనుక కూడా ఏజెన్సీ హస్తం ఉండి ఉండవచ్చని సూచించాడు. రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ ప్రకారం, డల్లాస్ హత్యను పరిశోధించి, ఓస్వాల్డ్ పై దృష్టిని కేంద్రీకరించి జరిపిన కమీషన్ విచారణ నిజంగా జస్టిస్ ఎర్ల్ వారెన్ చేత నిర్వహించ బడలేదు. కానీ జాన్ ఎఫ్ కెన్నడీ 1961 నవంబర్‌లో తొలగించిన దీర్ఘకాల సీఐఏ చీఫ్ అలెన్ డల్లెస్ చేత నిర్వహించబడింది. సోవియట్ యూనియన్‌తో 1962లో క్యూబాలో ఏర్పడిన క్షిపణి సంక్షోభం తర్వాత క్యూబాకు వ్యతిరేకంగా వారి కార్యకలాపాలను జాన్ ఎఫ్ కెన్నడీ అణిచివేశాడు. ఆయన సీఐఏ ప్రణాళికా విభాగాన్ని ప్రక్షాళన చేస్తామని బెదిరించినందున, సీఐఏ, దీర్ఘకాలం సీఐఏ చీఫ్‌గా పని చేసిన అలెన్ డల్లెస్ జాన్ ఎఫ్ కెన్నడీకి వ్యతిరేకంగా వ్యక్తిగత ద్వేషాన్ని పెంచుకున్నారని రాబర్ట్ ఎఫ్. కెన్నెడీ జూనియర్ వాదించారు